

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 43 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మే, 30, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు..

- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం : ప్రధాని మోదీ
- తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం - పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం
- పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం: మోదీ
- సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం



**న్యూఢిల్లీ,మే,29:** పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టా రని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు. సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్ప టికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది.

## ట్రంప్ కు భయపడి.. యుద్ధం ఆపారు...



### మోదీ కాలం చెల్లిన రూపాయి: రేవంత్ రెడ్డి ఫైర్

ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు

**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్ధాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్‌యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, వెన్నెముక, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు...

## ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులో స్వల్ప ఊరట



**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించినఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొం టున్న ఐపీఎస్ అధికారి,రాష్ట్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్‌టి.ప్రభాకర్ రావుకు సుప్రీంకో ర్టులో ఈరోజు స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఏ1నిందితుడిగా ఉన్న ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఆయనకు తాత్కాలికంగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

### చిక్కుల్లో కమల్ హాసన్..!

## బెంగళూరులో కేసు నమోదు

- కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందన్న కమల్
- ఆయన వ్యాఖ్యలపై కన్నడిగుల ఆగ్రహం
- కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు
- కమల్ వ్యాఖ్యలను ఖండిస్తూ రంగంలోకి దిగిన కేఆర్‌వీ
- బెంగళూరులోని ఆర్‌టీ నగర్ పీఎస్‌లో ఆయనపై ఫిర్యాదు..



**హైదరాబాద్, మే,29, తెలంగాణ పత్రిక:** 'కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది' అని ప్రముఖ నటుడు కమల్ హాసన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో దుమారం రేపుతున్నాయి. తన తాజాచిత్రం 'థగ్ లైఫ్'ఆడియో రిలీజ్ ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు కన్నడిగుల ఆగ్రహానికి కారణమయ్యాయి.ఆయన వ్యాఖ్యల నేపథ్యంలోకర్ణాటకలోని పలుప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ క్రమంలో కమల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కర్ణాటక రక్షణ వేదిక (కేఆర్‌వీ) రంగంలోకిదిగింది. బెంగళూరులోని ఆర్‌టీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేసింది. కమల్‌వ్యాఖ్యలు కన్నడిగుల మనోభావాలను దెబ్బతీశాయని, కన్నడిగులు,తమిళుల మధ్య విద్వేషాలను సృష్టించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొంది. ఆయనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేఆర్‌వీ డిమాండ్ చేసింది. దీంతో కమల్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.


### ఐటీ ఉద్యోగాల పేరుతో భారతీయుల అక్రమ రవాణా

మయన్మార్‌లో మోసాలకు పాల్పడనన్న వారిపై అమానుష చిత్రహింసలు

న్యూఢిల్లీ,మే,29: మంచి జీతం, మెరుగైన భవిష్యత్తు ఆశతో విదేశాలకు వెళ్లాలనుకునే భారతీయ యువకులే లక్ష్యంగా సాగుతున్న అంతర్జాతీయ మోసాలకు అద్దం పట్టే దారుణ ఉదంతమిది. మయన్మార్‌లోని కొన్ని నకిలీ ఐటీ కంపెనీలు, ఉద్యోగాల పేరిట భారతీయులను అక్రమంగా తరలించి, వారిచేత బలవంతంగా ఇంటర్నెట్ మోసాలకు పాల్పడేలా చేస్తున్నాయి. మాట వినని వారిని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేని వారిని అమానుష చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. వారం రోజుల పాటు ఫ్రిజ్‌లో ఉంచిన, కుళ్లిపోయిన బాతు గుడ్లను బలవంతంగా తినిపించడం, నిరాకరించిన వారికి కరెంట్ షాకులు ఇవ్వడం వంటి పైశాచిక చర్యలకు పాల్పడుతున్నట్లు బాధితులు వాపోయారు. ఇటీవల మార్చి నెలలో, భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, మోసపూరిత ఏజెంట్ల బారిన పడి మయన్మార్‌లో చిక్కుకున్న 540 మంది భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించింది

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చిరంజీవి

- గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రకటనపై చిరంజీవి సంతోషం
- అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు
- విజేతలకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఎంతో విలువైందని చిరంజీవి వ్యాఖ్య
- ఈ సంప్రదాయం కళాకారులకు గొప్ప ప్రేరణనిస్తుందన్న మెగాస్టార్



**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024 పట్లసినీ ప్రముఖుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ అవార్డుల ప్రకటనపై తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ ఆయనశుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా అవార్డుల సంప్రదాయాన్ని తిరిగిప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సందేశంలో, "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటుడికి, సాంకేతిక నిపుణుడికి ఇదిఎంతో ప్రేరణనిస్తుంది"అని పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ అవార్డుల సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించడం గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,సంబంధిత శాఖ మం త్రులకు,అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేశారు.

### కర్ణాటక కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై..

## సీఎం ఆర్థిక సలహాదారు ఆందోళన..!

గ్యారెంటీ స్కీమ్‌లు: కర్ణాటక ముఖ్యమంత్రి సలహాదారు సూచన!

అనర్హులకు ప్రయోజనాలు అందుతున్నాయని బసవరాజ్ రాయరెడ్డి వ్యాఖ్య

**బెంగుళూరు,మే,29:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది.కొందరు అనర్హులు కూడా ఈ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్న ఆందోళనల నేపథ్యంలో లబ్ధిదారుల జాబితాను సమీక్షించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆర్థిక సలహాదారు బసవరాజ్ రాయరెడ్డి ఈ విషయంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బసవరాజ్ రాయరెడ్డి ఇటీవల తననియోజకవర్గమైన కొప్పళ జిల్లాలోని యలబుర్గాలో జరిగిన గ్యారెంటీల సమీక్షా అంతర్గత సమావేశంలో ఈఆందోళనలను వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు,ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారు వంటి అనర్హులకుగ్యారెంటీ పథకాలప్రయోజనాలను నిలిపివేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని సమాచారం. ఈ



పథకాలు అర్హులైన పేదలకుమాత్రమే అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమని ఆయనసూచించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈగ్యారెంటీ పథకాలపై బీజేపీపలుమార్లు విమర్శలు గుప్పించింది. పరిణామాలతో ఈ అంశం మరోసారివార్తల్లోకి వచ్చింది. ప్రస్తుతం లబ్ధిదారులజాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అన ర్హులను గుర్తించి వారికి పథకాలనునిలిపివేసే ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రచిస్తున్నట్లు తెలుస్తోంది.

### తమిళనాడు డెంటల్

## క్లినిక్‌లో ఘోరం..!

న్యూరోమెలియోయిడోసిస్‌తో 8 మంది మృతి..?

2023లో ఘటన - ది లాన్సెట్ సంచలన కథనం..!



**చెన్నై,మే,29:** తమిళనాడులో ఓ డెంటల్ క్లినిక్ నిర్లక్ష్యం ఎనిమిది మంది ప్రాణాలను బలిగొంది.తిరుపత్తూరు జిల్లా వాణియంబాడిలోని ఓ దంత వైద్యశాలలో 2023లో జరిగిన ఈ ఘోర దుర్ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. న్యూరోమెలియోయిడోసిస్ అనే అరుదైన, ప్రమాదకరమైన బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ సోకి వీరు మరణించినట్లు ప్రఖ్యాత వైద్య పత్రిక 'ది లాన్సెట్' తాజాగా సంచలన కథనాన్ని ప్రచురించింది. క్లినిక్‌లో పాటించిన అపరిశుభ్రమైన పద్ధతులే ఈ దారుణానికి కారణమని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) వెల్లూర్,ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (ఐసీఎంఆర్-ఎన్ఐఈ), తమిళనాడు ప్రజారోగ్య విభాగం సంయుక్త దర్యాప్తులో తేలింది. దంతచికిత్సలకు వాడే సెలైన్ బాటిల్‌ను అపరిశుభ్రమైన పరికరంతో తెరిచి, సరిగా మూయకపోవడమే కాకుండా, అదే కలుషిత సెలైన్‌ను పలువురు రోగులకు వాడారని అధ్యయనం వెల్లడించింది.'బురోల్డేరియా సూడోమల్లై' అనే బ్యాక్టీరియా ఈ విధంగా వ్యాపించి, కనీసం 10మందికిసోకగా,వారిలోఎనిమిదిమంది (80 %మరణాల రేటు) మృత్యువాత పడ్డారు.

### సివిల్స్ ర్యాంకర్ సాయి శివానిని

## సత్కరించిన సజ్జనార్

సివిల్స్‌లో 11వ ర్యాంకు సాధించిన సాయి శివాని

టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చేతుల మీదుగా సత్కారం



**హైదరాబాద్, మే,29, తెలంగాణ పత్రిక :** సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఘనంగా సత్కరించారు. గురువారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. సాయి శివాని తన తల్లిదండ్రులు రాజు,రజితతో కలిసి సజ్జనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సాయి శివాని చిన్న వయసులోనే సివిల్స్‌లో గొప్ప ర్యాంకు సాధించి ఎంతో మందియువతకు స్ఫూర్తిగా నిలిచారని కొని యాడారు. నేటి డిజిటల్ యుగ ంలో చాలా మంది యువత స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియాతో సమయం వృథా చేసుకుంటుంటే, సాయి శివాని స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని ప్రశంసించారు.

## కవిత వ్యాఖ్యలు వాస్తవమే

ఆఫ్ ది రికార్డులో కవిత మాట్లాడింది నిజమే: రాజాసింగ్



**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆఫ్ ద రికార్డులో చేసిన వ్యాఖ్యలు వాస్తవమేననిఆయన సమర్థించారు. పెద్ద మొత్తంలో ప్యాకేజీ లభిస్తే బీజేపీకి చెందిన కొందరు నేతలు బీఆర్ఎస్ పార్టీతోనూ కలిసిపోతారని ఆయన ఆరోపించారు. రాజాసింగ్ మాట్లాడుతూ, "భారీ ప్యాకేజీ ఇస్తే బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌తో కలిసిపోతారు. అంతే కాకుండా, బీజేపీ తరఫున ఎవరు, ఎక్కడ నుంచి పోటీ చేయాలో కూడా వారే నిర్ణయిస్తారు. గతంలోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దానివల్లే పార్టీ తీవ్రంగా నష్టపోయింది" అని తెలిపారు. ప్రతి ఎన్నికల్లోనూ కొందరు బీజేపీ నేతలు ఇతర పార్టీలతో కుమ్మక్కయ్యారని, ఈ అంతర్గత కుమ్మక్కుల వల్లే పార్టీకి నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ ఎందుకు అధికారంలోకి రాలేకపోయిందో ఆత్మపరిశీలన చేసుకోవాలని రాజాసింగ్ సూచించారు.

## ఉత్తమ నటుడు అల్లు అర్జున్..!

తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం



**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్‌దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు.

## ఆ దెయ్యాలు ఎవరో బయటపెట్టాలి




మాకు కవిత అవసరం లేదు..

- కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, మే,29,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్, బీజేపీలు తెలంగాణలో రాజకీయ నాటకాలకు తెరలేపాయని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలతో ఈ విషయం స్పష్టమవుతోందని కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి కవిత అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. మద్యం కుంభకోణం కేసు నుంచి కవితను బయటపడేసేందుకే బీజేపీతో బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకుందని తాము ముందు నుంచి భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని బీజేపీ వద్ద తాకట్టు పెట్టిందని విమర్శించారు.

# ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కేపీఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్ కు సన్మానం



**సదాశివపేట, మే 29, (తెలంగాణ పత్రిక)**ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ మద్దతు తెలిపిన కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ విజయం సాధించడం తో ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏం ఆర్ ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేశంలను ఏఐటీయూసీ నేతలు సన్మానించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్మికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు .కార్మికులకు అన్యాయం చేసే కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ఏఐటిసి ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటీయూసీ లు కలిసి పనిచేస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్, ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ మద్దతు తెలిపిన కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ విజయం సాధించడం తో ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏం ఆర్ ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేశంలను ఏఐటీయూసీ నేతలు సన్మానించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్మికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు .కార్మికులకు అన్యాయం చేసే కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ఏఐటిసి ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటీయూసీ లు కలిసి పనిచేస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్ ఎంఆర్ఎఫ్ నాయకులు నారాయణ, ముజీబ్, రాచయ్య స్వామి, ఆణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో అక్రమణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ సిపిఎం



**సంగారెడ్డి మే 29 (తెలంగాణ పత్రిక)** న్యూస్ ప్రతినిధి.... మంజీరా నదిలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గౌడ్ చర్ల శివారులో తీరంలో ఆక్రమించిన రిసార్ట్స్ నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని తెలిపారు. ఇదొక్కటే కాదు చాలా ఏరియాల్లో మంజీరా తీరాన గెస్ట్ హౌస్లుగా మార్చి వాటిలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నటువంటి పనులు కూడా చేస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు. అధికారులేమో చూసి చూడనట్లుగా ఆక్రమించినటువంటి స్థలాలను కూడా పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఇలాంటి రిసార్ట్స్ నిర్వహిస్తున్న అధికారులకు పట్టించుకోకపోవడం సరికాదని చెప్పారు చర్యలు తీసుకోకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇక మా సిపిఎం తరపున అక్రమాలపై సంగారెడ్డిలో ఆందోళన చేస్తామని ఆయన తెలపడం జరిగినది.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నాయకుడు లాల్ సింగ్ నాయక్ గ్రంధాలయ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలి

**- ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.భూక్య రవి నాయక్**



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోత్ గీత కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారని, అయినా కూడ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ తరఫున కృషి చేశామన్నారు. రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు సముచిత స్థానం కల్పించలేదని , ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని, త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేసి అనేక తప్పుడు కేసులు ఎదుర్కొని కూడ గిరిజన సామాజిక వర్గాన్ని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ద్వారా నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభుత్వ ఏర్పాటు కోసం కీలకంగా పనిచేసిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కీలకమైన గ్రంథాలయ చైర్మన్ పోస్టును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అభ్యుదయ వాది లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వడం ద్వార గిరిజన లంబాడాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో లంబాడా సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర నామినేటెడ్ కమిటీ పదవుల భర్తీలోనూ ఇదే తీరు కనిపించిందని వారు ఆరోపించారు. దీంతో చాలా మంది లంబాడా సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి లోనవుతున్నారని, రాబోయే రోజుల్లో భర్తీ చేయనున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదివితో పాటుగా డైరెక్టర్ పదవుల్లో, గిరిజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు బోడ లక్ పతి బానోత్ చందర్ బానోత్ హరి బోడ రామ చందర్ లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు. కంచర్ల. జమలయ్య**



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. పెనువెల్లి గ్రామపంచాయతీ నందు. మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసి. మాట్లాడుతూ.ఏ ఐ టీ యూసీఅంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ దశాబ్దాల పోరాటాల ఫలితంగా అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ రిటైర్డ్ బెనిఫిట్స్ అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి శిశు సంక్షేమ శాఖ,మంత్రివర్యులు సీతక్క కి,ధన్యవాదాలు తెలియజేసిన ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య.మరియు అంగనవాడి జిల్లా అధ్యక్షురాలు గోనెమని ప్రమీల. వంతెన శంకుస్థాపనకి సభలో మాట్లాడుతూ.గౌరవ శ్రీ కొత్తగూడెం శాసనసభ్యులు,కూనమనేని సాంబశివరావు, అసెంబ్లీలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలపై మాట్లాడి రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాత్రి ఫైలు పై సంతకం చేశారులి ఇకనుంచి అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ రిటైర్మెంట్ అయిన వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేస్తామని,సీతక్క సభలో ప్రకటించారు,కొత్తగూడెం క్లబ్ లో శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కని కలిసి వినతిపత్రం అందజేసిన ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బృందం,సీతక్క కి,కంచర్ల జమలయ్య, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి అంగనవాడి సమస్యలనులి మంత్రి కి తెలియజేశారు, మంత్రి సానుకూలంగా స్పందించి మిగతా సమస్యలు కూడా ముఖ్యమంత్రిగా దుష్టకి తీసుకెళ్లి మీ సమస్యల తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి ప్రమీల రజిత సుశీల సరోజ రమాదేవి జానకి జమున తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు

**- రైతులకు కానుక ప్రకటించిన మోదీ సర్కార్**



**పెద్దపల్లి ప్రతినిధి మే 29 ( తెలంగాణ పత్రిక )**నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి వివిధ రకాల పంటల కనీస మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి పట్టణమండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ఆధ్వర్యంలోగురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర వోడి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) ప్రకటించింది. దీనిలో భాగంగా పలు ప్రధాన పంటలకు మద్దతు ధర పెంచినట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది మద్దతు ధరల్లో కొన్ని పంటలకు గణనీయంగా పెరుగుదల ఉంది. ఖరీఫ్ పంటల యం ఎస్ పీ ని ఖర్చు కంటే 50% ఎక్కువ ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో పాటు రైతులకు రుణాలపై వడ్డీ రాయితీ కూడా ఇవ్వనున్నారు.దేశంలో 7.75 కోట్లకు పైగా కేసీసీ ఖాతాలు ఉన్నాయి, వ్యవసాయానికి సంస్థాగత రుణ ప్రవాహాన్ని కొనసాగించడానికి ఈ మద్దతు కొనసాగించడం చాలా ముఖ్యం. ఇది ఉత్పాదకతను పెంచడానికి, చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కీలకం. 2014లో కేసీసీ ద్వారా రూ. 4.26 లక్షల కోట్ల రుణం ఇవ్వగా, డిసెంబర్ 2024 నాటికి అది రూ. 10.05 లక్షల కోట్లకు పెరిగింది.దీని ద్వారా రైతులకు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలు పొందడానికి, వారి ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ సీనియర్ నాయకులు తంగేడా రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ ఈర్ల శంకర్ యాంసాని వేణు రాజమహంత కృష్ణ ఉప్పు కిరణ్ సబ్బు మల్లయ్య బోలవేనా సురేందర్ ఆరిణి రాజు గాదాసి సతీష్ సంపత్ మధు పోగుల రాజు బొడ్డుపల్లి అంజి రెండ్ల వేణు పడాల శీను బొడ్డుపల్లి కుమార్ శివ సాయి అంజి హరీష్ సతీష్ భోగ గణేష్ అనిల్ సురేష్ ఉదయ్ సుమంత్ అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ అమలు చేయాలని

**- మంత్రి సీతక్కకు,ఎంపీ బలరాం నాయక్, వినతి పత్రం అందజేసిన**

**- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థకు అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాదిగ**



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొలగించిన స్థానిక రాజకీయ రిజర్వేషన్,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి అన్నారు.షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను,అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ను గురువారం కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ లో కలిసి 2025 స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.స్పందించిన మంత్రి సీతక్క,ఎంపీ బలరాం నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులను,గిరిజనులు ఒకే విధంగా అభివృద్ధి లో సమానంగా గుర్తించే బాధ్యత తీసుకుంటుందని భరోసా కల్పించారు. సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం,వరంగల్, అదిలాబాద్, మహబూబ్నగర్ 4 జిల్లాలు 75 మండలాలు సుమారు10 లక్షల జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు స్థానిక రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతంలో తొలగించిన స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ రిజర్వేషన్ 20% పెంచాలని డిమాండ్ చేశారు.నివాసముంటున్న ఇంటి మీద, ఎస్సీ రైతులు సాగు చేస్తున్న భూమిపైన ఇటువంటి ఆంక్షలు లేకుండా హక్కులు కల్పించి ఆదుకోవాలని బొమ్మెర శ్రీనివాస్ కోరారు.ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మద్దతు తెలిపి పాల్గొన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు.చలిగంటి కొమరయ్య రాసమల్ల నరసయ్య. సుందర్ పాల్, ఉండేటి దేవరాజు, కండె రాములు, ఇనగంటి శ్రీనివాస్, దేవరకొండ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కిన్నెరసాని లో మంత్రి సీతక్కకు సన్మానం

**- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న,రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ,స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు గురువారం కిన్నెరసానిలో, ఆదివాసి అవగాహన కార్యక్రమము అనంతరం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్, ఎల్డిఎం. కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్లసుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కే బాషా కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మృతికి సంతాపం తెలియజేసిన

**- మాజీ మంత్రి వనమా మరియు వనమా రాఘవ**





**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**ఉమ్మడి ఖమ్మం జిల్లా.వైరా మాజీ శాసనసభ్యులు క్రీ శే బానోత్ మదన్ లాల్ స్వగ్రామమైన ఈర్లపూడి వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు ,మరియు రాష్ట్ర బి ఆర్ యస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్,నాకు మంచి మిత్రుడని ఎంతో ఆప్యాయమైన మిత్రుని కోల్పోయనని, వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి వనమా అన్నారు. వనమా వెంట మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్కె అన్వర్ భాష, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీ ఉర్దూగర్ డైరెక్టర్ మజీద్, బొందుగల శ్రీధర్, ఏనుగుల శ్రీను, కోయాడ శ్రీను, రాజేందర్, లచ్చిరాం, చిన్న శ్రీను, మైను, అక్బర్, గొడ్ల శ్రీను, రాజు మరియు మదన్ లాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# సంపాదకీయం

## ఇంకా ఆ పీడకలే....

జమ్ము కశ్మీర్ లో ప్రసిద్ధ పర్యటక ప్రాంతమైన పహల్గాంలో జరిగిన తీవ్రవాదుల దాడిలో 26 మంది పర్యటకులు చనిపోవడంతో ఆ ప్రాంతంలో భయాందోళనలు పెరిగాయి.జమ్ము కశ్మీర్ నుంచి తిరుగు పయనమైన పర్యటకుల సంఖ్య పెరిగిపోయింది. పర్యటకులను శ్రీనగర్ విమానాశ్రయానికి చేర్చే టాక్సీలు బారులు తీరుతున్నాయి. హైవేలపై కూడా తిరుగు ప్రయాణికులను తీసుకువెళ్లే వాహనాల సంఖ్య పెరుగుతోంది."మాకు భయంగా ఉంది. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నారో, తర్వాత ఏం జరుగుతుందో తెలియదు" అని గౌతమ్ అనే టూరిస్ట్ చెప్పారు. జమ్ము కశ్మీర్‌లో పర్యటించేందుకు ఆయన బోలెడు ప్రణాళికలతో వచ్చారు. కానీ ఇప్పుడాయన ఇంటికి తిరిగి వెళ్లిపోయే హడావుడిలో ఉన్నారు.జమ్ము కశ్మీర్ దశాబ్దాలుగా హింసకు కేంద్రంగా ఉన్నప్పటికీ, పర్యటకుల మీద దాడులు జరగడం చాలా అరుదు."ఇటీవలి సంవత్సరాలలో సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడుల్లో ఇది చాలా పెద్దది'' అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు.1947లో బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఈ రెండు దేశాలు ముస్లింలు మెజార్టీగా ఉన్న కశ్మీర్ కోసం రెండు యుద్ధాలు చేశాయి. 1980, 90లలో భారతదేశ పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో చెలరేగిన అసంతృప్తి తిరుగుబాటుకు దారి తీసింది. దీనికి పాకిస్తాన్ నిధులు అందిస్తోందని భారతదేశం ఆరోపిస్తోంది. ఈ సంఘర్షణలో వేల మంది చనిపోయారు. అయితే ఇటీవలి సంవత్సరాలలో హింస తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది.2004- 2014 మధ్య 7217 టెర్రరిస్ట్ సంఘటనలు జరిగాయని, అయితే 2014 నుంచి 2024 మధ్య వాటి సంఖ్య 2242కి తగ్గింది" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చెప్పారు.సంప్రదాయంగా ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు అతి పెద్ద చోదకశక్తిగా ఉన్న పర్యటకం, ఇటీవల బాగా పుంజుకుంది.2023లో జమ్ము కశ్మీర్‌ను 2 కోట్ల మంది పర్యటకులు సందర్శించారని భారత పర్యటక శాఖ తెలిపింది. కోవిడ్‌కు ముందున్న సంఖ్యతో పోలిస్తే ఇది 20శాతం ఎక్కువ.అయితే పహల్గాం దాడి తర్వాత ఈ పరిస్థితికి ముప్పులా కనిపిస్తోంది."అంతా అయిపోయింది. నాకు కన్నీళ్లు వస్తున్నాయి" అని పహల్గాంలో శాలువాలు అమ్ముకునే షకీల్ అహ్మద్ చెప్పారు."మా జీవితం అంతా పర్యటకుల మీద ఆధారపడి ఉంది. నేను బ్యాంకు నుంచి అప్పు తీసుకుని ఈ వ్యాపారం చేస్తున్నాను. ఇప్పుడు నా వస్తువులను కొనుక్కోవడానికి ఎవరూ లేరు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."పాశవికమైన, క్రూరమైన దాడి. ఇది కశ్మీర్‌కు, ఈ ప్రాంత పర్యటక పరిశ్రమకు చెడ్డవార్త " అని స్థానిక హోటల్ వ్యాపారి జావెద్ అహ్మద్ చెప్పారు.అహ్మద్ హోటల్‌లో రూములు జూన్ వరకు బుక్ అయ్యాయి. అయితే ఇప్పుడీ సంఘటన కారణంగా పర్యటకులు రావడం ఆగిపోయినా, బుకింగ్స్ రద్దు చేసుకున్నా, తన వ్యాపారం దెబ్బ తింటుందని ఆయన ఆందోళన చెందుతున్నారు.జమ్ము కశ్మీర్‌లో పర్యటక రంగానికి ఇది కీలకమైన సీజన్. వేసవి ఎండల నుంచి ఉపశమనం కలిగించే స్వర్గధామంలా ఈ ప్రాంతాన్ని పరిగణిస్తుంటారు. పాఠశాలలకు వేసవి సెలవుల కారణంగా దేశం నలుమూలల నుంచి కుటుంబసమేతంగా ఇక్కడకు వస్తుంటారు.అయితే ఈ సెలవుల సీజన్ భిన్నంగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే కశ్మీర్ లోయ ఇప్పుడు భద్రతా చట్రంలో చిక్కుకుపోయింది.ప్రస్తుతం శ్రీనగర్‌లోని పర్యటకులలో భయం ఏర్పడిందని, త్వరలో వెళ్లాలనుకుంటున్న వారిలో ఆగ్రహం, భయం ఉన్నాయని ముంబయి కేంద్రంగా గ్రూప్ టూర్స్‌ను నిర్వహించే అభిషేక్ హాలిడేస్ సంస్థ అధిపతి అభిషేక్ సంసారే చెప్పారు.బుకింగ్‌లను రద్దు చేయాలని అనేకమంది ఫోన్లు చేస్తున్నారు" అని ఆయన చెప్పారు.ఈ దాడిని ప్రపంచ దేశాల నాయకులు ఖండించారు. దాడికి పాల్పడిన వారిని శిక్షిస్తామని ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా చెప్పారు.బాధితులకు న్యాయం జరగాలని కోరుతూ కశ్మీరీలు నిరసన ప్రదర్శనలు చేశారు.పహల్గాం లైన్ ఆఫ్ కంట్రోల్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉంది.కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి తొలగించిన తర్వాత ఈ ప్రాంతంలో పర్యటక రంగానికి ఊపు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. 2023లో జీ ట్వంటీ టూరిజం వర్క్‌షాప్ గ్రూప్ సమావేశానికి శ్రీనగర్ ఆతిథ్యమిచ్చింది. ఈ సమావేశానికి అనేక మంది విదేశీ అతిథులు హాజరయ్యారు.ప్రత్యేక ప్రతిపత్తి తొలగించిన తర్వాత తొలిసారి 2024లో శ్రీనగర్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్థానికంగా వ్యవసాయ, పర్యటక రంగాల అభివృద్ధికి 6,400 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రకటించారు. "అభివృద్ధిలో జమ్మూ కశ్మీర్ కొత్త ఎత్తుల్ని తాకుతోంది. ఎందుకంటే అది ఇప్పుడు స్వేచ్ఛా వాయువుల్ని పీలుస్తోంది. ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత స్వేచ్ఛ వచ్చింది" అని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 తొలగించిన తొలినాళ్లలో, పరిస్థితులు ఇంకా చక్కబడకముందే పర్యటకుల సంఖ్య పెరుగుతోందని కొందరు ఆందోళన చెందారు."పర్యటకం అంటే సాధారణ స్థితి కాదు. ఇది ఆర్థిక కార్యకలాపాలకు సూచిక. సాధారణ స్థితి అంటే భయం లేకపోవడం. టెర్రరిజం లేకపోవడం, ఉగ్రవాదుల దాడులు తగ్గడం, ప్రజాస్వామిక పాలన వల్ల కశ్మీర్ ప్రస్తుతం సాధారణంగా ఉంది" అని ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా 2022లో అన్నారు.2024లో జరిగిన ఎన్నికల్లో గెలిచి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు.పహల్గాం దాడి ఘటనపై ఆయన ఎక్స్‌లో స్పందించారు. "టెర్రరిస్టుల దాడి తర్వాత పర్యటకులు కశ్మీర్ లోయ నుంచి వెళ్లిపోవడం చూస్తుంటే హృదయ విదారకంగా ఉంది" అని ఆయన అందులో పేర్కొన్నారు.పచ్చని పచ్చిక బయళ్లతో ప్రకృతి సౌందర్యంతో పర్యటకులకు మరపురాని అనుభూతిని పంచుతుంది. సినిమా నిర్మాతలకు చాలా ఇష్టమైన ప్రాంతం కూడా.హింసాత్మక దాడులు చాలా తక్కువ. అలాంటిది మంగళవారం జరిగిన దాడి అనేక మందిని నిర్ఘాంత పోయేలా చేసింది."క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఏంటో ఇప్పుడు దేశం మొత్తానికి తెలిశాయి" అని శ్రీనగర్‌లో కశ్మీర్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ నాయకత్వంలో నిరసన ప్రదర్శన చేసిన తర్వాత మెహబూబ్ హుస్సేన్ మీర్ చెప్పారు."ప్రత్యేక ప్రతిపత్తి తొలగించడానికి ముందు, తొలగించిన తర్వాత కూడా దాడులు జరుగుతు న్నాయి. ఇక్కడ ఎప్పుడూ అశాంతి రాజ్యమేలుతుంది. దీని వల్ల స్థాని కులే బాధ పడుతున్నారు. దీనికి ప్రభుత్వం పరిష్కారం కనుక్కో వాలి. లేకపోతే మా జీవితాలు ఊగిసలాడుతూనే ఉంటాయి" అన్నారు.

# డివిజన్లో సమస్యలును పరిష్కరిస్తూ నిరతరం అభివృద్ధి చేస్తున్న

- కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్- ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు
- రాంగోపాల్ పేట్ డివిజన్ విద్యార్థులకు అవకాశం
- మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 29 తెలంగాణ పత్రిక :** 10వ తరగతి,ఇంటర్,డిగ్రీలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్షిప్ లు ఇవ్వనున్నట్లు రాంగోపాల్ పేట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తెలిపారు. గురువారం పాన్ బజార్ లోని బీజేపీ డెవలప్మెంట్ కార్యక్రమంలో బీజేపీ నాయకులతో కలిసి పత్రికా విలేకరులు సమావేశంలో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్,డిగ్రీ లో మంచి మార్కులు సాధించిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10 వేలు,రెండవ బహుమతి,రూ.5000/,మూడవ బహుమతి రూ.2500 ఇవ్వనున్నట్లు,అలాగే మరో 10 మందికి వెయ్యి రూపాయల చొప్పున అందజేస్తామన్నారు.ఈ స్కాలర్షిప్ ల దరఖాస్తు ఫారంను జూన్ 1 తేదీ నుండి పాన్ బజార్ లోని బీజేపీ డెవలప్మెంట్ కార్యక్రమంలో తీసుకోవాలని వెల్లడించారు.తీసుకున్న ఫారంలో వివరాలు నమోదు చేసి జూన్ 15 లోగా తిరిగి అదే కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.గత మూడు సంవత్సరాల నుండి పంపిణీ చేస్తున్న నోట్ బుక్స్ ను ఈ సంవత్సరంకూడా 4 వందల మంది విద్యార్థులు పంపిణీ చేస్తామన్నారు.లిడివిజన్ ను అభివృద్ధి బాటలో నిలిపాంరాంగోపాల్ పేట్ డివిజన్ ను గత నాలుగున్నర సంవత్సరాలుగా నిరతరం శ్రమిస్తూ అభివృద్ధి చేస్తున్నామని, బల్దియా నిధులే కాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకారంతో డివిజన్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు



చేశామని, ప్రజలు మరో సారి అవకాశం కల్పిస్తే నగరంలోనే రాంగోపాల్ పేట్ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. అంతేకాకుండా కోవిడ్ సమయంలో కార్యకర్తలకు, డివిజన్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నేతలు ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్,ఎస్.ఆర్ మల్లేష్,ఆనంద్ వ్యాస్,గోపి కిషన్,ఇ.శ్రీనివాస్ యాదవ్, నరేంద్ర పాల్,ప్రవీణ్,దన్ రాజ్, మహేష్,వేణు, ఎచ్,శ్రీనివాస్,ఎస్,సీను,స్వప్న,నితీష్ బోలె తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా టి పి టి ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

**సిరిసిల్ల టౌన్ మే 29(తెలంగాణ పత్రిక)**సామాజిక ఆర్థిక రాజకీయ దృక్కోణంలో సమస్యలను విశ్లేషించి పరిష్కారం కొరకు టి పి ఎప్టి ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు దుమాల రమానాథ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ గీతా నగర్ హై స్కూల్లో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రమా నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సంక్షేమానికి తమ ఫెడరేషన్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను పాఠశాలలను కాపాడుకోవడానికి నిరంతరం కృషి చేయాలని ఫెడరేషన్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడు విద్యా విధానాలు మారడం నూతనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడం తద్వారా ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పంచాయతీరాజ్ స్కూల్స్ సంక్షోభంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన చెందారు. విద్యా ప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నిత్య జీవితానికి తరగతి గదిని జోడించి ప్రయోగాత్మకంగా విద్యను అందించాలని పిలుపు ఇచ్చారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు నాలుగు మాసాల జీతం వెంటనే చెల్లించాలన్నారు. సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వికృతి అంజయ్య మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో సామాజికంగా ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి తమ ఫెడరేషన్ పాటుపడుతుందన్నారు. పెండింగులో ఉన్న ఐదు డి ఏ లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సత్తు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మందాడి శ్రీనివాస్ రెడ్డి, నూగురి దేవేందర్, కెవి రజనీ రాణి, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీధర్, మైలారం తిరుపతి, చకినాల రామచంద్రం, ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు కదిరి శ్రీనివాస్, వేములవాడ అధ్యక్షులు బొజ్జ కృష్ణ, తంగళ్ళపల్లి




అధ్యక్షులు బండి ఉపేందర్, కోనరావుపేట కుమార్, ఇల్లంతకుంట ప్రధాన కార్యదర్శి లౌడ్య శ్రీనివాస్, వీర్నపల్లి అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట ప్రధాన కార్యదర్శి మధుసూదన్, సుల్తాన్ శ్రీనివాస్, సతీష్, జిల్లా బాధ్యులు రాంప్రసాద్, భూమేష్, రమేష్, రవిబాబు పాల్గొన్నారు.

# నూతన మార్పులకు అనుగుణంగా మెలకువలు నేర్చుకొని బోధన చేయాలి

- జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ సూచన

**సిరిసిల్ల టౌన్ మే 29(తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులు వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని ఎస్ ఎస్ సి ఆర్ ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ సూచించారు. సిరిసిల్ల వెంకంపేట జడ్పీ హైస్కూల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయ శిక్షణ తరగతులను రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా మెలుకువలు నేర్చుకొని పాఠశాలల్లో సమర్థవంతంగా బోధన చేయాలన్నారు. పాఠశాలల్లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను సమర్థవంతంగా ఉపయోగించడం చేయాలని దీన్ని ఉపాధ్యాయులు అందరూ నేర్చుకోవాలని తెలిపారు. వివిధ రకాల ఐసిటి టూల్స్ ను నేర్చుకొని పిల్లలకు నేర్పించాలన్నారు. వెంకంపేట పాఠశాలలో జరుగుతున్న రెండవ దశ ఉపాధ్యాయుల శిక్షణ సెంటర్ ఇన్చార్జ్ జిల్లా సైన్స్




అధికారి పాముల దేవయ్య సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రశంసించారు. అనంతరం రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ పార్టిసిపెంట్స్ గా నిలిచిన పావని, రవీందర్, శ్రీలత, మనోహర్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, రిసోర్స్ పర్సన్స్ వంగల తిరుపతిరెడ్డి, ఎన్ భాస్కర్, దూస సంతోష్ , యాద రవి వివిధ మండలాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ




**నూతనకల్,మే 29,(తెలంగాణ పత్రిక)** నూతనకల్ మండలములో తహసీల్దార్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సూర్యాపేట ఆర్డీవో ధాన్యపు కొనుగోలు కేంద్రము తాళసింగారం తనిఖీ చేసినారు మరియు మండలంలోని ధాన్యమును రెండు రోజులలో ఎగుమతి పూర్తి చేయుటకు ఆదేశించినారు.నూతనకల్ లోని ఎరువుల దుకాణము పరిశీలించి మంచి విత్తనాలు మరియు ఎరువులను రైతులందరికీ అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించినారు మరియు సంబంధిత రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించుటకు ఆదేశించినారు.అలాగే తాళసింగారం రైతు వేదికలో భూధార్ నమోదు ప్రక్రియను రైతులతో మాట్లాడి తప్పకుండా ప్రతి ఒక్కరూ భూధార్ నమోదు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణధికారి మురళి,గ్రోమోర్ మేనేజర్ చిరంజీవి,స్పందన్, సైదులు, అంజయ్య,సురేష్ పాల్గొన్నారు

# మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశ దిశ కర్మల్లో పాల్గొన్న

- ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన.రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు. వనమా రాఘవేంద్రరావు

**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ నాయకులగూడెం గ్రామస్తులు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్. బర్తడే వేరే సతీమణి భక్తుల త్రివేణి. దశదినకర్మలో పాల్గొని. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా నివాళులర్పించిన. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. వనమా రాఘవేంద్రరావు. వారు మాట్లాడుతూ. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని. ఆ భగవంతుని వేడుకుంటున్నాను. ఆ పార్టీ కార్యకర్త. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తులు వీరయ్య కి. మనోధైర్యం నువ్వు చెప్తూ. మీ కుటుంబానికి ఎప్పుడు అండదండగా ఉంటానని. ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ వి.అధ్యక్షులు బత్తుల



మధుచంద్,మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె. అన్వర్ పాషా, సుజాతర్ మండల బి ఆర్ ఎస్.పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి బాల్రెడ్డి చింతలపూడి కృష్ణ సుజాతర్ మండల కార్యదర్శి పెద్ద మల్ల నరేందర్ ఆరిఫ్ ఖాన్ కరాటే శ్రీనివాస్ యాదవ్ అచ్చా నరేందర్ బొందుగుల శ్రీధర్ కంచర్ల రామారావు ఎస్.కె. ఇర్ఫాన్ భూక్య బాలకృష్ణ మహేష్ కట్టా నరేష్ గాజుల సీతారామయ్య నాగేశ్వరరావు నరసింహారావు కృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించ రూ.

# పలు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న

- సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె,సాబీర్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, నాయకులగూడెం గ్రామపంచాయతీ వాస్తవ్యులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,సతీమణి, బత్తుల త్రివేణి, దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి,సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ, మర్రి తండా గ్రామ వాస్తవ్యులు, సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ మామయ్య భూక్య భీమా చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

- ఏరియా జి ఎం విజయ భాస్కర్ రెడ్డి

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):**బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ఈ వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాలను అదిగమించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఖైరిగుర ఉపరితల గని వద్ద నూతన షావేల్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఇటీవలే పుల్వామా దాడికి ప్రతీకగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పేరును షావెల్ కు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాల పనితీరును అధికారులు ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సొంత వాహనాల మాదిరి సంస్థ యంత్రాలు, వాహనాలు చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి సి యు బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ప్రాజెక్ట్ అధికారి



ఎం నరేందర్ , ఎస్ ఓ టు జి ఎం కె రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాథం, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలి



**నర్సంపేట మే 29 (తెలంగాణ పత్రిక)**నర్సంపేట లోని సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యాలయంలో జూన్ 1-2025 రోజున నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపాలని, మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని, ఆ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న బూటకు ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్ట్ జడ్జి చే విచారణ చేపట్టాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంకేఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుండి జరుగు సదస్సును ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం రోజు కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డిలు ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. నాడు బ్రిటిష్ తెల్ల దొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకుని వెళుతుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు.

భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదలను, వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటిష్ వారి దాష్టికాన్ని కొమరం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, అజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు. వలస పాలన వ్యతిరేకంగా పోరాడుతూ తుపాకీ గుళ్లకు గుండెల్లోడ్డారు. పురిత్రాలను గెలిచేశారు. మర తుపాకుల్ని మట్టి కనిపించారు. వారి అమరత్వం ఆదివాసీలను, గిరిజనులను చైతన్యపరిచింది. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుంకేలా వారి రక్తాన్ని మరిగించింది. పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించింది. దోపిడీలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను, అక్రమ కేసులను జైలు గోడలను బద్దలు గావించింది. ఫలితంగా తెల్లదొల్ల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయింది. దానినే ఈ నల్ల దొరలు స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిణవిల్ల పోతుందని గొప్పలు పలికారు. అవన్నీ నీటి మీది మూటలు గానే మారాయి. బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడాబడా నిరంకుశ పాలకులు, కార్పొరేట్లకు ఈ దేశాన్ని టోకుగా అమ్మడం మొదలుపెట్టారు. పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ, ఒక జాతిని వేరొక జాతి, ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారు. కులం, మతం వికృత రూపం దాల్చింది. దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయి. మొత్తం విద్వేషాలు రెచ్చగొడుతూ ఫాసిజం రూపంలో విజృంభిస్తుంది. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం టోకుగా దొంగిలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. విభజించు-పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలను తగలబెడుతున్నాయి. వారందరిని బేస్ క్యాంపులో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం ఆపరేషన్ కగారు పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసులను ఎన్కౌంటర్ల పేట హత్య గావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్నాయి.

ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని కూడా డిమాండ్ చేస్తున్నాం.ఆదివాసి ప్రజలు జల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారు. కానీ బ్రిటిష్ వారు బదలాయించిన అధికారాన్ని చేత బట్టిన బడా బూర్జ్వ, బడా భూస్వామ్య బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆదాని, అంబానీలతో చేతులు కలిపి ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నది. ఖనిజ సంపదలను దోచుకుంటున్నది. దీనిని ప్రశ్నించే గొంతులను కలాలను నలిపి వేస్తున్నది. వారిపై ఉక్కు పాదం మోపుతున్నది. మేధావులను, ఉద్యమకారులను, ప్రగతిల శక్తులను తమ కిరాయి గుండాలచే చంపుతున్నది. మణిపూర్, అస్సాం పంజాబ్, కాశ్మీర్ తదిత రాష్ట్రాల్లో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండకు పూనుకుంటున్నాది.నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా ఆదివాసీలకు, పేదలకు లక్షలాది ఎకరాల భూమి సాధించిపెట్టిన ఘనత విప్లవకారులదే,దున్నే వాడికి భూమి నినాదంగా కర్తవ్యాన్ని చేపట్టి వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకొని ఈ దేశం నూతన ప్రజాస్వామికా విప్లవాన్ని విజయవంతం చేసేందుకు విప్లవ పార్టీ నడుము కట్టింది. దేశంలో విప్లవకార్లు, నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ - షాలు ప్రతినబోనుతున్నారు. నాడు బ్రిటిష్ దొరల పోకడను నేటి మతఛాందసవాదులైన మోడీ-షాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. సర్వమత సమ్మేళనం, జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును అణిచివేస్తున్నారు. ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించాలని కోరుతున్నాం.దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాది మంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపింది. అక్కడ క్యాంపులు పెట్టి, ఆదివాసీల మనుగడను, వారి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. దాడులు, వేధింపులు, అక్రమ అరెస్టులు, ఎన్కౌంటర్ల పేరుత ఆదివాసీలను చంపుతున్నది. గత సంవత్సర కాలంగా 600కు పైగా ఆదివాసులను, మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరిట హత్య గావించింది. తక్షణమే కేంద్ర, ప్రభుత్వం సీజ్ ఫైర్ ప్రకటించి మిలటరీ బలగాలని వెనక్కి ఉపసంహరించాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీలు, ప్రజలు, ప్రజాసంకవాదులు, మేధావులు, ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని కోరుతూ 1 జూన్ 2025 ఆదివారం రోజున తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సదస్సును నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు కామ్రేడ్ ప్రసాదన్న, అరుణోదయ సాంస్కృతిక రథసారధి చైర్మన్ కామ్రేడ్ విమలక్క, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ ప్రజా కవి కామ్రేడ్ యోచన తదితర నాయకులు హాజరు ఐ ప్రసంగిస్తారు. కావున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఉద్యమ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, ఈర్ల పైడి, జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరన్న,కడారీ సురేష్, కొమ్ముక రవి,భానోత్ రాజు,భానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు. విప్లవాభి వందనాలతో ...కామ్రేడ్ బోర్ర ఆనంద్తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వరంగల్,

# తడిసినన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి, రైతు కుటుంబాలను ఆదుకోవాలి

**-ఏ గ్రేడ్ మద్దతుధరను కల్పించాలి**

**-బిజెపి పార్టీ జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మంద నరసింహ ముదిరాజ్**

**సంఘం గ్రామం**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 29.**మీడియాతో మాట్లాడుతూతడిసిన వరి ధాన్యం ఐకెపి సెంటర్ల నుండి త్వరగా తరలించాలని, ఆరు కాలం కష్టపడి రైతులు వరి ధాన్యం పండించి వరి పొలాలను కోసి, గవర్నమెంట్ నిర్ధారించిన తేమ శాతం వచ్చే వరకు ఎండబోసి వరికుప్పలు పోసి నెలలు దాటిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరలించడం లేదు. అధికారులు కావచ్చు స్థానిక ఎమ్మెల్యే కావచ్చు కేవలం మాటల వరకే వరి ధాన్యాన్ని త్వరగా తరలిస్తామంటున్నారే తప్పఆ మాటలు చేతలల్లో చూపడం లేదు ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా కష్టపడి పండించిన రైతుల వరి ధాన్యం తడవడం అకాల వర్షంరైతులను నిండా ముంచిందని, తీరని నష్టాన్ని మిగిల్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతాన్ని తగ్గించేందుకు రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం ఇటీవల కురిసిన అకాల వానలకు తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐకెపి కేంద్రాలలో తడిసినా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేశరతుగా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని మీడియాతో మాట్లాడినారు.

# సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**-డివైఎఫ్ఐ వైరా పట్టణ కార్యదర్శి నాగుల్ పాషా**



**తెలంగాణ పత్రిక:** ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా మే 29చెడు వ్యాసనాలు వద్దు పోరాటాలే ముద్దు అనే నిదానంతో మే 30 ఎర్రుపాలెం మండలం జమాపురంలో సైకిల్ యాత్ర ప్రారంభం.కానున్నది స్థానిక వైరా పట్టణ ప్రచారంలో భాగంగా ఈనెల 30వ తారీకున ఎర్రుపాలెం మండలం జమలాపురం లో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ,హౌఅదే విధంగా యువతనుహౌహౌగంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ ,చెడు వ్యసనాలు, నుండి కాపాడేందుకు మరియు చైతన్యం చేసేందుకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 200 గ్రామాలు సైకిల్ యాత్రకి సిద్ధం అవుతుహౌహౌ ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతపై నిర్లక్ష్యం ధోరణి కూడా వీడనాడాలనిహౌహౌఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువత యువకులు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫి యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. డివైఎఫ్ఐ బృందం జూన్ 8 వ తారీకు వైరా టౌన్లోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని వైరా మండలంలో ఉన్న యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలనీ

**- ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన మల్లన్న పేట గ్రామస్తులు**



**గొల్లపల్లి మే 29తెలంగాణ పత్రిక** గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని సర్వే నెంబర్ 597 లో గల ప్రభుత్వ భూమి కబ్జా కు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలనీ కోరుతూ గురువారం రోజు మల్లన్న పేట గ్రామస్తులు ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవడంతో గ్రామం లో ఐకెపి నిర్వహణకు స్థల కొరత ఏర్పడిందని, ఈ భూమి కబ్జాకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేస్తే ఇట్టి భూమి ఐకెపి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మార్వో కు వివరించారు. కావున ఇట్టి భూమి కి హద్దులు ఏర్పాటు చేసి కబ్జా కు గురికాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, గ్రామస్తులు బేరా కిషోర్, సిద్దెంకి రమేష్, కళ్లెం బాలలింగు, భీమ మహేష్,మద్దెల గోవర్ధన్,కడమండ సుధాకర్,కమ్మరి రాజేశం,చేకూట రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

# కందికట్కూర్ లో పోలీసులు అవగాహన సదస్సు



**ఇల్లంతకుంట మే 29 తెలంగాణ పత్రిక** ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో గురువారం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు మార్గం లో వెళ్లకుండా , సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు కి దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య ఎదురైతే డయల్ 100 ఉపయోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే మహిళలు, మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పంచాయతీ రాజ్ %డ% మంచినీటి సరఫరా %డ% శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క కి వినతి పత్రం అందజేసిన

**- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్**



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధానగా గిరిజన సమస్యలు పోడు భూములు సాగు చేసుకుంటున్నా గిరిజన రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయాలి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 చట్టం సక్రమంగా అమలు జరగటం లేదని గిరిజన చట్టాలను అధికారులు అమలు పరచడం లేదని అలాగే జిల్లాలోని గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు పథకంలో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మరియు రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనులకు బ్యాంక్ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని తదితర సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సేవాలాల్ బంజారా సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్ లో పాల్గొన్నారు.

# బత్తుల త్రివేణి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న

**- టీజేఎంయు నాయకులు. జక్కుల పాల్గొన**



**కొత్తగూడెం ఆర్ సి మే 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామస్తుడు బి ఆర్ ఎస్ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి బత్తుల త్రివేణి దశదిన కార్యక్రమంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ త్రివేణి మరణం బాధాకరం. ఆ కుటుంబంలో ఆమె ఎప్పటికీ నిలిచి ఉంటారు అని బత్తుల వీరయ్య కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టీజేఎంయు మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారికి మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుతున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిజిఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మరియు సిపిఐ నాయకుడు కోమరికృష్ణ కత్తి బాలకృష్ణ లాయరశ్రీనివాస్ సుధీర్ డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ సుభాష్ కు అరుదైన గుర్తింపు



ఈనెల 26 నుంచి 28.తేదీలలో హైదరాబాద్ ఎంసిఆర్ హెచ్ ఆర్డీ లో.ఎం ఈ ఓ ల శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి మానిటరింగ్ వ్యవహారంలో ప్రతిభ కనబరిచి. ఉత్తమ సేవలు అందించినందుకు గాను మల్టిజోన్- 1 లో ఐదుగురు ఎం ఈఓ.లు ఎంపిక కాగా అందులో ఆసిఫాబాద్ మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్ ఉత్తమ మానిటరింగ్ అధికారిగా ఎంపికైనరు .ఎంఇఓ సుభాష్ ను. బుధవారం . ఎన్ సి ఈ ఆర్టీ .డైరెక్టర్ జి .రమేష్ వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి లు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు.

# కార్మిక నేతకు కార్మికుల అండ!



**వేంసూరు,మే29, (తెలంగాణ పత్రిక):-** మండల కార్మిక నేత సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ కు భవన నిర్మాణ కార్మికుల అండ ఉంటుందని మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ అన్నారు.మల్లూరు సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా 19 న వైద్యులు సర్జరీ చేసిన సంగతి విదితమే.అట్టి విషయం తెలుసుకున్న సిఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మికుల సంఘం వెంకటాపురం గ్రామ అధ్యక్షులు బాజీ గురువారం మల్లూరు కుటుంబాన్ని మర్లపాడు గ్రామంలో నివాస గృహంలో పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని 50 మామిడి పండ్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో:-సీపీఎం వెంకటాపురం గ్రామ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కొండ్రు శ్రీను,సర్వేశ్వరరావు,నాగేశు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజనసభ**

**హనుమకొండ: పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**ఉమ్మడి వరంగల్ జిల్లా మే 29 (తెలంగాణ పత్రిక)**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉ ంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీనివిజయవంతంగా నిర్వహించేందుకు సమర్థవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశువులు తరలిస్తున్న వ్యక్తుల పై కేసు నమోదు



**మునగాల – ప్రతినిధి, మే 29, ( తెలంగాణ పత్రిక)**అక్రమంగా పశువులు తరలిస్తున్న ఆటోని మునగాల పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం మొద్దులుచెరువు సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు అక్రమంగా 8 పశువులను తరలిస్తున్న ఆటోని గుర్తించారు. కోదాడ నుంచి హైద్రాబాద్ కి పశువులను తరలిస్తున్నట్లు గుర్తించి, పశువులను తరలించే వ్యక్తి షేక్ ఖాజా మోయినుద్దీన్, ఆటో డ్రైవర్ అనిల్ పై కేసు నమోదు చేసి, పశువులను పశు వైద్యాధికారితో సమక్షంలో జియాగూడ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏసు సంస్మరణ సభకు హాజరైన తోటకూర



**కల్లూరు మే 29(తెలంగాణ పత్రిక) :** మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ సోంభత్తిని ఏసు సంస్మరణ సభకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై ఏసు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఏసు సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పెద్దకొరుకొండి మాజీ మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు తోటకూర ప్రధాన అనుచరులు గ్రామ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు జొన్నలగడ్డ బాలరాజు ఏసు సతీమణి భాగ్యమ్మ ప్రముఖ విద్యావేత్త సోంబత్తిని డాక్టర్ వెంకటేశ్వరరావు (సిల్వ రాజు) సిపిఎం పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి సోంబత్తిని కృష్ణ సోంభత్తిని రాయప్ప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు స్ఫూర్తి రాణి "అహల్యాబాయి "

**- అహల్యబాయి జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్..**



**గొల్లపల్లి మే 29(తెలంగాణా పత్రిక)**అంటరానితనం, అసమానతలు, మూఢనమ్మకాలపై మహిళల్లో చైతన్యం నింపి 500మహిళలతో సొంతంగా సైన్యాన్ని తయారుచేసి ఆడది అంటే అబల కాదు సబల అని నిరూపించిన గొప్ప యోధురాలు రాణి అహల్యబాయి హోల్కర్ అని అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి పేర్కొన్నారు. గొల్లపెల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో జరిగిన స్వయం సహాయక సంఘాల,మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యబాయి హోల్కర్ పాలనకాలంలో మహిళలు ఎదుర్కొంటున్న అంటరానితనం, అసమానతలు, సతిసహగమనం లాంటి అసాంఘీక కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ప్రత్యేక నిధులను కేటాయించిందని అన్నారు.నేడు నరేంద్రమోదీ అహల్యబాయి పాలనను స్ఫూర్తిగా తీసుకొని మహిళలకు 33%రిజర్వేషన్ కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అలాగే పహాల్గామ్ ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యంలో ఇద్దరు మహిళా కమాండోలకు పూర్తి స్వేచ్చను ఇచ్చి చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్తాన్ ను చిత్తు చేయించి ప్రపంచం ముందు మహిళా శక్తిని చాటరని పదకొండేళ్లుగా మోదీ గారి క్యాబినెట్ లో రక్షణ, విత్త శాఖ మంత్రిగా ఒక మహిళకు అవకాశం కల్పించి భారత ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తున్నారని అన్నారు. అలాగే ఒక గిరిజన మహిళను దేశ ప్రథమ పౌరురాలిని చేసిన ఘనత మోదీ గారిదేనని బేటీ బచావో బేటీ పడావో లాంటి కార్యక్రమాల ద్వారా మహిళలో ఆత్మస్థైర్యం నింపాడని అన్నారు.కాంగ్రెస్, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న కొందరు భారతదేశంలో మహిళకు రక్షణ లేదని అణచివేతకు గురవుతున్నారని చేస్తున్న వ్యాఖ్యల్లో నిజం లేదని భారత ఇతిహాస, పురాణాలలో కూడ మహిళలకు పెద్దపీట వేశారని అందుకే లక్ష్మీదేవి ఆర్థిక మంత్రిగా, సరస్వతి విద్యా శాఖ మంత్రిగ, పార్వతీదేవి మహిశాసుర మర్దనం చేసి రక్షణ శాఖ మంత్రిగా నిలిచారని అన్నారు.ముగ్గురు శక్తి మాతలను స్ఫూర్తిగా తీసుకున్న రాణి అహల్యబాయిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగ ఎదగడానికి కృషి చేయాలని కోరారు.రాజమాత రాణి అహల్యబాయి దేశం, ధర్మం కోసం చేసిన కృషి చేసి పుణ్యశ్లోక అనే బిరుదు పొందిందని అన్నారు. ప్రపంచంలో ఇంతవరకు పుణ్యశ్లోక బిరుదు పొందినవారు ఆది శంకరాచార్యులు, అహల్యబాయి మాత్రమేనని అన్నారు. ఈసందర్భంగా స్వయం సహాయక బృంద సభ్యులను సన్మానించారు.ఈసమావేశంలో కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, స్థానిక బిజెపి నాయకులు మారం గణేష్,చందు,రంగు మహేందర్, శెట్టి మధు, తవుటు రాము మరియు 150 మహిళలు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం





వేములవాడ, మే,29, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోషదాయకమన్నారు అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ధ పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మీరాజ0 మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడ%శీ% తో మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, అన్నం నరసయ్య, బిల్ల కృష్ణారి, నేరెళ్ల సాయి, బుర్ర మనీష్, కొన్నాల రఘుపతి, బిజెపి నాయకులు రైతులు పాల్గొనడం జరిగింది.

# వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ రవికుమార్**



**నార్సింగి 29 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవికుమార్,స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఆశ వర్కర్లకు, ఏ.ఎన్.ఎం లకు వర్షా కాలంలో మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగే అవకాశాలు ఉన్నందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని,మొట్ట మొదటగా ఇంటి పరిసరాలలో వాన నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఇంట్లో,పరిసర ప్రాంతాలలో పాత టైర్లు, కట్టెలు,నీరు నిలువ ఉండే వాటిని తొలగించాలని,లేకపోతే వాటి మీద దోమలు గుడ్లు పెడ తాయని,తద్వారా డెంగ్యూ,మలేరియా,చికున్ గున్యా లాంటి వ్యాధులకు కారణమయ్యే దోమల పునరుత్పత్తి జరిగి రోగాలు ప్రబలుతాయని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు పరిసరాలలో నీటి నిలువ ను నివారించాలని అన్నారు. మనకు త్రాగే నీరు సరఫరా చేసే పైపులు ఎక్కడైనా లీకేజులు ఉంటే వర్షం నీటి వల్ల కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని,తద్వారా ఇన్ఫెక్షన్లు సోకి వాంతులు,విరేచనాలు అయ్యే అవకాశం ఉందని,అందరూ తప్పనిసరిగా కాచి వడబోసిన నీటినే తాగాలని అన్నారు.మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని,వేడి వేడి ఆహారం తీసుకోవాలని,నిలువ ఉంచిన లేదా బయటి ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదని సూచించారు.ఈ కాలంలో దోమలు ఎక్కువగా ఉంటాయని సాధ్యమైతే దోమ తెరలను వాడాలని,లేదా దోమలను నివారించడం కోసం దోమల అగర్బత్తుల ను వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైశాలి,సాయి కుమార్,హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, పి.హెచ్.ఎం రేణుక,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, శ్రీనివాస్ ఆశ వర్కర్లు,ఏ.ఎన్.ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మేళకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 29 (తెలంగాణ పత్రిక):**జిల్లాలో జూన్ 4 నుండి 6 వరకు మూడు రోజుల పాటు హుస్నాబాద్ లో జరగనున్న కిసాన్ మేళ కార్యక్రమం నిర్వహనకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం ఐడి ఓసి లోని సమావేశ మందిరంలో కిసాన్ మేళ సమావేశ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో నిర్వహించనున్న కిసాన్ మెళలో దాదాపు 130 స్టాల్స్ వరకు ఏర్పాటు చేయ నున్నందున, ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తూ రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులను బృందాలుగా నియమించడం జరుగుతుందని, స్టాల్ ఏర్పాటుకు ఎద్దైన సంస్థ హాజరు కావడం లేదని నిర్ధారణ జరిగితే వాటి స్థానంలో మరొకరిని నియమించడం జరుగుతుందని, కిసాన్ మేళాలో, నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గురించి జిల్లాలోని అన్ని మండలాల రైతులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమానికి హజరైయెట్లు చూడాలని, అవసరమైతే బస్సులు కూడా ఏర్పాటు చేసి చేయాలన్నారు. కార్యక్రమంలో నూతన విధానాల గురించి రైతులకు స్పష్టంగా స్టాల్స్ వద్ద అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమానికి వచ్చేవారి కొరకు మహిళా సంఘాలతో పాటు, ఇతర ప్రైవేటు వారితో భోజనం, తాగునీటి ఏర్పాట్లు చేయాలని, మార్కెట్ కమిటీలో శానిటేషన్ పనులు చేపట్టడం తో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా ముందుగానే సమీక్షించుకుని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డుకి ఇరువైపులా చెట్లు పొంచి ఉన్న ప్రమాదం

**- ప్రత్యేక పాలనలో పర్యవేక్షనే కరువు**



**గుండాల, తెలంగాణ పత్రిక:**మండలంలోని ఆయా గ్రామాల్లో రోడ్డుకి ఇరువైపులా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఇరిగి,వంగిన చెట్లు. రోడ్డుపై గుంపుగా ఉన్న కారణంగాప్రయాణిస్తున్న వాహనదారులకు, పాదాచారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలుమార్లు ఈ సమస్యపై అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యం అంటూ ఇకనైనా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే నాధుడే కరువాయ్యారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇట్టి విషయమై మండల ప్రత్యేక అధికారిని డి.పద్మావతి వివరణ అడగగా సంబంధిత శాఖ అధికారుల ద్వారా త్వరితగతిన సమస్య పరిష్క రించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# నున్నా వసంతరావు కు నివాళులు అర్పించిన డాక్టర్ మట్టా దయానంద్,



**సత్తుపల్లి, మే 29 (తెలంగాణ పత్రిక)**దమ్మపేట మండలం శ్రీరాంపురం గ్రామం లో గురువారం జరిగిన పెద్దలు కీశేలు నున్నా వసంతరావు దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపద్బాంధవుడు, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, ఇమ్మనేని ప్రసాద్ రావు, కమల్ పాషా, సామెలు, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)** బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుండి జరిపే ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను కోరారు.ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం లో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు.ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన,సుశిక్షితులైన ఉపాధ్యాయులు , మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం మరియు కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు.జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు.బడి బాటలో భాగంగా నిర్వహించే అన్ని రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.జూన్ 7 నుండి 10 వరకు:ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన,బడి బయటి పిల్లల గుర్తింపు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,నమోదు పత్రాల పంపిణీ.జూన్11:పాఠశాలకు సంబంధించిన అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చిండం.జూన్12:స్వాగత దినోత్సవం,అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం, తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం జూన్13:సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ,జూన్16: ఎఫ్.ఎల్.ఎన్.రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం,జూన్17:ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్సవం, బాలికా విద్యా దినోత్సవం,జూన్18:వన మహోత్సవం మరియు డిజిటల్ విద్యా బోధన దినోత్సవం,జూన్19:ఆట పాటల దినోత్సవం పై కార్యక్రమాలను జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ. ఓ.శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం.మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య,వసంత కుమారి,సీ.ఎం.ఓ. పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 25 వసంతాల సంబురాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ /మే /29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ నెల 31 వ తేదీన హైదరాబాద్ జలవిహార్ లో జరగబోయే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 25 వసంతాల సంబురాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

## - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్



**కొండపాక, మే 29,(తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెలికట్ట చౌరస్తా వద్ద పార్టీ ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని నమ్మబలికి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా రాజకీయ పరపతి ఉన్న వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి గాలికి వదిలేసిన పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విధానాన్ని తిప్పి కొట్టాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్తూనే కొత్త కార్డులు ఇవ్వకుండా పాత వాటిలో పేర్లు మార్పులు, చేర్పులు పెట్టడం తీసివేయడం మాత్రమే జరుగుతుందన్నారు. వెంటనే కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి భూములు, ఆస్తులు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కట్టివ్వాలని కోరారు. ప్రభుత్వ స్థలాలను, దేవాదాయ భూములను, ఇతరత్రా ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. మండలంలో అసంతృప్తిగా ఉన్న రోడ్లను బాగు చేయాలని కోరారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి ఆందోళన పోరాటాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ కలిసిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి, కొమరవెల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో రహస్యం ఎందుకో..?

**-లబ్ధిదారుల జాబితాను అధికారులను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటో..?**

**-ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు ఉన్నాయా?**

**-కాంగ్రెస్ నాయకులతో ఇంద్రమ్మ కమిటీ ఎంపికలతోనే అర్హులకు అన్యాయం జరుగుతుందా?-అధికారులు ఎవరికి జవాబు దారితనం..ప్రజలకా..? కాంగ్రెస్ పార్టీ నాయకులకా?**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29(తెలంగాణ పత్రిక):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికను అధికారులు అత్యంత గోప్యంగా..రహస్యంగా ఉంచడానికి కారణాలు ఏమిటని, ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటని నియోజకవర్గంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ గృహాల ఎంపికలో ఏమైనా అవకతవకలున్నాయా..? లేకుంటే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను ప్రజలకు చూపించకుండా రహస్యంగా సర్వేలను చేపట్టి..అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుట్రలు పన్ని..అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారా..? అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గోరికొత్తపల్లి, గణపురం, శాయంపేట, భూపాలపల్లిలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల ఇష్టానుసారంగా ఇండ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, దీంతో అనర్హులైన ఇందిరమ్మ గృహాల కమిటీ లబ్ధిదారుల జాబితాను బయట పెడితే ప్రజలు తిరగబడి మమ్మల్ని గ్రామాలలో తిరగనివ్వరని అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలియ వచ్చింది. అయినప్పటికీ ప్రజల ఒత్తిడికి అధికారులు తలొగ్గి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను బయటపెడితే అధికార పార్టీ నాయకులు దానివల్ల వచ్చే పరిణామాలకు బాధ్యులను చేస్తూ..సస్పెండ్ చేస్తారని అధికారులు భయపడుతున్నట్లు సమాచారం. అందుకే అధికారులు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను బయట పెట్టలేకపోతున్నామని కొందరు అధికారులు మీడియాకు తెలిపారు. అయితే అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాల్సింది పోయి..రాజకీయపరుల గుప్పిట్లో ఉంటే నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ఎలా న్యాయం జరుగుతుందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని, ఇందులో ఎలాంటి పైరవీలకు తాగుండదని చెప్పిన మాటలు బూటకమని తేలాయని, ఇప్పటికైనా ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలు నిర్వహించి వారి పేర్లను ప్రకటించాలని, లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు ఎగురవేసి, అర్హులైన లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆక్రమణదారులకు అండగా అధికారులు

## - 60 అడుగుల రోడ్డును 52 కుదింపు 10



**తెలంగాణ పత్రిక:** ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/వైరా మే 29వైరా మున్సిపాలిటీ చెరువు బజారు ఉన్న రోడ్డు 60 అడుగులు రోడ్డు ను 52 అడుగులకు అధికారులు ఎలా కుదిస్తారు. ఈ రెండు వైపులా 26 అడుగుల చొప్పున 52 అడుగులు రోడ్డు గాను రెండు అడుగులు డివైడర్ గాను మార్పింగు చేశారు. మీటర్ల రోడ్డుకు కూడా మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ ఇచ్చారు.ఇప్పటికే ఈ రోడ్డుపై కంకర పోసి పోసి రోలర్లతో తొక్కించారు. మార్కింగ్ పూర్తి అయితే బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ఇదే తరహాలో వంకర టింకరగా రోడ్డు నిర్మిస్తే రానున్న రోజుల్లో అనేక ఇబ్బందులు ఎదురు కానున్నాయి. ఈ వ్యవహారంలో వైరాకు అధికార ప్రతినిధి కనుసైగల్ లోన్ జరుగుతుంది 60 అడుగుల్లో పూర్తిస్థాయి ఆక్రమణలను తొలగించకుండా రోడ్డు అభివృద్ధి పనులు ఎలా చేపడతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణదారులకు అండగా ఉంటూ వంకరగా రోడ్డు మార్కింగ్ ఇవ్వడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్తు తరాలకు అనుగుణంగా వైరా రిజర్వాయర్ రోడ్డును వెడల్పు పెంచి ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు ఆరెకోడు గ్రామానికి చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాల ను,





**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 29)** రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి జిల్లా క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారు.ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని వారు అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, రూరల్ మండల నాయకులు సూధగణి ఉపేందర్, మహిళా మండల నాయకురాలు గన్నోజు గోవిందమ్మ, రమేష్ గునిగంటి, మార్కం లింగయ్య, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జర్నలిస్ట్ పితామహుని జన్మదిన వేడుకలు




**నర్సాపూర్ ప్రతినిధి మే:29( తెలంగాణ దినపత్రిక )** మెదక్ జిల్లా కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి జర్నలిస్టు అయిన రామానంద చటర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, హాజరయ్యారు. ముందుగా రామానంద చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి జర్నలిస్ట్ అయిన రామానంద చటర్జీ పేరుతో భారతదేశంలో తొలిసారిగా మెదక్ జిల్లా కౌడిపల్లి లో నాగరాజు, ఆధ్వర్యంలో ఆయన పేరుతో ప్రెస్ క్లబ్ నీ ప్రారంభించి ఆయనని స్మరించుకోవడం జర్నలిస్టులకు గర్వించదగ్గ విషయం అని అన్నారు. జర్నలిస్టులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అవినీతిని వెలికి తీసినప్పుడే జర్నలిస్టులకు విలువ అనేది దక్కుతుంది అలాగే రాజకీయ నాయకులు గాని ప్రజా ప్రతినిధులు గాని ప్రజలకు సేవ చేస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడినప్పుడే గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రెస్ క్లబ్ మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బిసి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్, కొల్చారం మండల్ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, జర్నలిస్టులు, జర్నలిస్ట్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవహొత్రయశ్రీ టీ స్టాల్ ని సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్,



**తల్లాడ, మే 29 (తెలంగాణ పత్రిక)** తల్లాడ పట్టణం నందు మహిళా శ్రీ శక్తి డ్వాక్రా రుణాల ద్వారా మంజూరైన దేవహొత్రయ శ్రీ టీ స్టాల్ ని గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సందర్శించి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సరదాగా టీ తాగారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా శ్రీ శక్తి డ్వాక్రా రుణాల ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, రాజీవ్ యువ వికాసం ద్వారా త్వరలో నిరుద్యోగ యువత 5 లక్షల మంది లబ్ధి పొందన్నారని తెలిపారు, అనంతరంతల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ని తల్లాడ మండలంలో జరిగే రాజీవ్ యువ వికాసం ఎంపిక ప్రక్రియ గురించి, తల్లాడ మండలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు



**వెల్దుర్తి, మే 29, (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో గురువారం జాతీయ అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. తీసుకొచ్చిన ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ స్కీం ఇన్సూరెన్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు 20 రూపాయలు సంవత్సరానికి వాయిదా చెల్లిస్తే ఏదైనా ప్రమాదం జరిగినట్టయితే రెండు లక్షల రూపాయల నష్టపరిహారం, 436 రూపాయలు వార్షిక ప్రీమియం చెల్లిస్తే 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నాగేందర్, గూగుల్ శ్రీనివాస్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ క్రీడలు

## -క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు టీ షర్ట్ లను బహుకరించిన బొద్దిరెడ్డి రాజిరెడ్డి



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29(తెలంగాణ పత్రిక):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో గల హైస్కూల్లో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు గంగకావేరి సీడ్స్ అధినేత బొద్దిరెడ్డి ఆదిరెడ్డి టీ షర్ట్స్ పంపిణీ చేసి విద్యార్థుల క్రీడలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పి మల్లయ్య, బి చంద్రారెడ్డి, కె ధర్మారెడ్డి, వి రాజు, కోచ్ గుత్తికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి..!

### - పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి..!!- చాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు





**హుస్నాబాద్ ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, నిరంతరం ప్రజల కోసము, ప్రజా సంక్షేమం కోసవే పోరాటాల నిర్వహిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ లోని అణభేరి, సింగిరెడ్డి అమరుల భవన్లో జరిగిన అక్కన్న పేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ కి ఘన చరిత్ర గలదని, ఈ ప్రాంతంలో సుమారు 7సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన పార్టీ సిపిఐ అని, ఈ ప్రాంతంలో అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చిన పార్టీ అంటే సీపీఐ అని అన్నారు..గౌరవెల్లి, గండేపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు సీపీఐ పార్టీ హయాంలో తీసుకొచ్చామని,ఈ విషయాలను కార్యకర్తలంతా ప్రజలకు వివరించాలని,పార్టీ బలోపేతం కోసం, పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ కార్యకర్తలు నిలబడడానికి సన్నద్ధం కావాలని అన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులను ప్రభుత్వాన్ని నిలదీస్తామని పార్టీ బలోపేతం కోసం గ్రామ గ్రామాన శాఖ మహాసభలు మండల మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.అక్కన్నపేట సిపిఐ మండల కార్యదర్శిగా కొమ్ముల భాస్కర్ ఎన్నిక.అనంతరం అక్కన్నపేట మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అక్కన్న పేట మండల కార్యదర్శిగా కొమ్ముల భాస్కర్,మండల సహాయ కార్యదర్శిలుగా బొజ్జపురి రాజు, మిట్టపల్లి మొండయ్య లను ఎన్నుకున్నామని, వారితోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను,16 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ, ఎడల వనేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, నాయకులు మాచర్ల శ్రీను, గాంభీరపు మధు,బైరి శ్రీనివాస్ బిక్షపతి, కంది మోహన్ రెడ్డి, సహదేవ్, ఇంద్రసేనరెడ్డి, రమేష్, బొడిగె లక్ష్మి, తాళ్ల ప్రశాంత్,రాజేందర్ సంతోష్ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవెల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి..!

### ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కావడం లేదు..!!ప్రాజెక్టును పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించాలిచాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే.సిపిఐ నాయకులతో కలిసి గౌరవెల్లి రిజర్వాయర్ పరిశీలన





హుస్నాబాద్ ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే గౌరవెల్లి రిజర్వాయర్ పనులు పూర్తి కావడం లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన అక్కన్న పేట మండలంలోని గౌరవెల్లి రిజర్వాయర్ ముంపు బాధితులతో, రైతులతో మరియు సిపిఐ నాయకులతో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. గత 15 సంవత్సరాలుగా గౌరవెల్లి రిజర్వాయర్ పనులు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగునీరు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పైన ప్రత్యేక చొరవ చూపి రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని గౌరవెల్లి రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలని హుస్నాబాద్ నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం కాబట్టి ఇక్కడ నీటి సౌకర్యం చాలా తక్కువగా ఉండటం వల్ల రైతులు పంటలు పండించడానికి సాగునీరు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. పాలకులు తమ అవసరం వరకు మాత్రమే ప్రజలతో మమేకమై ఆ తర్వాత ప్రజల కష్టాలను ప్రజల బాధలను ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలం కావడం జరుగుతుందని అందుకే పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఈ రిజర్వాయర్ పనులు మరుగున పడిపోయిందని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైతులకు సాగునీరు అందించే విధంగా రిజర్వాయర్ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ప్రభుత్వానికి చాలా వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిని బలోపేతం చేద్దాం..!

### - ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి
### - షేక్ వలీ అహ్మద్, టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు



**హుస్నాబాద్ ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)**ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు శాతంపెంచుదామని, సర్కారు బడిని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్ పిలుపునిచ్చారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ(టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'బడిబాటప్రచార జాతా' రెండవ రోజు అక్కన్నపేట మండలం నుండి హుస్నాబాద్ చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ బస్టాండు వద్ద ప్రజలను ఉద్దేశించి షేక్ వలీ అహ్మద్ మాట్లాడుతూ ఒకఉపాధ్యాయ సంఘంగా టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఒక ప్రచార యాత్రను చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలనుబలోపేతం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, యువత, ప్రభుత్వ యంత్రాంగంఅంతా సంకల్పించాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు. మంచి సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వపాఠశాలలు ఉండాలని, వాటి ద్వారా మాత్రమే విలువలతో కూడిన విద్య అందుతుందని తెలిపారు.ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించడం కోసం పాఠశాలకు కావలసిన సౌకకర్యాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శిలు టి .శివలింగం, అక్కన్నపేట మండల అధ్యక్షులు బి మోహన్ నాయక్, కోహెడ మండల అధ్యక్షులు జి. రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు తలారి కనకయ్య, ఎం . గణేష్ రెడ్డి, వనిత, శైలజ, డి నరసింహులు, రవి నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### - మట్టి నమూనాలను సేకరించిన వ్యవసాయ విస్తరణాధికారి శ్రీలత



**హుస్నాబాద్ ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)**రైతులు తమ భూముల నుండి మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేయించుకుంటే ఎరువుల వాడకం తగ్గించుకోవడానికి వీలుంటుందని అక్కన్నపేట వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అన్నారు. గురువారం అక్కన్నపేట మండలంలోని కుందన్వానిపల్లి గ్రామంలో భూసార పరీక్షల కొరకు ఆమె మట్టి నమూనాలు సేకరించారు. రైతులకు మట్టి నమూనా కొరకు మట్టిని తీసే విధానాన్ని చూపించడం జరిగింది.అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి భూసార పరీక్ష దోహదపడుతుందని, వేసిన పంటకు నీళ్లలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్ష ద్వారా నీళ్లలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందిస్తుంది అంతేకాకుండా అనవసరపు ఎరువులు వాడే ఖర్చును తగ్గించుకోవచ్చునని అన్నారు. అందువలన పంటను వేసే ముందు మట్టి పరీక్ష చేపించడం ద్వారా నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని ఆ పోషక పదార్థాలను ఎరువుల రూపంలో వేసి అధిక దిగుబడిని పొందవచ్చునని ఆమె సూచించారు.

# రైతులు అవసరానికి మేరకే ఎరువులు వాడాలి:వ్యవసాయ శాస్త్రవేత్తలు

### - సలహాలతో అధిక దిగుబడి సాధించాలి







**ఎల్లారెడ్డి, మే29(తెలంగాణ పత్రిక):**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ రత్న సూచించారు.సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ రైతువేదికలో ఎరువాక కేంద్రం మాల్తుమెద వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు...అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను చైతన్యవంతుల చేయడం ద్వారా రైతులు పంటలో మంచి దిగుబడి సాదిస్తారన్నారు.శాస్త్రవేత్తల సలహాలు,సూచనల మేరకు రసాయనిక ఎరువులను,పురుగుల మందులను తగ్గించి పంట పండించడం రైతులకు ఎంతో లాభదాయకమని చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ రెడ్డి మాట్లాడుతూ....తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులకు సూచించారు.అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగించడం వల నేల తల్లి సారాన్ని కపాడిన వల్లమవుతామని చెప్పారు.సాగు నీటిని ఆదా చేసి భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని చెప్పారు.పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు.చెట్లను పెంచి పర్యావరణాన్ని కపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ సంగ్యానాయక్,సిడిసి చైర్మన్ ఈర్షద్దోదిన్,విండో అధ్యక్షులు సదాశివరెడ్డి,గంగాధర్,మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, విస్తీర్ణ అధికారులు కళ్యాణి,కవిత,శ్రీనివాస్ నాయక్,ప్రణీత,శ్రీలక్ష్మి,గాయత్రి,రైతులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పై కాంగ్రెస్ నేతల అజ్ఞానం

### - కాంగ్రెస్ ప్రభుత్వం పై నేతలపై బీఆర్ఎస్ నేతల నిరసన



**ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక మార్చి 29** ప్రోటోకాల్ పై ఏమీ తెలియని అజ్ఞానులు కాంగ్రెస్ నేతలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్ కాంగ్రెస్ నేతలకు చురకలంటించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై చేసిన విమర్శలకు కౌంటర్గా ప్రెస్మీట్లో మాట్లాడారు. తోట ఆగయ్య ప్రజల ఓట్లతో గెలిచి నాల్గు సార్లు ప్రజాప్రతినిధిగా ఉన్న విశయం మరిచి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఇక ప్రోటోకాల్ గురించి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు. ప్రోటోకాల్ అనేది ఎవరికుంటుందని అధికారులను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నేత సీత్యానాయక్ మాట్లాడుతూ తోట ఆగయ్య పలు సార్లు ప్రజాప్రతినిధిగా ఎంపికవ్వడంతో పాటు నల్గురు ఎమ్మెల్యేలకు సమానమైన పార్టీ జిల్లా అధ్యక్షస్థానంలో ఉన్నాడనే సోయిలేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టాడు. అంతటి స్థాయి ఉన్న నాయకుడిపై అతీగతీలేని ఓ చిన్న డైరెక్టర్ మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. విమర్శలు చేసేవారి స్థాయి ఏంటో ప్రజలకు తెలుసని మరోమారు అవే విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అజ్మీరా తిరుపతినాయక్, ముష్కం పవన్, సుధాకర్రావు, బాలు నాయక్ తిరుపతి నాయక్ జీడి శ్రీనివాస్ ఎలగందుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచార ప్రయత్నం



### - వ్యక్తితో పాటు, సహకరించిన వ్యక్తి అరెస్ట్

**నంగునూరు, మే 29 (తెలంగాణ పత్రిక):**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని ఒక గ్రామంలో తల్లిగారింటి ఇంటి వద్ద ఉన్న వివాహిత మహిళపై అత్యాచార ప్రయత్నం చేసిన వ్యక్తితో పాటు, అతనికి సహకరించిన అతని స్నేహితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రాజగోపాలపేట ఎస్సై ఎండీ ఆసిఫ్, ప్రొబేషనరీ ఎస్సై సౌజన్య తెలిపారు. పాలమాకుల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సంపంగి మహేష్ అనే వ్యక్తి మండల పరిధిలోని ఒక గ్రామంలో తనకు పరిచయం ఉన్న మహిళపై బుధవారం రాత్రి అత్యాచార ప్రయత్నం చేశాడు. ఇందుకోసం పాలమాకుల గ్రామానికి చెందిన తన స్నేహితుడు పల్లెపు సంపత్ తో ద్విచక్ర వాహనంపై మహిళ తల్లిగారి ఊరికి వెళ్లారు. సంతోష్ ను బయట కాపలా ఉంచి సంపంగి మహేష్ మహిళ ఉన్న ఆమె తల్లిగారి ఇంట్లో కి రాత్రి చొరబడి మహిళపై అత్యాచారం చేయబోయాడు. మహిళ అరవడంతో ఆమె తల్లి తండ్రులు, చుట్టుపక్కల వారు నిద్ర లేచారు. దీంతో మహేశ్ మరియు సంపత్ లు ద్విచక్రవాహనం మీద పారిపోయారు. గురువారం పాలమాకుల బస్ స్టాండ్ వద్ద టీఎస్ 36 ఏ 0206 నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

# కరెంట్ షాక్ తో ఇంటర్ విద్యార్థి మృతి



**నల్లబెల్లి మే 29 (తెలంగాణపత్రిక)**దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన మ%శీ%దాటి లక్ష్మణ్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి వయసు:18 సం, కులం: రెడ్డి వృత్తి: ఇంటర్ విద్యార్థి , గురువారం రోజు ఉదయం అందాజ 10:30 గంటల సమయంలో వారి యొక్క వ్యవసాయ భూమి వద్దకు మోటర్ వేయడానికి వెళ్లడు కరెంటు మోటార్ నడవలేకపోవడంతో కరెంటు తీగలను కర్రతో కదిలిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు మెయిన్ కరెంటు వైర్ నుండి ఊడిపోయి లక్ష్మణ్ రెడ్డి పై పడగా లక్ష్మణ్ రెడ్డి కరెంట్ షాక్ గురయ్యాడు షాక్ కొట్టడంతో లక్ష్మారెడ్డి అక్కడికక్కడే కిందపడిపోయాడు వెంటనే మృతిని తండ్రి అయిన మ%శీ%దాటి శ్రీనివాస్ రెడ్డి దస్తగిరి పల్లి గ్రామానికి చెందిన పెంబర్తి విష్ణులు కలిసి మృతున్ని కారులో నర్సంపేట ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేపిస్తుండగ చికిత్స పొందుతూ గురువారం రోజు ఉదయం అందాజ ఉదయం 11 : 21 గంటల సమయంలో చనిపోయాడు. మృతిని తండ్రి అయిన మ%శీ%దాటి శ్రీనివాస్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

# జగిత్యాల పట్టణ 7, 8 వార్డులలో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల, మే 29తెలంగాణ పత్రిక.జగిత్యాల పట్టణ 7,8 వార్డులలో 25 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు మల్లవ్వ తిరుమలయ్య,రేణుక మొగిలి,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,డీఈ నాగేశ్వర్,ఏఒ అనిల్,మెప్మ ఏఒ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లు,వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, మే,29, తెలంగాణ పత్రిక.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు,ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి,వానా కాలం పంట- సన్నద్ధత అనే నాలుగు అంశాలపై జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి , మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ,ముఖ్యమంత్రి సలహదారు హార్కల వేణుగోపాల్ తో, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీల తో,జిల్లా కలెక్టర్ లు,అధికారులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.



# ఏజెన్సీ ప్రాంతాల్లో విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి





**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డిలి**

పినపాక, మే 29(తెలంగాణ పత్రిక)షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తూ ప్రజల సమస్యలను వెలికి తీసే విలేకరుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ ు "జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. అయినప్పటికీ వారికి కనీస అవసరాలు, ఉనికికి అవసరమైన సౌకర్యాల్లేవు. ముఖ్యంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలి. వీరి జీవన భద్రత కోసం యూనియన్ పోరాడుతుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయిసంపత్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ పుష్ప గిరి, టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు తూనాటి నరసింహారావు, వెంకటరమణ, గుండు నరసింహమూర్తి పాల్గొన్నారు.అలాగే, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి సంతోష్, కార్యదర్శి రాజశేఖర్, నాగేశ్వరరావు, దిలీప్ కుమార్, దొడ్డ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత జోష్‌గా మార్చారు.ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని విలేకరుల సంక్షేమానికి అంకితమైన టిడబ్ల్యూజేఎఫ్ అనేక అంశాలను ప్రస్తావించి, ఏజెన్సీ ప్రాంతాల్లో మీడియా వర్గాలకు రావలసిన గుర్తింపుపై ప్రభుత్వాన్ని కోరింది. కార్యక్రమం నూతన శక్తిని, ఉత్తేజాన్ని అందించినదిగా పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడారు.

# నిర్విరామంగా కొనసాగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 29)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మనువాడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన కార్యక్రమం " ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. మనువాడ గ్రామం బోయినిపల్లి మండలంలో జరిగిన ఈకార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎం.సంపత్ కుమార్ మరియు కె.భవ్య శ్రీ , మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత, మండల ఉద్యాన అధికారి సిహెచ్. లోకేష్, ఆయిల్ పామ్ సాగు ప్రతినిధులు ప్రేమ్ సాయి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించుకుని నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రశీదులను భద్రపరచుకోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు నీటిని అందించాలని, పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అందరూ చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు. వీటితో పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు.రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, విద్యార్థులు ముకేష్, జాస్మిన్ మరియు మనువాడ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ నూతన కమిటీ నియమకం

కరీంనగర్ టౌన్,మే29(తెలంగాణ పత్రిక)భీమ్ ఆర్మీ మానకొండూర్ నియోజకవర్గం లో భీమ్ ఆర్మీ నూతన కమిటీల నియామకం జరిగింది.భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ ఏకగ్రీవంగా కమిటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల అనిల్ ముఖ్య అతిధిగా పాల్గొనగ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు గా నెలవేణి ఉదయ్, మండల అధ్యక్షులు నెలవేణి ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఎల్కపల్లి అనిల్ కుమార్ , గొర్రె సాయి కిరణ్ ప్రధాన కార్యదర్శి, ఇల్లందుల రాజు కార్యదర్శి, కాల్వల వంశీ కోశాధికారి,సుంకు అరవింద్ కార్యవర్గ సభ్యులు మోదుపల్లి శివకుమార్ సాంకేనాపెలి నవీన్ కుమార్ అధికార ప్రతినిధిగా నేలవేణి సతీష్ ప్రచారా కార్యదర్శి తలపెల్లి రాజకుమార్ ని నియమించడం జరిగింది.



# సామాజిక ఉద్యమంలా వన మహోత్సవాన్ని నిర్వహిద్దాం

**-పచ్చని తోరణంలా తెలంగాణ వికసించాలి**

**-వేముల మహేందర్ గౌడ్ పిలుపు**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29(తెలంగాణ పత్రిక): జూన్ మొదటి వారం నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటి అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పకడ్బందీ కార్యాచరణ రూపొందించారని, అందులో భాగంగానే గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై..సామాజిక ఉద్యమంలా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి..పచ్చని తోరణంలా తెలంగాణ వికసించేలా కృషి చేద్దామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొక్కలే మనిషికి జీవనాధారమని, అలాంటి మొక్కలను నాటి..రేపటి తరానికి భవిష్యత్తును అందించే క్రమంలో మంత్రి కొండా సురేఖ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. నేడు కాలుష్యం అధికమై ఓజోన్ పొర రంధ్రం పడడంతో తెలంగాణలో విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు ఒక యజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి..కాలుష్య నివారణకు కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు.

# దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం అవివేకం, దేవాలయ అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు

**- రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ.**

వేములవాడ,మే,29, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.అభివృద్ధి గురించి చర్చిస్తామని రాజన్న పరిరక్షణ సమితితో మాట్లాడడం, మరోవైపు దేవస్థానం ఈవో ద్వారా కెవిట్ నోటీస్ ఇవ్వడం ఏంటి.?దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం అవివేకం, దేవాలయం అభివృద్ధికి వ్యతిరేకం కాదు.ఇప్పటివరకు ఎలాంటి ప్లాన్ లేకుండానే ఆలయాన్ని మూసివేస్తామని అనడం సమంజసం కాదు.అభివృద్ధిని అడ్డుకుంటామని ముందుగానే కోర్టు ద్వారా కెవిట్ నోటీసు ఎలా ఇస్తారు. దేవాలయ అభివృద్ధి ఏ డిపార్ట్మెంట్ చేస్తుందో వెల్లడించాలి.ఫైనల్ ప్లాన్ ను ప్రజలకు తెలియజేయాలి.దేవాలయంలో జరిగిన అన్ని ధర్మశాలలకు ఏలాంటి పర్మిషన్ లేదు.అన్ని నిర్మాణాలపై కోర్టుకు వెళ్తాము.అభివృద్ధి లో భాగంగా దేవాలయం లోపలి ఎలాంటి దేవత విగ్రహాలను ముట్టుకున్న ఊరుకునేది లేదు.



# కీటకనాశిని వాలెక్సియో, శిలీంద్రనాశినిని మిబెల్యా ప్రారంభించిన:బీఏఎస్ఎఫ్ ఇండియా...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29 నిజామాబాద్ బిఏఎస్ఎఫ్ రెండు వినూత్న ఉత్పాదనలను మార్కెట్లోకి తీసుకొచ్చిందని గిరిధర్ రానువ, బిజినెస్ డైరెక్టర్, అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలెక్సియో మరియు మిబెల్యా, భారతీయ వరి రైతులకు మెరుగైన మరియు అత్యధిక నాణ్యమైన దిగుబడులు సాధించడానికి ఇవి సహాయపడతాయన్నారు. బిఏఎస్ఎఫ్ వారి వినూత్నమైన ఆధునిక కెమిస్ట్రీ అయిన వాలెక్సియా కీటకనాశనిని ప్రపంచంలోనే మొట్టమొదటగా భారతీయ వరి రైతులకు అందిస్తున్నారన్నారు. ప్రెక్సియో యాక్టివ్ తో శక్తివంతమైన కీటక నాశిని వరిలో దోమపోటును నియంత్రిస్తుందన్నారు. మిబెల్యా శిలీంద్రనాశిని భారతదేశంలో మొదటగా ప్రారంభించబడుతున్న రెవిసోల్ కెమిస్ట్రీ,ఇది తన యొక్క అనుకూలమైన రెగ్యులేటరి ప్రొఫైల్ మరియు సెలెక్టివిటిని తెగుళ్ళ నుంచి వరి పంటను రక్షిస్తుంది.వీటిని ప్రారంభించడం ద్వారా విశ్వ వ్యూహంలో భాగంగా వరి పంటపట్ల తనకు గల నిబద్ధతను బిఏఎస్ఎఫ్ చాటుకుంటోంది మరియు వరి రైతులకు సమగ్ర పరిష్కారాల పోర్టుఫోలియోను అందిస్తోందన్నారు. హైదరాబాద్,ఇండియా బిఏఎస్ఎఫ్ ఇండియా తన ఆధునిక గ్లోబల్ పంటరక్షణ పరిష్కారాల్లో రెండు రకాలు అయిన వాలెక్సియా కీటకనాశినిని మరియు మిబెల్యా శిలీంద్రనాశినిని ప్రారంభించింది. భారతదేశంలో అత్యంత ముఖ్య ఆహార పంట అయిన వరి పంటకు ఇవి సేవలందిస్తాయి.ఈ రెండు వినూత్న పరిష్కారాలను ప్రవేశపెట్టడం భారతదేశపు జాతీయ ఆహార భద్రత ఎజెండాకు సహాయపడుతుంది.వరి పంటకు తీవ్ర నష్టం కలిగించే కీటకాలైన దోమ పోటును అదుపుచేయడం మరియు పొడ,తెగులు లాంటి తెగుళ్ళను నియంత్రించడం ద్వారా వరి రైతులు తమ పంట దిగుబడులను పెంచుకోవడానికి ఈ పరిష్కారాలు సహాయపడతాయి.




# ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

సంగారెడ్డి మే 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...... తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపి టి ఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంగారెడ్డి లోని ఉపాధ్యాయ భవన్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సోమశేఖర్ టి పి టి ఎఫ్ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సంక్షేమమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారు. 1944లో ఏపీటీఎఫ్ గా ప్రారంభమైన యూనియన్ పార్టీ కాబట్టి లక్ష్యమని అన్నారు. 1983లో తెలంగాణకు విస్తరించి రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 లో టీపీటీఈఎఫ్ గా ఆవిర్భవించిందని తెలిపారు. సోమశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థులకు బోధన చేయడంలో ముందంజలో ఉంటున్నారని ఆయన తెలపడం జరిగినది. ఇదివరకు మన సంగారెడ్డి జిల్లా మొత్తం రెండవ స్థానంలో ఉందని పదవ తరగతి పరీక్షల రిజల్ట్ తర్వాత రెండో స్థానం అని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మరింత కష్టపడి జిల్లాకు మొదటి స్థానం తీసుకురావాలని ఆయన టీచర్స్ ఫెడరేషన్ వారికి తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడం ఎలా అని నేర్చుకొని విద్యార్థులకు బోధన చేయాలని ఆయన సూచించారు.




# ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**- జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 29రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రికా ద్వారా తెలియజేస్తూ త్వరలో చేపట్టబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు సముచిత స్థానం కల్పించాలని దివంగత గడ్డం వెంకటస్వామి కుమారుడు కాంగ్రెస్ పార్టీకి ఎంతో విధేయులుగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు ఈసారి మంత్రివర్గ విస్తీర్ణత లో మంత్రి పదవి ఇవ్వాలని ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ కోరుతున్నము వివేక్ కు మంత్రి పదవి ఇస్తే దళిత సామాజిక వర్గానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

# జర్నలిస్టు పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్‌లు



**- టిడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఇ.చంద్ర శేఖర్,మధు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 29 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ ప్రాంత వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్ర శేఖర్ వెల్లడించారు.ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ స్కాలర్షిప్ల కోసం జర్నలిస్టు ల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు ఆయన చెప్పారు.10 వ తరగతి, ఇంటర్, డిగ్రీ లో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.10 వ తరగతి, ఇంటర్,డిగ్రీ లో సాధించిన మార్కుల ఆధారంగా రూ.2500/ రూ 1000/ చొప్పున నగదు తో పాటు నోట్ పుస్తకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.జూన్1 నుండి 15 వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు.మరిన్ని వివరాలకు చంద్ర శేఖర్,9848822333,మధు,9963399533 కాల్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాణిక్యాలరావు, పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు..

# నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడమే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లక్ష్యం

**-సరియైన డాక్యుమెంట్ లేని 118 వాహనాలు,220 లీటర్ల మద్యం సీజ్**

**-అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 29:మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో గల ప్రకాశ్ నగర్ కాలనిలో తెల్లవారు జామున జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు 20 యస్.ఐలు మొత్తం కలిపి 280 మంది పోలీస్ సిబ్బంది,ఒక నార్కోటిక్ డాగ్ తో సోదాలు చేయగా,సరియైన పత్రాలు లేని 98 టు విల్లర్ వాహనాలు, 16 ఆటోలు,3 కార్లు,1 ఇసుక ట్రాక్టర్,220 లీటర్ల మద్యం సీజ్ చేసి ముగ్గురు రౌడీ షీటర్స్, ఇద్దరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి..కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఆద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు రక్షణ కల్పించుటకు జిల్లా పోలీసు యంత్రాంగం పని చేస్తుందని, కాలనిలో ఏలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని అన్నారు.ముఖ్యంగా నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యం అని వాటిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. గంజాయి సేవించిన కొంత మంది అనుమానితులకి టెస్టులు నిర్వహించడం జరిగిందని వీరిలో ఒక్కరికి కూడా పాజిటివ్ రాకపోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు సోమ నర్సయ్య, పి.యం.డి ప్రసాద్,మోతిరం,జనార్ధన్ గౌడ్



శ్రీను నాయక్,కరుణాకర్ ఎస్ఐలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ ఆలేరులో నిరసన




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక ) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం రోజున మండల ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్టూడియోలు మూసివేసి ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ పెళ్లిళ్లలో ఫోటోగ్రాఫర్లు తన వృత్తి రీత్యా తన పని తాను చేసుకుంటూ ఉండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు వచ్చి మద్యం సేవించి మొబైల్ లో ఫోటోలు తీయాలని వాగ్వివాదానికి దిగుతూ అనుచిత వాక్యాలు మాట్లాడుతూ దాడులు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి దాడులను అరికట్టి, దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురం నరసింహులు,ప్రధాన కార్యదర్శి కోల నరేష్,ఫోటోగ్రాఫర్లు ఇప్పకాయల ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్,ఆకుబత్తిని ప్రభాకర్, గుండు మధుసూదన్, సీసా రాజేష్, అశోక్, వెంగల్ దాసు శ్రీకాంత్,గంజి వెంకటేష్,చింతల ఉదయ్,వట్టపల్లి శివ,వినయ్,భరత్ కుమార్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్లను జేసీబీతో తొలగించిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29(తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన బోయిని అనిల్ కుమార్, బోయిని శ్రీకాంత్ అనే వ్యక్తులు జేసీబీ సహాయంతో తాటివనం చెట్లను తొలగించారని, ఈ దుండగులపై సంబంధిత శాఖ అధికారులు క్రిమినల్ కేసులో నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన తన చరవాణితో విలేకరులతో మాట్లాడారు. గురువారం రోజున కొర్కిశాల గ్రామానికి చెందిన పై వ్యక్తులు తమ భూమి ఒడ్డుకు..అసైన్మెంట్ భూమిలో ఉన్న తాటివనం చెట్లను జేసీబీతో తొలగించి గౌడ కులస్తుల ఉపాధిని దెబ్బ తీశారని, గీతా వృత్తినే నమ్ముకుని జీవనాధారం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల ఉపాధిపై దెబ్బతీసిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన అధికారులను కోరారు.

**దరఖాస్తు ఇవ్వండి..**

**-ఇంక్వైర్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**-ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్**

కాగా తాటి వనం చెట్లను నరికిన విషయాన్ని జై గౌడ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ వేముల శ్రీనివాస్ తో ఫోన్ ద్వారా విషయం తెలుపగా..దరఖాస్తు



ఇవ్వండి..ఎంక్వైరీ చేసి తాటి వనం చెట్లను నరికిన బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**-తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి వివరణ**

అసైన్డ్ భూమిలో ఉన్న తాటి వనం చెట్లను జేసీబీతో తొలగించిన విషయాన్ని మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా..విచారణ చేపడతామని తెలిపారు.

# గంభీరావుపేటలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 29 రాజేంద్ర సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో వరి పంటతో పాటు 14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు గాను బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ పాలాభిషేకంలో బిజెపి నాయకులతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం మండల అధ్యక్షులు కోడే రమేష్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మాట్లాడుతూ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో దేశ రక్షణతో పాటు రైతు సంక్షేమమే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం కనీసం మద్దతు ధర పెంచుతున్నది కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు పాలించి రైతులను పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2014 కంటే ముందు వరికి మద్దతు ధర 1350 రూపాయలు ఉండగా 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం 1039 రూపాయలు పెంచి ప్రస్తుతం ధర 2389 రూపాయలను చేసింది రైతులకు మద్దతు పెంచినందుకు గాను ప్రధాని మోడీకి గంభీరావుపేట రైతుల పక్షాన మండల అధ్యక్షులు కోడె రమేష్ మాజీ అధ్యక్షులు గంట అశోక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



లక్ష్మీపురం రాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ,గుర్రపు నాగరాజ్ గౌడ్,శ్రీనివాస్, నర్సింలు, వర్షా గౌడ్,ఎల్లెందర్, విగ్నేష్, దేవేందర్ యాదవ్, స్వామి, రాజు రెడ్డి, నారాయణ, శంకర్, ప్రశాంత్, రాజు పుల్యా నాయక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి



**-ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్...**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29:రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేల ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ పిలుపునిచ్చారు. నగరంలోని 25వ డివిజన్ గోన రెడ్డి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన 6,7,8,22,23,24,25,26,28,45,50 డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.నగరంలో గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ఈ 18 నెలల్లో జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవులను పార్టీ కొరకు కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ డివిజన్లో ఎన్ని ఓట్లు వచ్చాయో దాని ప్రకారమే పార్టీలో పదవులు ఉంటాయన్నారు.పార్టీ బలహీనంగా ఉందని నేతలు ఎవరు చెప్పవద్దని నేతల తీరు వల్లే పార్టీ బలహీన పడిందని అనుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హూందాన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు....

సంగారెడ్డి మే 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం లో డీఈఓ గారిని కలవడానికి వెళ్లినటువంటి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన లేనందున, ఏడి శంకర్ సార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని. ప్రతి ఒక పాఠశాలలో బాత్రూంలు , టాయిలెట్ రూమ్ లు వంట గదులు, మంచిగా ఉండేలా చూసుకోవాలని ఆయన డిమాండ్ లో రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. ఇలాంటి అప్పుడు ఇక ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి కానీ ఆ యొక్క పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచడంతోపాటు, యూనిఫామ్, పాఠ్యాంశ పుస్తకాలు మరియు తదితర వ్యాపార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, కోరడం జరిగినది. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలపడం జరిగినది. ప్రతి ఒక ప్రైవేటు కళాశాల గాని స్కూలుసు గాని ఫీజులు పెంచడంతో బీద ప్రజలు ఎలా కడతారని ఆయన ప్రశ్నించారు. ఉన్నతమైన విద్యాధికారులు అలాగే జిల్లా కలెక్టర్లు అందరూ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు ఫీజులు పెంచుకుంటూ పోతే డ్రెస్ కోడని పాటి పుస్తకాలని పెద్ద ఎత్తున పెంచడం జరిగినది ఈ బాగోతం ఏదో స్కూల్ గా మరి ఉన్నటువంటి పెద్ద సార్లు కానీ అర్థం



కాకుండా ఉన్నదని జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్. ఉపాధ్యక్షులు కొత్తగొల్ల మల్లేష్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతురాజు పవన్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, జిల్లా కార్యదర్శులు జోగోల రాజు, మన్నేసాగర్. మాజీ సర్పంచ్ సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ఎస్సార్ ప్రమోద్, ఉదయ్. కార్యదర్శులు నవ కాంత్, శ్రీకాంత్, సదానందం, విద్యాసాగర్, సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత, ముందంజ









**- బోనస్ చెల్లింపుల్లోనూ పెద్దపల్లి టాప్.**
**- మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలి.**
**- పత్తిపాక రిజర్వాయర్ తో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి,(ప్రతినిధి మే 29 తెలంగాణ పత్రిక )కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు %ఌ% రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్ ఉత్తమ్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలోరాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నంప్రభాకర్ సహచర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు పలు జిల్లాల కలెక్టర్లతోకలిసి స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుపాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్ గా చెల్లించగా, అందులో 114 కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే, 59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు. ఇట్టి చెల్లింపులు రాష్ట్రములోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 నుండి 15 కిలోల చొప్పున కటింగులు పెట్టి రైతులను నిలువునా దోచుకున్నారని చెప్పారు. గతంలో కొందరు మిల్లర్లు సిఎంఆర్ పెట్టకుండా ఎగవేసిన బకాయిలను సైతం రాష్ట్ర ప్రభుత్వం రాబట్టి ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు ఆందోళన చెందుతున్నారని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రి గారిని కోరారు. అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు. ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు మరియు కలెక్టర్లు పలు శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంపై ఆ ప్రచారం నమ్మొద్దు

**- ఈవో వినోద్ కుమార్.**


వేములవాడ, మే,29, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ గురువారం మీడియాకి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరుతున్నారు. వేములవాడ రాజన్న ఆలయం గురించి ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని



భక్తులు విశ్వసించాలని,ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దన్నారు.

## మంచినీటి ట్యాంకు నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 29 ( తెలంగాణ పత్రిక ) ఓదెల మండల కేంద్రంలోని ప్రజలకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని విస్తృత పరిచేందుకుగాను అదనంగా ఓ.హెచ్.ఎస్.ఆర్ మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేయించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో నీటి సమస్య గురించి



ప్రజలు ఎమ్మెల్యే విజయరమణ రావు దృష్టికి తేగానే అవసరమైన చర్యల కోసం జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని ఈ మేరకు కలెక్టర్ తమ నిధుల నుండి తక్షణమే రూ.90 లక్షల రూపాయలు ట్యాంక్ నిర్మాణానికి మంజూరు ఇస్తూ గురువారం ఉత్తర్వులు ఇచ్చినట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు వివరించారు. వెంటనే పనులు చేపట్టేందుకు మిషన్ భగీరథ ఈ.ఈ కి కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని వివరించారు.

## శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శించుకున్న కార్పొరేటర్ ముద్దం

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 29 తెలంగాణ పత్రిక : ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ వెంట బోయిన్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్,పంతులు మోహన్ శర్మ,మన్నే వెంకటేష్ యాదవ్,బస్వాపురం శ్రీకాంత్ యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు..

## భీమారం మండల కేంద్రంలో చైతన్య కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

భీమారం తెలంగాణపత్రిక మే29జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రం లో చైతన్య కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతీయేడు వేసంగి పంటలు కోయగానే కొత్త ధన్యంతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆచారంగా వస్తుంది అని సంఘ సభ్యులు చెబుతున్నారు. పోచమ్మలను కొలిస్తే పాడి పంటలు చల్లగా ఉంటాయని మా ప్రగాఢ విశ్వాసం అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కాపు సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## యోగా తోనే శారీరక, మానసిక ఆరోగ్యం...

డాక్టర్ రత్నం... తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని యోగా తోనే శారీరక, మానసిక ఆరోగ్యంఅని ఆయుర్వేదిక్ డాక్టర్ రత్నం తెలిపారు. పిట్లం మండలంలోని చిల్లర్గి ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో యోగ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు కార్తీక్ సౌజన్య



వసంతరావు హరీష్ పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్ మంజూరు కావడం హర్షం వ్యక్తం చేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట, మే 29 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లోని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చిత్రపటానికి పాలభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. వర్ధన్నపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో మా శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నాయకత్వంలో ఇంత పెద్ద స్కూలు 200 కోట్ల రూపాయలతో మంజూరు కావడం చాలా ఆనందంగా ఉందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మా నాయకుడు నాగరాజు సారథ్యంలో విద్య, వైద్యం,పేద వర్గాలు అందించే దిశగా మా నాయకుడు పనిచేస్తున్నాడని శ్రీనివాస్ నాకు తెలిపారు. గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల పిల్లలను ఏమాత్రం పట్టించుకోలేదని టిఆర్ఎస్ హయంలో కేజీ టు పీజీ విద్యను నాయకులు వాగ్దానాలకే పరిమితమైనది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన మాట నిలుపుకున్న దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు వెళ్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా తీరుస్తామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,వర్గాలకు అందించే విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ భారత దేశంలో, రాష్ట్రంలో ఇచ్చిన మాట నిలుపుకునే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ



రేవంత్ రెడ్డి సర్కారేనని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరసయ్య, సీనియర్ నాయకులు సునీల్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, బోట్ల కనకరాజు, ఇతర గ్రామపటి అధ్యక్షులు గొడుగు రమేష్,మంగ్యా నాయక్, వెంకన్న, పంతు నాయక్, నరెడ్ల సమ్మయ్య, చీదురు మల్లేష్, సిరుకొండ వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఇతర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాలభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,29,(తెలంగాణ పత్రిక)జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో జరిగిన పలువురి ఆత్మీయ కుటుంబ సభ్యుల శుభకార్యాలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో జరిగిన కండెల లక్ష్మణ్ కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు. రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామంలో పసుల సంపత్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. పరకాల పట్టణంలోని (డి పి అర్) గార్డెన్స్ లో శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోగిల అంకుస్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో



ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ దవాఖానకి వెళ్తే కాటికి చేరినట్లే..





సదాశివపేట,మే 29, (తెలంగాణ పత్రిక)సదాశివపేట పట్టణంలో ఎస్ ఎన్ ఆస్పత్రిలో డాక్టర్ నిర్లక్ష్యంతో మహిళా మృతిప్రాణాలు కపాడుతారని వస్తే కాటికి పంపించారు, వివాహిత ప్రాణాలు హరించిన నిర్లక్ష్యం, సదాశివపేట పట్టణంలో ఎస్ఎన్ ఆసుపత్రిలో మహిళా మృతి చెందిన ఘటన గురువారం ఉదయం జరిగింది,వివరాలలోకి వెళితే,మునిపల్లి మండలం ఖమ్మపల్లి గ్రామానికి చెందిన నాయికోటి జగదీశ్వర్ భార్య అన్నపూర్ణ(45) గృహిణి కిడ్నీ నొప్పి సమస్యతో ఈ నెల 22న ఆసుపత్రిలో చేరగా 6రోజుల పాటు ఐసీయూ లో ఉంచి చికిత్స చేశారు,బుధవారం నాడు జనరల్ వార్డు కి తరలించారు,బుధవారం రాత్రి అన్నపూర్ణ అస్వస్థతకు గురవ్వగా డ్యూటీ డాక్టర్ లేకపోవటంతో నర్సు చికిత్సా చేసింది,మర్నాడు ఉదయం 6 గంటల సమయంలో మృతి చెందాగా ఆసుపత్రి సిబ్బంది బంధువులకు సరైనా సమాధానం ఇవ్వకపోగా దురుసుగా ప్రవర్తించారని అన్నపూర్ణ బంధువులు అన్నారు, ఇలాంటి నిర్లక్ష్యపు ఆసుపత్రి పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బంధువులు కోరారు.

## రాష్ట్ర డిజిపి ని కలిసిన నిజామాబాద్ పోలీస్ కమీషనర్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29 కామారెడ్డి జిల్లాలోని పోలీస్ కార్యాలయాన్ని గురువారం డీజీపీ డా.జితేందర్ ఐపీఎస్ సందర్శించిన సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఐపిఎస్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉత్తర్ ప్రదేశ్ లో విద్యుత్ ప్రయివేటీకరణ ను నిరసిస్తూ బీటీపీఎస్ విద్యుత్ ఉద్యోగుల మెరుపు ధర్నా.



పినపాక, మే 29(తెలంగాణ పత్రిక)దేశంలో అత్యంత పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ లో విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ బి టి పి ఎస్ విద్యుత్ ఉద్యోగులు కార్మికులు నిరసన తెలియజేస్తూ మెరుపు ధర్నాకు దిగారు. గురువారం బీటీపీఎస్ సర్వీస్ భవన సముదాయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కు దిగారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు రవి ప్రసాద్ , విద్యుత్ కార్మిక సంఘం నాయకులు వీ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ప్రైవేటీకరణ ను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దేశవ్యాప్తం గా అన్ని విద్యుత్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ రాంచదర్, వీ అనిల్ కుమార్, ఏ వెంకట్రాం, బి కృష్ణ, సిద్దెల హుస్సేన్, సీఐటీయూ నాయకులు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు భారంగా ప్రైవేట్ విద్య

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29(తెలంగాణ పత్రిక): సామాన్య జనాలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మరో పక్షం రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఇప్పటినుంచే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావిడి చేస్తున్నాయి. ఓవైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా..ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే వీలైనంత ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలనే లక్ష్యంతో ప్రైవేట్ యజమాన్యాలు ఉన్నాయి. గురుకుల సీటు గ్యారంటీ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మబల్కుతూ అడ్మిషన్ పొందుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుంటూ..వారి రక్త మాంసాలను తినే రాక్షసుల్లగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని, ఐదవ తరగతిలో గురుకుల సీటు వస్తే ఆ విద్యార్థి తల్లిదండ్రులు లక్షల్లో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు మొక్కుబడి చెల్లించాల్సిందే..ఇక ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజు, అలాగే పాఠశాలలో స్కూల్ షూస్, సాక్షులు, టై, బెల్టు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ మొదలుకొని ప్రతి ఒక్కటి ఆ పాఠశాలల్లోనే తీసుకోవాలనే నిబంధనతో విద్యార్థుల తల్లిదండ్రులు విపరీతంగా నష్టపోతున్నారని, ముఖ్యంగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయాలనే ప్రభుత్వ నిబంధనలను సైతం పక్కకు పెట్టి, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతూ..కనీసం మూత్రశాలలు, మరుగుదొడ్లు లేని సంఘటనలు మొగుళ్లపల్లి మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆర్.టి.ఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ స్కూళ్లో వ్యానులు ఫిట్నెస్ కలిగి ఉండాలని, డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కలిగి ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటినన్నింటిని తుంగలో తొక్కి..తుక్కు పట్టిన వ్యాన్లలో విద్యార్థులను స్కూలుకు తీసుకెళు తున్న వైనం మొగుళ్లపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో చోటు చేసుకుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించినప్పుడే తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలలో బుక్ సెంటర్లను మరిపించే విధంగా వ్యవహరిస్తున్న పాఠశాలల లైసెన్సులను రద్దు చేయాలని, పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే వరకు ఒక ఫీజు..అడ్మిషన్ పొందిన తర్వాత మరో ఫీజు నిబంధనతో లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్న పాఠశాలల యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# అసభ్యకరమైన వీడియోలు ఫోటోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవు

**- ఇలాంటి చర్యలను తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం ద్వారా ప్రత్యేక దృష్టి.**

**- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 29 :–ఆదిలాబాద్ జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై సిరికొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు,అరెస్ట్ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేయబడుతుంది.ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ ఒక ప్రకటన విడుదల చేస్తే, ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం మరియు ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారుఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై సిరికొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. పోర్న్ వీడియోలు చూడటం, వాటిని తయారు చేయడం, పంపిణీ చేయడం, ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తి చేయడమే కాకుండా, మహిళలు పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయి. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుంది మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుంది.జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా నిందితులను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సిరికొండ పోలీస్ స్టేషన్ నందు ఒక వ్యక్తి పెందుర్ ఆత్మకర్ ఎస్/ఓ పెందూర్ శంకరును అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియా నందు అప్లోడ్ చేసిన కారణంగా అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి మరియు ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా




ఉండాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# శ్రీ శ్రీ దుర్గాభవాని మాత దేవాలయ ప్రతిష్ట మహోత్సవం

**- సాయి నగర్ కాలనీ సంగారెడ్డి.**

సంగారెడ్డి మే 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి పట్టణంలోని సాయి నగర్ కాలనీలో శ్రీ శ్రీ దుర్గా భవాని మాత దేవాలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులు అందరు కలిసి మంగళవారం నుండి 29 5 2025 గురువారం వరకు శ్రీ కులకర్ణి కిషన్ రావు గారి నిర్వహణలో వేద బ్రాహ్మణ బృందం వారిచే విగ్రహ ప్రతిష్ట పై కార్యక్రమం చేయడం జరిగినది. అలాగే జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మురళీధర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేకమైన కార్యక్రమాలు చేయడం జరిగినది. ఘనపూజ పూజ పుణ్యాహవాచనం వాసు ఆరాధన, ఇలాంటి వాటితో వాస్తు క్షేత్ర యోగిని పంచాంగ పంచామృత జలాధి వాస్తవములు. కలిగినటువంటి వేద పండితులచే దుర్గ మాతను ప్రతిష్ట జరిగినది. దుర్గ మాత దాత అయినటువంటి మహేష్ కుమార్ కు కాలనీవాసులందరూ ధన్యవాదాలు తెలిపారు. సాయి నగర్ కాలనీలో దుర్గ మాతను ప్రతిష్టించడం పెద్ద కార్యక్రమం కాబట్టి అంతా ఆయనే పెట్టుబడి పెట్టి ఆయన చేతుల మీదుగా దుర్గామాతను నిలబెట్టారని కాలనీవాసులు ఆయనను వేడుకొన్నారు. అలాగే 29 5 2025 గురువారం నాడు. 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు



పుణ్యం వాహనం గుర్తురత్న దాతు బీజ వ్యాసములు చేయడం జరిగినది. అలాగే వ్యాపారవేత్త కాంట్రాక్టు అయినటువంటి, సాయి నగర్ కాలనీకి చెందిన, తుంకి నారాయణరెడ్డి లావణ్య దంపతుల మీదుగా, ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. కాలనీవాసులు అందరూ తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని దుర్గామాతను ప్రత్యేక అలంకరణతో కాలనీవాసులందరూ చూసి మంచి ఆలోచన పెద్దవారు చేసినటువంటి దుర్గామాతకు అందరము ధన్యులమని వారు కోరారు.



సాయి నగర్ కాలనీలో నాలుగు దేవాలయాలు ఒకే దగ్గర ఉండడం విశేషమని కాలనీవాసులందరూ తెలపడం జరిగినది. హనుమాన్ మందిర్, మరియు శివాలయం, పోచమ్మ గుడి, మరియు దుర్గ భవాని మాత దేవాలయం. స్థాపించడం అనేది గర్వంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. వీటన్నిటికీ ముందుకు వచ్చి ప్రజలతో మాట్లాడి నాయకుడిగా ఉండి మురళీధర్ గారికి అందరూ ప్రత్యేక వందనాలు తెలిపారు.

# నకిలి విత్తనాలు, ఎరువులపై చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 29 (తెలంగాణ పత్రిక):జిల్లాలో నకిలి విత్తనాలు, ఎరువుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఋతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు పొలాల సాగుపై దృష్టి మర్లడంతో, రైతుల దృష్టిని మరల్చి ఎక్కువ దిగుబడి ఆశను చూపుతూ దళారులు, వ్యాపారులు నకిలి విత్తనాలను రైతులకు అట్టగట్టే ప్రయత్నం చేస్తారని, ఆ విధంగా జరగకుండ జిల్లాలో టాస్కోర్స్ కమిటి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి టాస్కోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు ఆకస్మిక తనిఖీలను సైతం నిర్వహించాలని ఆదేశించారు. గతంలో జరిగిన సంఘటనలను గుర్తించి తిరిగి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మండల స్థాయిలో డీలర్లతో సమావేశాలు నిర్వహించాలని, లైసెన్సుడు డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసేలా రైతువేదికలలో రైతులకు అవగాహనను కల్పించాలని సూచించారు. జిల్లాలోకి బయటి నుండి విత్తనాలు, ఎరువులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఎడిఏలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ముందు విడ్డూరపు నాటకం...

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తరపున ప్రస్తావనగా మళ్లీ దాని పరిశీలనకే పంపడం ద్వారా ఢిల్లీలో ఒక చవకబారు ప్రహసనం ఆవిష్కృతమవుతున్నది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయిస్తూ అదివరలో ఇచ్చిన తీర్పుపై వివరణ కోరుతూ ఈ ప్రస్తావన పంపడం మహా విడ్డూరపు నాటకం తప్ప మరొకటి కాదు. కోర్టు మొదట ఇచ్చింది%ఔ%నిరంకుశ ఏకపక్ష ఉత్తర్వు ఏమీ కాదు. అనేక తీర్పుల ద్వారా రూపొందిన సుస్థాపితమైన న్యాయసూత్రాల మార్గంలో వున్నదే.తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యవహరించిన తీరుపై అదివరలో సుప్రీం ఇచ్చిన ఆదేశాలపై 14 ప్రశ్నలు లేవనెత్తుతూ 143(1) అధికరణం కింద రాష్ట్రపతి ఈ ప్రస్తావన పంపించారు. శాసనసభ ఆమోదించిన 14 బిల్లులకు అంగీకార ముద్ర వేయకుండా గవర్నర్ అంతులేని జాప్యం చేయడంపై తమిళనాడు ప్రభుత్వమే కోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగ నిర్మాతలూ వచ్చిన బిల్లులపై 'సాధ్యమైనంత తొందరగా' సంతకం చేయాలని గౌరవప్రదంగా పేర్కొన్నారు. కావాలనే కాల వ్యవధి అన్న పదం వాడకుండా సాధ్యమైనంత తొందరగా అన్న ఈ పదం వాడారుగానీ దాని అర్థం ఎడతెగని జాప్యం చేయవచ్చని కాదు. మరికొన్ని ఇతర రాజ్యాంగాల వలెగాక మన రాజ్యాంగం ప్రకారం కోర్టు అభిప్రాయాన్ని కోరే నిబంధన స్పష్టంగానే పేర్కొనబడింది. రాష్ట్రపతి మాత్రమే కాదు. ఒక పౌరుడు కూడా కోర్టు అభిప్రాయం అడగవచ్చును. రాష్ట్రపతి అడిగినంత మాత్రాన కోర్టు అధికార పూర్వకంగా లోబడి వుండాలనేమీ లేదు.చాలా లెక్కలతోనేవాస్తవాలు ఇలా వున్నప్పుడు కేంద్రం ఈ రాజకీయ సన్నివేశాన్ని సృష్టించడం చాలా తీవ్రమైన లెక్కలతోనే జరిగిందని భావించాల్సి వస్తుంది. బిజెపి యేతర ప్రభుత్వాలు తమ శాసనాధికారాన్ని ఉపయోగించడం మోడీ ప్రభుత్వానికి ఇష్టం లేదు. కనుకే సుప్రీంకోర్టు ఉత్తర్వుపై దానికి మినహాయింపులు వుండటమే కాదు. అసలు ఏ మాత్రం మింగుడు పడలేదేమోనని భావించవలసి వస్తుంది.తమిళనాడు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక ఎలాంటి హడావుడి లేదు సరికదా గవర్నర్ నిగూఢమైన నిశ్శబ్దం పాటిస్తున్నారు. కానీ జగడాలమారి ఉపరాష్ట్రపతి మాత్రం రాజకీయ తగాదాకు తెరతీశారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంటుగా మారిపోయిందని ఆయన నోరు పారేసుకున్నారు. మరోవైపు చూస్తే గవర్నర్ రవి అసలేమీ జరగనట్టే ప్రవర్తిస్తున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు ఆయనకు విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా వుండే హక్కు లేకుండా పోయినప్పటికీ ఆయన మాత్రం అందమైన పర్వత విడిదిలో వైస్ ఛాన్సలర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఆ రెండు మార్గాలు వదలి%%మామూలుగా ఏదైనా తీర్పుపై అసంతృప్తి ఏర్పడినట్టయితే సమీక్షించాల్సిందిగా కోరుతూ పిటిషన్ దాఖలు చేయొచ్చు. ఎందుకంటే సుప్రీంకోర్టు నిర్ణయానికి అతీతంగా మరే అప్పీళ్లు వుండవు. అరుదైన సందర్భాల్లో ఉపశమనం కలిగించమని కోరుతూ క్యూరేటివ్ పిటిషన్ వేయొచ్చు. మరో మార్గం ఏమంటే ఆ తీర్పు ప్రభావం తోసిపుచ్చేలా పార్లమెంటులో మరో చట్టం చేయవచ్చును. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం సెర్చి కమిటీ ఎలా వుండాలన్న అంశంలో ప్రభుత్వం చేసిందదే. కానీ ఈ సందర్భంలో ప్రభుత్వం అలాంటి అవకాశాలు వేటినీ ఉపయోగించుకోలేదు. ఇలాంటి అంశాల్లో సంప్రదింపులు జరపాల్సిన అటార్నీ జనరల్‌తోనూ మాట్లాడలేదు.ఒరిగేదేంటి?గందరగోళం లేకుండా ఒక విషయం స్పష్టం చేయాలి. 74వ అధికరణానికి 42వ రాజ్యాంగ సవరణ చేసిన తర్వాత రాష్ట్రపతి కేంద్ర క్యాబినెట్ సలహా ప్రకారం నడుచుకోవడం అనివార్యమే. కనుక ప్రస్తుతం రాష్ట్రపతి పంపిన ప్రస్తావన రాజకీయ సంకేతం తప్ప మరొకటి కాదు. సాధ్యమైనంత తొందరగా అన్న పద ప్రయోగం కాల వ్యవధిని సూచిస్తుందని సుప్రీంకోర్టు చెప్పిన వ్యాఖ్యానంతో తాను అంగీకరించడం లేదనే సందేశం ప్రభుత్వం పంపదల్చుకుంది. ఈ తిరస్కారం సువ్యవస్థితమైన న్యాయ సూత్రాలకు విరుద్ధం. 1974లో షంషేర్ సింగ్ కేసులో గవర్నర్లు ఎన్నికైన రాష్ట్ర మంత్రివర్గ సూచనల మేరకే పనిచేయాలని స్పష్టం చేయబడింది. బ్రిటన్ లేదా అమెరికా అధ్యక్షుల వలె వారు ఇష్టానుసారం వ్యవహరించలేరని చెప్పింది.అసలు దాడిఈ విధంగా మనం చాలా విడ్డూరమైన రాజకీయ నాటకంలో చిక్కుకు పోయాం. సుప్రీంకోర్టు రాష్ట్రపతి ప్రశ్నలపై స్పందించి తీరాల్సిన అవసరం లేదు. ఒక వేళ స్పందించినా ఆ అభిప్రాయాలకే కట్టుబడి వుండనవసరం లేదు. మోడీ ప్రభుత్వం చాలా గొప్ప విషయంలా చేసిన ఈ తతంగం ఎందుకో మరీ ముఖ్యంగా అది ఇప్పుడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో దాని బండారమేమిటో ఇట్టే తెలిసిపోతుంది. అయితే ఇది కేవలం రాజకీయ నాటకం మాత్రమే అనుకోవడం అమాయకత్వమే. ప్రభుత్వం హిందూత్వ భావజాల పరంగా నడుస్తున్నది.

## మండలానికి 391 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

# ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...

### పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...



**మల్యాల,29 మే,తెలంగాణ పత్రిక:**
అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం మండలానికి చెందిన 391 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను ఆయన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రతి అర్హుడు నివాసం కలిగి ఉండేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. పైలెట్ ప్రాజెక్టుగా సర్వపూర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాస్ మిషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పొందుతారని అన్నారు. సర్వపూర్ అంబేద్కర్ సంఘానికి బోరుకావాలని కోరగా తక్షణమే స్పందించి రెండు రోజుల్లో అంబేద్కర్ సంఘానికి బోర్ వేయించడంతో సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో



స్వాతి,హౌసింగ్ శాఖ ఇంజినీర్లు, ఆర్డీవో, ఆర్ఐ తిరుపతి, నాయకులు బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్, ముత్యం శంకర్, దారం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దొంగ ఆనంద రెడ్డి, మ్యాక లక్ష్మణ్, రామలింగారెడ్డి, చంద్రశేఖర్, శనిగారపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, బివి రమణ పటేల్, బండి రవి, ముద్దం శ్రీనివాస్, రామాంజనేయులు, కోరేపు వెంకటేష్, కంటే అరుణ్, మర్రి లక్ష్మణ్, ఎండి ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్ట్ వద్ద

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 29:**
మాడుగులపల్లి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.రానున్న బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ ల ఏర్పాటు.పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలనీ సిబ్బందినీ ఆదేశించిన జిల్లా ఎస్పీ.విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రతి వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచన.. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు.ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు మరియు వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ లేదా



మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఏపి బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

### మరోమారు రెండు రాష్ట్రాల మధ్య పెరగనున్న వైరం..!

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనేవివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణానదీ జలాల విషయంలో కూడారాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడాహైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు,వాటి అనుమతుల విషయంలో పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# డేటింగ్‌కు వెళ్తే క్యాష్ ప్రైజ్..?

### ఉద్యోగులకు టెక్ కంపెనీ బంపరాఫర్ చైనా కంపెనీ ఆఫర్



న్యూఢిల్లీ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒంటరి ఉద్యోగులు ఇటు వ్యక్తిగత జీవితాన్ని, అటు వృత్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోలేక నానా తిప్పలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా జీవితంలో ఆనందాన్ని అనుభవించలేకపోతున్నారు. ప్రపంచం అంతటా ఈ సమస్య ఉన్నట్టే చైనాలో కూడా ఉంది. విజయమే లక్ష్యంగా పనిచేస్తున్న ఉద్యోగులు వ్యక్తిగత జీవితాన్ని విస్మరిస్తుండటంతో చైనాకంపెనీ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. ఒంటరి ఉద్యోగులు డేటింగ్‌కు వెళ్తే నగదు ప్రోత్సహకాలు అందిస్తామని ప్రకటించింది. షెంజెన్‌కు చెందిన 'ఇన్‌స్టా360' అనే టెక్ కంపెనీ ఈ బంపరాఫర్ ప్రకటించింది.
పార్ట్‌నర్‌ను పరిచయం చేస్తూ కంపెనీ డేటింగ్ ప్లాట్‌ఫాంపై పోస్టు పెడితే 66 యువాన్లు (దాదాపు రూ. 770) ఇస్తామని ప్రకటించింది. అంతేకాదు, ఆబంధం విజయవంతంగా మూడు నెలలపాటు కొనసాగితే ఆ జంటతోపాటు వారిని కలిపిన వారికి 1,000 యువాన్లు (దాదాపు రూ. 11,650) ఇస్తామని తెలిపింది.
ఉద్యోగుల జీవితాల్లో సంతోషం నింపడంతోపాటు మనది అనే భావన పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు కంపెనీ తెలిపింది. ఈ ప్రోత్సాహకం ప్రారంభించిన తర్వాతి నుంచి ఇప్పటి వరకు 500 పోస్టులు వచ్చినట్టు పేర్కొంది. ఇందుకు గాను 10వేల యువాన్ల (దాదాపు రూ. 1.16 లక్షలు) ప్రోత్సాహకాలు అందించినట్టు వివరించింది. కంపెనీ ప్రకటించిన ఈ సరికొత్త ప్రోత్సాహకాలపై ఓ ఉద్యోగి మాట్లాడుతూ తన విషయంలో తన తల్లి కంటే కంపెనీయే ఆసక్తిగా ఉందని చమత్కరించాడు.

# కౌశిక్ రెడ్డిని అలా వదిలేశారేంటీ..?

కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులు తెస్తున్నారు. హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గం నుంచి తొలి సారి ఎన్నికయిన పాడి కౌశిక్ రెడ్డిఆది నుంచి తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు.వివాదాస్పద కామెంట్స్ చేయడమే కాకుండా దూకుడుగా వ్యవహరిస్తుండటం పార్టీకి ఒకరకంగా మైనస్ అనే చెప్పాలి. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చారు. ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. మొన్నటి ఎన్నికల ప్రచారంలోనే పాడి కౌశిక్ రెడ్డి సంచలనం సృష్టించారు. తనను గెలిపించకుంటే కుటుంబ సభ్యులతో కలసి ఆత్మహత్యలు చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను ఎన్నికల సమయంలో బెదిరించారనే చెప్పాలి చివరకు ఎట్టకేలకు గెలిచినా బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఆయన ఉత్త ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. అయితే గెలిచిన తర్వాత పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీమారినా పాడి కౌశిక్ రెడ్డి మాత్రం కారు పార్టీలోనే ప్రయాణిస్తున్నారు. అందరు ఎమ్మెల్యేల తీరు ఒకలా ఉంటే.. పాడి కౌశిక్ రెడ్డి తీరు మరొలా ఉంది. ఆయన ఎక్కడకు వెళ్లినా సమస్యే అవుతుంది. అసెంబ్లీ సమావేశాల్లోనూ పార్టీ తరుపున రెచ్చిపోవడం, స్పీకర్ తో చివాట్లు తినడం మామూలయిపోయింది. ఇక పార్టీ మారిన ఎమ్మెల్యేలపైపాడికౌశిక్ రెడ్డి చేసే వ్యాఖ్యలు వారిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్నాయి. దీంతో వివాదం తీవ్రమై చివరకు కాంట్రవర్సీకి దారితీస్తుందనే చెప్పాలి. అనేక సార్లు వివాదాలకు కారణమైన పాడి కౌశిక్ రెడ్డిని మాత్రం కారు పార్టీ కంట్రోల్ చేయలేకపోతుందంటున్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కసారి గెలిస్తేనే ఇంత ఫైర్ చూపిస్తుంటే.. ఇక మరోసారి గెలిస్తే ఎలా ఉంటుందోనని ప్రజాప్రతినిధులు సయితం ముక్కున వేలేసుకుంటున్నారు. సొంత పార్టీ నేతలు కూడా పాడి కౌశిక్ రెడ్డి యాటిట్యూడ్ ను తప్పుపడుతున్నారు. కేవలం కేసీఆర్, కేటీఆర్ ల వద్ద మన్ననలను పొందేందుకే అలా వ్యవహరిస్తుందన్నకామెంట్స్ వినపడుతున్నాయి. కరీంనగర్ లోనూ హుజూరాబాద్ ఎమ్మెల్యే సంజయ్‌పై ఆయన దూకుడుతో వ్యవహరి ంచిన తీరుపై రాజకీయ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# వడ్డీరేట్లు తగ్గితేనే వృద్ధి..!



ముంబై, : వచ్చే నెలలో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటును పావు శాతమైనా (25బేసిస్ పాయింట్లు) తగ్గించాల్సిన అవసరం ఉన్నదని డ్యూషే బ్యాంక్ విశ్లేషకులు చెప్తున్నారు. వడ్డీరేట్ల కోతల్ని ఆలస్యం చేసినకొద్దీ దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమేనని వారు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ఇప్పటికైనా రెపోరేటును తగ్గించకపోతే మున్ముందు జీడీపీ వృద్ధిరేటును మరింతగా త్యాగం చేసినట్టవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం. 'రాబోయే ఫిబ్రవరి, ఏప్రిల్ ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును 0.25 శాతం చొప్పునఆర్బీఐ తగ్గిస్తుందని మేము భావిస్తున్నాం. ఈ ఏడాది ప్రథ మార్థం రెపోరేటు 6శాతానికి దిగొస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. వడ్డీరేట్ల కోతలు ప్రభావం చూపాలంటే భారత్‌లో 9 నెలలు పడుతుందని, ఫిబ్రవరి సమీక్షలో కోతలకు శ్రీకారం చుడితే ఆర్బీఐ సరైన నిర్ణయం తీసుకున్నట్టవుతుందని పేర్కొన్నారు.
**దాదాపు రెండేండ్లుగా..:** 'గత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలో వరుసగా గడిచిన 11ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉన్నాయి. దీంతో దేశ జీడీపీ వృద్ధిరేటు చాలాచాలా క్షీణించిం ది. దీంతో ఇప్పుడు కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నాయకత్వంలో ఫిబ్రవరిలో జరిగే తొలి ద్రవ్యసమీక్షలోనైనా వడ్డీరేట్లు తగ్గుతాయని అంతా ఎదురుచూస్తు న్నారు'అనిడ్యూషే బ్యాంక్ అనలిస్టులు చెప్పారు. రెండేండ్లపాటు వడ్డీరే ట్లను యథాతథంగానే ఉంచడం చిన్న విషయమేమీ కాదని తాజా నివేదికలో వ్యాఖ్యానించారు. కాబట్టి రెపోరేటు అరశాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గడం అవసరమ న్నారు.
గత ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ 1 శాతం మేర వడ్డీరేట్లను తగ్గించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కాగా, గత నెల డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.22 శాతానికి తగ్గింది. అంతకుముందు నెల నవంబర్‌లో ఇది 5.48 శాతంగా ఉన్నది. ఇక ఈ ఏడాది జనవరి-జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు ఇంకా తగ్గి 4.30 శాతానికి రావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి.
**రూపీ పతనం దెబ్బ:** ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికి రూపాయి క్షీణత ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. సోమవారం దాదాపు రెండేండ్లలో ఎన్నడూలేనంతగా దేశీయ కరెన్సీ పతనమైన విషయం తెలిసిందే. డాలర్‌తో పోల్చితే రూపీమారకం విలువ ఏకంగా ఆ ఒక్క రోజే 66 పైసలు పడిపోయి 86.70 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలో దిగజారుతున్న రూపాయి విలువ.. దిగుమతుల్ని భారం చేసి దేశంలో ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే ప్రమాదం కనిపిస్తున్నది. ఇదే జరిగితే ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకు బ్రేకులు పడ్డట్లేనంటున్నారు. ఇకగత ఏడాది సెప్టెంబ ర్‌తోముగిసిన త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4శాతానికి పరిమి తమైంది. ఇది దాదాపు రెండేండ్లలో కనిష్ఠ స్థాయి.
ఈకోణంలో చూస్తే వృద్ధికి ఊతమిచ్చేందుకు వడ్డీరేట్ల కోతలు తప్పనిస రిగా మారుతున్నా యి. మొత్తానికి ఆర్బీఐ ఫిబ్రవరి ద్రవ్యసమీక్షలో ఎలాంటి నిర్ణయం ఉంటుందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముఖ్యంగా ఆటో, రియల్టీ,బ్యాంకింగ్ రంగాల వృద్ధి వడ్డీరేట్లపైనే ఉండటంతో ఆయా రంగాలనుంచి వడ్డీ తగ్గింపుల డిమాండ్ జోరుగా వినిపిస్తున్నది.
2023 ఫిబ్రవరిలో చివరిసారిగా రెపోరేటును ఆర్బీఐ 6.50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అప్పట్నుంచి ద్రవ్యోల్బణం అదుపు పేరుతో దాన్ని అక్కడే ఉంచింది. దీంతో ఆయా రుణాలపై ఈఎంఐలు రుణగ్రహీతలకు భారంగా పరిణమించాయి. అయితే గత ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ కఠిన వైఖరినివీడనాడటం కొంత కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. ఫలితం గా రాబోయే సమీక్షల్లో వడ్డీరేట్ల సవరణకు వీలు చిక్కింది.

## జిల్లాలో ప్రారంభమైన

# సంక్షేమ పథకాల సర్వే



జయశంకర్: జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక, ప్రతిష్టా త్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతి పరిధిలోని కుందూరుపల్లిలో జరుగుతున్న రైతు భరోసా విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందనితెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా,విచారణా బృందా లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటు న్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలునిర్వహించిఅర్హుల జాబితానుసిద్ధం చేయను న్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కొరకు సమగ్ర కుటుంబ సర్వేలో నమోదు అయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఏఈఓ కళ్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, సర్వేయర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# నూతన బిజెపి గజ్వేల్ పట్టణ కమిటీ నియామకం

## - గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్



**గజ్వేల్ ప్రతినిధి, మే 29,(తెలంగాణ పత్రిక):**భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ నూతన కమిటీని బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ల ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ కమిటీ ని నియమించినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని, నియమనిబంధనలు పాటించాలని, రాబోయే స్థానిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త, ప్రతీ పదాధికారి పనిచేయాలన్నారు. గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా గజ్వేల్ కు చెందిన మైస విజయ్, ప్రజ్ఞాపూర్ కు చెందిన వడ్డేపల్లి ప్రసాద్, గజ్వేల్ కు చెందిన మహిళ నాయకురాలు చిన్నోజి నీరజ, సంగుపల్లి కి చెందిన సంగెం కరుణాకర్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన నాయని సందీప్ కుమార్, ఆర్అండ్ఆర్ కాలనీ పల్లె పహాడ్ చెందిన మాడ్గురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ బిజెపి కార్యదర్శులుగా గజ్వేల్ కు చెందిన కొన్నే రాజశేఖర్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ కు చెందిన తలారి రాజు ముదిరాజ్, గజ్వేల్ కు చెందిన చిక్కుడు ప్రసాద్, క్యాసారం కు చెందిన పంజాల శివకుమార్ గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారిగా ఆర్అండ్ఆర్ కాలనీ వేములఘాట్ కు చెందిన లింగంపల్లి హరికుమార్, బిజెపి గజ్వేల్ పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంటి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, నాగులపల్లి పవన్ కుమార్, ద్దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్, 35 మంది సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.

# గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యమా



రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ కార్యాలానికి వెళ్లడం జరిగింది ఈ ఈ గారు అందుబాటులో లేనందున ఫోన్లో మాట్లాడడం జరిగింది వర్షాకాలం వస్తునందున బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తము రావడం జరుగుతుంది రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున వర్షాకాలము మొదలుకాకముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినది. ఎల్లారెడ్డి ఎంఎల్ఏ మదన్మోహన్ రావు గారు వెంటనే స్పందించి పనులను పూర్తి చేయించాలని లేని యెడల మిమల్ని ప్రజా క్షేత్రం లో నిలదీస్తామని హెచ్చరించడం జరిగినది కామారెడ్డి ఎంఎల్ఏ రమణారెడ్డి గారు కూడా స్పందించాలని కొరటం జరిగినది ఈ రహదారి గుండా బుగ్గ రామలింగేశ్వర మరియు కాలభైరవ స్వామి టెంపుల్ కి వేల మంది భక్తులు వస్తారని వారిని ప్రజలను రైతులను దృష్టిలో పెట్టుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని కోరటం జరిగినది నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి దర్పల్లి తుంపల్లి %శీఅఖుయిఅజూవ్ ఎఅఎజుఖుశ్రీశ్రీఅ% నుండి కూడా ప్రజలు ఈ రహదారి గుండా హైద్రాబాద్ కి వెళ్తారని చెప్పటం జరిగినది డి ఎ ఓ సంతోషి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రామారెడ్డి మండల పార్టీ కార్యదర్శి బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీపీ దశరత్ రెడ్డి, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు నారాయణరెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజా గౌడ్, మాజీ సర్పంచులు గంగారం, రాజనర్సు,ప్రభాకర్ పంతులు, మాజీ ఉపసర్పంచ్ పోతునూ రి ప్రసాద్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, సంతోష్ రెడ్డి, గౌస్,గజ్జల శంకర్,గొర్రె శంకర్,హన్మాండ్లు,యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,రాజేందర్ నాయక్,బాలు నాయక్,సత్య రాజు పాల్గొనడం జరిగింది

# కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి టిపిటిఎఫ్




**దుబ్బాక ప్రతినిధి, మే29(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దుబ్బాక జోన్ కన్వీనర్ అమ్మన నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల వనరుల కేంద్రం ఆవరణలో టిపిటిఎఫ్ పతాకాన్నీ పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ వి. రాజమౌళి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ఒకే గొడుగు కిందికి తీసుకరావాలని, విద్యా సంస్థలు అన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని ధనవంతుల పిల్లలైనా, పేదవారి పిల్లలైన ఒకే పాఠశాలలో చదివే విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమాలకు తల్లి లాంటిదని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, 2023 నుండి రావాల్సిన పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు, చెల్లించాల్సిన 5డి.ఏ లను మంజూరు చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఖాళీలుగా ఉన్న ఎంఈఓ, జిల్లా ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధిరాములు, మధుసూదన్, ప్రదీప్, నూర్ బాబా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియానికి మరమ్మతులు చేయండి..!

## - ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, - బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి



**హుస్నాబాద్ ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)**హుస్నాబాద్ పట్టణంలోని ఇండోర్ మినీ స్టేడియానికి మరమ్మత్తులు చేసి క్రీడలను ప్రోత్సహించాలని హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి అయిలెని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. క్రీడాకారుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పట్టణం లో మినీ స్టేడియం నిర్మాణం చేసి ఆటలకు వినియోగించుకోకుండా దానిని నిర్లక్ష్యం చేస్తున్నారని, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోయువతను, విద్యార్థుల ను, క్రీడలపట్ల ప్రోత్సహించాలని అలాంటి పరిస్థితి స్టేడియం లోపల సౌకర్యాలు లేవని ఆయన ఆరోపించారు. వర్షం వస్తే మొత్తం స్టేడియం బురద మయంగా మారిపోతుందని కిటికీలు, అద్దాలు పగిలిపోయాయని వాటిని వెంటనే ప్రభుత్వం మరమ్మత్తు చేయించి క్రీడాకారులకు అందుబాటులో తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మినీ స్టేడియానికి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కార్యాలయాల ఏర్పాటు కోసం డిఆర్డివో కు వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు



**గజ్వేల్ ప్రతినిధి, మే 29,(తెలంగాణ పత్రిక):**గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, పూర్తి స్థాయి అధికారుల నియామకం కోసం గురువారం డిఆర్డివో జయదేవ్ ఆర్యను బీజేపీ నాయకులు కలిసి, వినతిపత్రం అందజేశారు. బీజేపీ కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఈజిఎస్, సెర్ప్, ఐకెపి, కార్యాలయాల ఏర్పాటు ఎం పివో, ఏపిఎం ల నియామకం కోరుతూ సిద్ధిపేట డిఆర్డివో జయదేవ్ వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్బంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ కుకునూర్ పల్లి మండల కేంద్రం ఏర్పాటు అయ్యి చాలా రోజులు అయ్యిందని, మండల కేంద్రం ఏర్పాటు కాగానే ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాల కుకునూర్పల్లి మండల కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నారు కానీ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు ఏర్పాటు కాకపోవడం వల్ల కుకునూర్ పల్లి మండలం లోని గ్రామాల ప్రజలు అటు కొండపాక, జగదేవపూర్ మండలాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**జగిత్యాల, మే 29 తెలంగాణ పత్రిక.**భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద గౌరవనీయులు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి మరియు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారితో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్లా సత్యనారాయణ,జంబర్తి దివాకర్,కోడిపల్లి గోపాల్ రెడ్డి, ఆముదరాజు, సిరికొండ రాజన్న,సాంబరి కళావతి, దూరిశెట్టి మమత పట్టణ, పిండేరు భానుప్రియ, మండల అధ్యక్షులు మరియు జగిత్యాల జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**వేములవాడ, మే, 29, తెలంగాణ పత్రిక.**వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు. అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శి గా బోనాల శివ, మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మిరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. కుల అభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

# నాలుగవ సిపిఐ మండల మహాసభలో ఏకగ్రీవ ఎన్నిక

## - సిపిఐ మండల కార్యదర్శిగా హనుమంతరావు,సహాయకార్యదర్శిగా రాజేశ్వరరావు లు ఎన్నిక



**కోదాడ : మే 28 (తెలంగాణ పత్రిక )**కోదాడ పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాలుగవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా మండల పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు వీరితోపాటు ఏడుగురు సభ్యుల మండల కార్యవర్గం బత్తినేని హనుమంతరావు, పోతురాజు రాజేశ్వరరావు, బొల్లు ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యానపు హైమావతి ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బడిబాటకై మండల స్థాయి అధికారుల సమావేశం



**దుబ్బాక ప్రతినిధి, మే29(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహణకు ఎంపీడీవో భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి అధికారులతో, టాస్క్ ఫోర్స్ బృందం సమావేశం నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరంకు జూన్ 6వ తేదీ నుండి 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహణకై మండల స్థాయి సమావేశంలో ప్రభుత్వ బడులలో, విద్యార్థుల సంఖ్యను పెంచుటకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి జోగు ప్రభుదాస్, డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్, ఎస్ఐ గంగరాజు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఐకేపి ఏపీఎం కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, స్వర్ణలత, హౌసింగ్ ఏఈ జాహ్నవి, కేసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ



## -వ్యవసాయ అధికారి ప్రజాపతి

**ఎల్లారెడ్డి, మే29(తెలంగాణ పత్రిక):**రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు సదాశివనగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి ఒక ప్రకటన తెలిపారు.గురువారం సదాశివనగర్ మండల రైతు వేదిక కార్యాలయంలో ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు సదాశివ నగర్,అడ్లూర్ ఎల్లారెడ్డి,పద్మాజీవాడి,ఉత్నూర్ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నాయన్నారు.30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4275 ఉండగా,50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా,రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 29 (తెలంగాణ పత్రిక)**వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....వానాకాలం మదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు.డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ, విరేచనాలు,టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు,పరీక్షా కిట్లు,ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ,అన్ని పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమల కుట్టకుండ నీటి నిల్వ ఉంచకుండా తొలగించాలన్నారు.అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్, స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు.కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా,డెంగ్యూ,చికె న్ గున్య,జికా వైరస్,ఫైలేరియా మరియు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా,ఏఎన్ఎమ్, అంగన్వాడీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.తాగునీటి మూలాల పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు,గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిళ్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు, బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి, తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ..అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు.ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు.అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు.ఈ సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాశాఖ, బీసీ/ఎస్సీ/గిరిజన సంక్షేమ శాఖలు, ఐ సి డి ఎస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్మయం తో వాటిని అమలు చేయాలని కోరడం జరిగింది.ప్రతి శాఖ వారి సిబ్బంది, విద్యార్థులు, సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఆర్ డ బ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న భవనం పైనుండి పడి భవన కార్మికుడి మృతి



రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం ,మే 29, (తెలంగాణ పత్రిక)మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మదిన గూడలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మదీనగూడ నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బికెన్ (21) ప్రమాదవశాత్తు భవనం మూడవ అంతస్తు పైనుంచి కింద పడిపోవడం తో .తీవ్రంగా గాయపడిన బికెన్ కు తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటనను తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి కి తరలించిన అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

## మూడు నెలల బియ్యం.. ఒకేసారి

**ఎల్లారెడ్డి, మే29(తెలంగాణ పత్రిక):**వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మూడు నెలలకు సం బంధించిన రేషన్ (ఆహారభద్రతా కార్డులు) బియ్యాన్ని ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేయనుందని సదాశివనగర్ మండల తహసీల్దార్ గంగాసాగర్ అన్నారు.గురువారం మండలంలోని మూడు నెలలకు ఒకేసారి బియ్యం పంపిణీపై అవగాహన కల్పించారు.బియ్యం పంపిణిపై మండలయంత్రాంగం తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు మండల అధికారులను సమాయత్తం చెసి జూన్,జూలై,ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ వరకు పంపిణీ చేసేలా డీలర్లకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,మండల అధికారులు పాల్గొన్నారు.

## తీరనున్న నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కష్టాలు

**- త్వరలోనే ప్రారంభం కానున్న నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులు**

**- భూ సేకరణకు రూ. 23 కోట్లు**

**- ప్రాజెక్టు పూర్తికి మరో రూ. 20 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**- మంత్రి హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తున్న నారాయణపూర్ నిర్వాసితులు**



**గంగాధర మే 29 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కష్టాలు తీరనున్నాయి.త్వరలోనే నారాయణపూర్ రిజర్వాయర్ పనులు ప్రారంభం కానున్నాయి 20 ఏళ్లుగా ఎదురుచూస్తూ విసిగి వేసారిన నారాయణపూర్ నిర్వాసితులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీపి కబురును అందించారు.కరీంనగర్లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి నారాయణపూర్ రిజర్వాయర్ ను గురించి ఎమ్మెల్యే సత్యం వివరించారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ఇప్పటికే ఆలస్యమైందని, ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టు కింద భూసేకరణకు రూ. 23 కోట్లు, ప్రాజెక్టు పూర్తికి మరో రూ.20 కోట్లు కేటాయిస్తామని మంత్రి ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నారాయణపూర్ భూ నిర్వాసితుల కష్టాలను తాను స్వయంగా చూసినట్లు గుర్తు చేశారు. ప్రతిపక్షంలో నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలని పోరాటం చేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపూర్ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన సందర్భంలో నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి చేస్తామని, నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రిజర్వాయర్ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లను నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చి, ఇక్కడి నిర్వాసితుల కష్టాలను ప్రత్యక్షంగా చూపించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రిజర్వాయర్ను పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని ఆనాడు హామీ ఇచ్చాడు. ఈ సందర్భంగా నారాయణపూర్ నిర్వాసితుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**కోదాడ : మే 29( తెలంగాణ పత్రిక )**కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కోదాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం మండల నాలుగో మహాసభలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజా సంఘాలను బలోపేతం చేసినట్లయితే మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని లబ్ధిదారులకే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు ల నిర్మాణాన్ని చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లోను జిల్లా మహాసభలుసూర్యాపేట లోనూ జరుగుతాయని ఈ సభలకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం కోదాడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావు, ఏడుగురిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు ఎస్.కె లతీఫ్ ఏఐ టియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ మాతంగి ప్రసాద్ ,గోసు నగేష్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## వన ప్రేమికుని ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మొక్కను నాటిన చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట మే 29 (తెలంగాణ పత్రిక)**నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మొక్కను నాటిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలయి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు గాజుల. రమేష్ బైరి మురళి పూలుగుల మాధవరెడ్డి . కోయ్యేడి. సంపత్ . రామగోని శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నేడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవం

**- జాతరను విజయవంతం చేయండి-అధ్యక్షులు జి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అవిరేండ్ల వేణు**






**తెలంగాణ పత్రిక మిర్యాలగూడ మే 29:**వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవస్థానం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ వారణాసి ఉదయ భాస్కర్ శర్మ చే అంగరంగ వైభవంగా అమ్మవారి 15వ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించబడును.అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహించబడును.బహుమతుల వివరాలు:మొదటి బహుమతి 35,116/-,2వ బహుమతి 25,116/-, 3వ బహుమతి 20,116/-, 4వ బహుమతి 17,116/-,5వ బహుమతి 15,116/-,6 వ బహుమతి 13,116/-,7 వ బహుమతి 10,116/-,8 వ బహుమతి 8,116/-, 9వ బహుమతి6,116/- ఆసక్తిగల మహిళ కోలాట క్రీడాకారులు నెంబర్ల 9666738900,9912461744లకు సంప్రదించవలెను.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమగు జాతర మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయవలసిందిగా దేవాలయ కమిటీ అధ్యక్షులు జి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అవిరేండ్ల వేణు కోరారు.

## రెండవ రోజు కొనసాగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియ



**గంగాధర తెలంగాణ పత్రిక మే 29 :** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి కొత్తపల్లి హవేలి సీలింగ్ పరిధి లో ఉన్న 175, 197, 198 సర్వే నెంబర్ల లో అక్రమంగా జరిపిన 476 రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియ 2 వ రోజు గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 100 కు పైగా రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడినవి అని మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడతాయని అధికారులు తెలిపారు.

## చెల్లెమ్మ టీ స్టాల్ ఎలా నడుస్తుంది





**తల్లాడ, (తెలంగాణ పత్రిక)మే29**స్థానిక తల్లాడ పట్టణం నందు కల్లూరు రూట్ లో గల ఎమ్మార్వో ఆఫీస్ ముందుగల మహిళా శ్రీ శక్తి డ్వాక్రా రుణాల ద్వారా మంజూరైన దేవహోత్రేయ శ్రీ టీ స్టాల్ ని సందర్శించిన ఎమ్మెల్యే తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సరదాగా టీ తాగిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి రమేష్, తల్లాడ యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు ఉపాధి కల్పించుకోవడం తనకు ఎంతో ఆనందంగాఉందని ఎమ్మెల్యే తెలియజేశారు

## కన్నుల పండుగగా సాగిన బీరన్న నాగవెల్లి కళ్యాణ మహోత్సవం..

**- భక్తులను అలరించిన అగ్నిగుండాలు..**



**వీణవంక ప్రతినిధి,మే 29( తెలంగాణ పత్రిక).**వీణవంక మండల కేంద్రంలో గత వారం రోజులుగా వైభవంగా సాగుతున్న గొల్ల, కురుమ కులస్తుల ఇలవేల్పైన బీరన్న- కామరతి ల కళ్యాణ మహోత్సవ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నాగవల్లి బోనాన్ని గొల్ల, కురుమ కులస్తులు అంగరంగ వైభవంగాగ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా, ఒగ్గు డొల్ల వాయిద్యాలు నడుమ, కళాకారుల నృత్యాలతో సంతోష సంబరాలతో ఆలయానికి చేరుకొగా,బీరన్న ఆలయంలో బీరన్న పూజారులు నాగవల్లి పట్నం వేసి,బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు బీరన్న, కామరతి, అక్క మహంకాళి వేషధారణలో జానపద స్టైల్లో కథ వివరిస్తూ, గొల్ల కురుమ కులస్తుల హృదయాలను కళాకారులు గెలుచుకున్నారు. అనంతరం గొల్ల, కురుమ కులస్తులు స్త్రీ పాత్రధారుని ఎత్తుకొని సంతోషాన్ని వ్యక్తం పరిచారు. సాయంత్రం 6 :30 గంటలకు ఆలయం ముందు అగ్ని గుండాన్ని ఏర్పాటు చేసి, వేషధారణలో ఉన్న కళాకారులు భక్తులు అగ్నిగుండంలో నడిచారు. ఈ సన్నివేశం అష్ట దిక్కులు పిక్కటిల్లెల ఆలయ ప్రాంగణం బీరన్న స్మరణతో దద్దరిల్లింది.ఈ కార్యక్రమాన్ని గొల్ల, కురుమ కులస్తులు, కుల బాంధవులు, భక్తులు కనులారా తొలగించారు.

## కొబ్బరి కాయ- ఆంతర్యం ఏమిటీ?

కామారెడ్డి ,మే 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది) జుట్టులేని కొబ్బరికాయ కొట్ట కూడదని చెబుతారు ఎందు కు,దీని వెనుక ప్రత్యేకమైన కారణం ఏమైనా ఉన్నదాపిలక లేని కొబ్బరికాయ కొడితే దోష మా శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం అర్చనంవంద నం దాస్యం సఖ్యమాత్మ నివేద నంఅనేవి తొమ్మిది విధాలైన భక్తి మార్గాలు. దీంట్లో చివరిది ఆత్మ నివేదనం. అంటే భగ వం తునికి భక్తుడు తనను తాను సమర్పించుకోవ డం.పూజ చేసి న తర్వాత కొబ్బరికాయనుమ న ఆత్మ స్వరూపంగా భావించి, దైవానికి నైవేద్యంగా సమర్పిం చాలి.కొబ్బరికాయ మానవశరీ రానికి ప్రతీక.కాయ పైనుండే పొర.చర్మం.పీచు మాంసం.దృఢంగా ఉండే చిప్ప ఎము కలుఅం దులో ఉండే కొబ్బరి మనిషిలోనిధాతువు.కాయలోని నీళ్లు ప్రాణాధారం. పైనఉ ండే మూడు కన్నులే ఇడ,పింగళ,సుషుమ్న నాడులు. జుట్టు అఖండమైన జ్ఞానానికీ, అహం కారానికీ ప్రతీక.అందుకే మన శరీరాన్నిఆత్మతోనివేదించుకుం టున్న భక్తి భావంతో కొబ్బ రికాయను కొట్టి భగవంతునికి సమర్పించు కోవాలి. ఇందు లోని పరమార్థమిదే.అందుకే పిలక లేని కొబ్బరికాయను దేవునికి కొట్టడం దోషమే అవు తుంది.త్రిపురాసుర సంహారా నికి వెళ్లే ముందు పరమ శివు డు గణపతిని పూజించి, అత ని కోరిక మేరకు తన తేజస్సు కు ప్రతిరూపంగా మూడు కం డ్లు, జుట్టుతో తన శిరస్సులా ఉన్న కొబ్బరికాయను సృష్టించి నివేదనగా వినాయకుడికిసమ ర్పించాడని పురాణగాథ.

## ఉద్యమకారుడు ఆశీర్వాద మృతి



తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ తల్లాడ మే 29: తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోదుగు ఆశీర్వాదం (70) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన మోదుగ ఆశీర్వాదం తెలంగాణ ఉ ద్యమంలో కీలకపాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. మండలంలో మరో కేసీఆర్ గా పేరు ఉంది. నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై కేసీఆర్ తో ఎల్బీనగర్ చౌరస్తాలో ఉద్యమంలో కలిసి పనిచేశారు ఆశీర్వాదం కు భార్య పిల్లలు ఉన్నారు.

# అధికారుల తప్పిదం వల్ల స్థిరాస్తిని కోల్పోయిన అభాగ్యురాలు

## ఆస్తిని కోల్పోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా?

కామారెడ్డి ,మే 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): గ్రామపంచాయతీ సబ్ రిజిస్టర్ కార్యాలయాల అధికారుల తప్పిదాల కారణంగా అసెస్మెంట్ నంబర్ ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసి నా స్థలం కబ్జాక్ గురైఒక అమాయకురాలైన మహిళ స్థిరాస్తి ఆమెకు దక్కకుండా పోయింది కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి చెందిన పన్యాల ఎల్లారెడ్డిని సుమారు 1960 లో వివాహం చేసుకొని కాపురం చేస్తున్న పన్యాల రమాదేవి భర్త చనిపోవడం, పిల్లలు లేక పోవడంతో తను తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. పన్యాల ఎల్లారెడ్డి తమ్ముడైన పన్యాల ప్రతాపరెడ్డి తన అన్నకు సంబంధించిన భూముల విషయంలో తనకు కలిసి వచ్చిన ప్రతి చోట అన్న ఆస్తిని తులము-ఫలము ఇచ్చి సొంతం చేసుకున్నాడు. అలాగే దోమకొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నందు గల చౌరస్తాలో గతంలో కెనరా బ్యాంకు గల బిల్డింగు దాని పక్కన గల స్థలాన్ని కాజేయాలని నెపంతో కొంత డబ్బు అప్పగించి 8-37 గల బిల్డింగ్ లో పన్యాల ఎల్లారెడ్డి సగభాగము తన భార్య పన్యాల రమాదేవి పేరున మరగా పన్యాల ప్రతాపరెడ్డి తన కుమారుని పేరు మీద రిజిస్టర్ చేశాడు. దాని కోసమే గ్రామపంచాయతీలో రమా దేవి పేరు మీద గల 8-37 గల ఆర్ సి సి భవనానికి సంబంధించి (ఓనర్ షిప్) యాజమాన్యం అక్కుపత్రాన్ని పొందారు. దీంతో దోమకొ ండ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో 125.7 చదరపు గజాల విస్తీర్ణం 8-37 గల భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. నాకు తెలియకుండానే దాంతోపాటే ఈ భవనాన్ని ఆనుకొని ఉన్న కాళీ స్థలాన్ని కూడా 8-37 అనే నెంబర్ తోనే నాకు తెలియకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. కానీ దీనికి సంబంధించి యాజమాన్య హక్కు పత్రం గ్రామపంచాయతీ నుండి నేను పొందలేదు. కారణమేంటంటే ఇల్లు మాత్రమే అమ్ముతున్నాము అని చెప్పి ఇల్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించారు. కానీ ఇంటికి సంబంధించిన యాజమాన్య ధ్రువపత్రాన్ని పెట్టి ఖాళీ స్థలము 151 గజాలను రమాదేవి అమ్ముతున్నట్లుగా రవీందర్ రెడ్డి పేరు పై తప్పుడు రిజిస్టర్ చేయించారు అని ఆవేధన చెందారు.

ఇల్లు అమ్మిన కదా అని అమాయకంగా ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకాలు పెట్టిన రమాదేవి తన యాజమాన్యపు హక్కును కోల్పోయినట్టు గ్రహించలేదు.

రానురాను తన స్థలము ఉంది కదా అనుకుంటు స్థలం దగ్గరకు వచ్చిన పృుడు ఈ స్థలం ఎప్పుడో రవీందర్ రెడ్డికి రిజిస్ట్రేషన్ అయింది అని చెప్పడంతో ఏమి చేయాలో తెలియక అయోమయ స్థితిలో పడిపోయినట్లు ఆమె మీడియాకు తెలిపింది. ఇప్పుడు ఆ స్థలం పన్యాల రవీందర్ రెడ్డి పేరుపై సేల్ డిడి గా మారింది. కానీ పన్యాల రమాదేవి ఆ స్థలానికి సంబంధించి నేను అమ్మ లేదు ఆర్ సి సి బిల్డింగ్ మాత్రమే నా వంతు వాటాను అమ్మానని గగ్గోలు పెడుతున్న ఏ అధికారి స్పందించడం లేదు. ఈమధ్య పన్యాల రవీందర్ రెడ్డి తండ్రి పన్యాల ప్రతాపరెడ్డి ఈ స్థలం పై గృహ నిర్మాణ అనుమతి కోసం గ్రామపంచాయతీని ఆశ్రయించగా గ్రామపంచాయతీ వారు అనుమతించారు.

కానీ ఈ అనుమతిపై పక్క స్థలంగా ఉన్న తీగల తిరుమల్ గౌడ్ ఫిర్యాదు చేయగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. అవేంటంటే పన్యాల రమాదేవి ఇల్లు మాత్రమే అమ్మిందని దాని పక్కన ఉన్న స్థలం అమ్మలేనని తను ఆధారాలు బయట పెట్టాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరకస్తు చేస్తూ పంచాయతీ సెక్రెటరీని కోరినట్లు చెబుతోంది. ఖాళీ స్థలంపై నేను ఎలాంటి ధ్రువీకరణ పత్రం గ్రామపంచాయతీలో తీసుకోలేదని ఆర్ సి సి భవనానికి సంబంధించి మాత్రమే గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవపత్రం తీసుకున్నానని ఆర్ సిసి బిల్డింగ్ మాత్రమే పన్యాల రవీందర్ రెడ్డికి అమ్మానని ఎంత మొత్తుకున్నా ఎవరూ వినిపించుకో వడం లేదు.

సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామపంచాయతీ ఇచ్చిన సమాచారం మేరకు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కోర్టులో కేసు వేయమని ఉచిత సలహా ఇచ్చారు. కానీ డాక్యుమెంట్ పరిశీలించడాని కి ఏ అధికారి సుముఖత చూపడం లేదు. అంటే ఆర్థికంగా సామాజికం గా బలహీనంగా ఉంటే అధికారులు కనీసం దస్తావేజులు కూడా పరిశీలించే సమయాన్ని ఇవ్వరని బాదేసింది. బడా బాబుల కే డాక్యుమెంట్స్ ఎలా ఉన్నా పనులు చేస్తున్నారని అధికారుల తీరుపై అసహ్యం వేస్తుంది. ఎదుటి వారు బలంగా ఉండడంతో అభాగ్యురాలైన తన స్థలం విషయంలో ఎవరు పట్టించుకోవట్లేదని మీడియా ముందు గోస వెళ్లబోసుకుంది రమాదేవి. ఈ స్థల నిర్మాణ అనుమతి పై తీగల తిరుమల గౌడ్ తన స్థలం విషయంలో అప్పటికే ఫిర్యాదు చేస్తూ ఉ ండగా ఈ విషయం బయటకు రావడంతో రమాదేవి రంగంలోకి దిగి ఈ విషయమై కేసు నమోదు చేసి నా స్థలాన్ని నాకు ఇప్పించాలని, గ్రామ పంచాయతీ సెక్రెటరీకి, పోలీసు వారికి ఫిర్యాదు చేశానని ఆమె మీడియా ముఖంగా తెలిపింది. దస్తావేజు నంబర్ 1895/2014 ఈ రిజిస్ట్రేషన్ విషయంలో సబ్ రిజిస్టార్ ఓనర్ షిప్ సర్టిఫికెట్ ను క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే, డాక్యుమెంటు లో షెడ్యూల్ ప్రాపర్టీ పరిశీలించినట్లయితే ఈ రిజిస్టర్ దస్తావేజు రూపు దాల్చుకునేది కాదు. అధికారుల నిర్లక్ష్యానికి తను బలైతున్నానని, లక్షల రూపాయల ఆస్తిని కోల్పోవడానికి ప్రధానంగా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆమె కన్నీరు మున్నీరై ఆవేదనతో తెలియజేశారు.

డబ్బులకు కక్కుర్తి పడి అమాయకుల ను అభాగ్యులుగా, నిరాశ్రయు లుగా మార్చే ఈ అధికారుల తీరు పై ఇన్నత అధికారులు చర్యలు తెసుకోవాలని, తమకు న్యాయం జరగాలని కోరుతున్నానని తెలిపారు. దస్తావేజు నంబర్ 1818/2014 గల దానితో 125.7 చదరపు గజాల విస్తీర్ణం 8-37 గల భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు.

గ్రామ పంచాయితీలో 1749 అసెస్మెంట్ నెంబర్ కేటాయించారు. మరి దస్తావేజు నంబర్ 1895/2014 ఈరిజిస్ట్రేషన్ చేసిన ఆ స్థలానికి ఏ నెంబర్ కేటాయించారు. గ్రామంలో అందరి నోట ఈ రిజిస్ట్రేషన్ పై స్థలం గురించి చర్చించుకుంటున్నారు అధికారులు వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పై విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేసి గ్రామపంచాయతీ రావలసిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు
## ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామ మహిళలు

**హుజురాబాద్ మే 29 (తెలంగాణ పత్రిక):** తెలంగాణరాష్ట్రప్రభుత్వం విడుదలచేసినఇందిరమ్మఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా సమీప బంధువులకు జాబితాలో పేరును చేర్చి నిజమైన లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతోజమ్మికుంట మండలంలోని మడిపల్లి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మఇండ్లు తయారు చేసే కమిటీ ఇస్తానుసారంగా తయారు చేయించారని వాపోయారు అట్టి అనేక అవకతవకలు జరిగాయి అంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పంపిణీకి సిద్ధంగా ఉన్న ఉచిత పాఠ్యపుస్తకాలు
### -మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,29 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఉ చిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మొగుళ్ళపల్లి మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రంలో ఉన్న 37 ప్రభుత్వ పాఠశాలలకు శుక్రవారం నుండి ప్రధానోపాధ్యాయులు వారికి సూచించిన తేదీలలో తీసుకెళ్లాలని కోరారు. ఉన్నత పాఠశాలలకు శుక్రవారం,ప్రాథమికోన్నత పాఠశాలలకు శనివారం మరియు ప్రాథమిక పాఠశాలలకు జూన్ 3 మంగళవారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు యు డి ఐ ఎస్ ఈ ం పోర్టల్ లో నమోదు చేసిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా 6, 960 పుస్తకాలు రావడం జరిగిందన్నారు. ఇంకా ప్రాథమిక స్థాయి 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్ రావాల్సి ఉందన్నారు. మరియు 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇదివరకే సంబంధిత పాఠశాలలకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు జూన్ 6 నుండి జరిగే బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్మ్స్ గ్రామ స్థాయిలో సూచించిన తేదీలలో సమావేశం ఏర్పాటు చేసి, స్థానిక నాయకుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయాలని సమస్త ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి కుమారస్వామి తెలిపారు.

## రైతులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
### ఎంసిపిఐ(యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారి( ఏవో ) ఎండి. అబ్దుల్ మాలిక్ కు, రైతులకు సరఫరా చేస్తున్న జీలుగు విత్తనాల ధరలను తగ్గించాలని, రైతులకు సంబంధించిన విషయాలపై పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ( యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.. గత రెండు మూడు రోజులుగా గూడూరు మండల కేంద్రంలో, రైతులకు సబ్సిడీ మీద జిలుగ విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇట్టి జీలుగా విత్తనాలు గత సంవత్సరం 30 కేజీల బస్తా 1150 రూపాయలకు కొనుగోలు చేసిన రైతులు, అదే జీలుగు విత్తనాలు నేడు 2137రూపాయలకు విక్రయిస్తున్నారని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలకు కేవలం 60 నుండి వంద రూపాయలు క్వింటాలకు పెంచుతూ, అదే రైతు పండించిన పంటలకు విత్తనాల రూపంలో ప్రభుత్వము వ్యాపారులు వేలాది రూపాయలు ధరలు పెంచి, రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని, రైతుల దగ్గర అధిక ధరలు పెంచి డబ్బులను దండుకుంటున్నారని, ప్రభుత్వం ఒకపక్క రైతును రాజు చేస్తామని, రైతు రాజ్యం అని ప్రగల్భాలు పలుకుతూ, మరొక పక్క రైతు నడ్డి విరిచే విధానం సరైనది కాదని ఆరోపించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం, వారు అధికారంలో ఉన్న రాష్ట్ర పాలిత ప్రాంతంలో పండించిన పంటలకు మాత్రం అధిక ధరలను పెంచుతున్నారని, వేరే పార్టీలు పాలిస్తున్న పాలిత రాష్ట్రంలో పండించిన పంటలపై చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. అలాగే ఈ క్రింది డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. రైతులకు 1. కల్తీ లేని విత్తనాలు అందించాలి. 2. ఏజెన్సీ మండలం లో గిరిజనేతరులు కు భూములు ఉండి, పట్టాలు లేక సబ్సిడీ పరికరాలు, విత్తనాలు అందలేని పరిస్థితి ఉందని, భూములు కలిగిన ప్రతి గిరిజన ఇతర రైతులకు అవకాశం కల్పించాలి. 3. నకిలీ ఎరువు, పురుగుమందులను అరికట్టాలి. 4. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, పంటలపై వచ్చే చీడపీడలపై అవగాహన కల్పించి, అధిక దిగుబడులు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు పార్టీ గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి, నాయకులు కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న జలవిహార్‌లో టీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం
### – తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం మే29 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం టీ జె ఎఫ్ పోస్టర్ ను టియుడబ్ల్యూజే (హెచ్-143) కమిటీ ఆవిష్కరించింది.ఈనెల 31వ తేదీన హైదరాబాద్ జలవిహార్ లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ద్వారా కార్యక్రమం నిర్వహించుకుంటామని,కార్యక్రమా నికి జర్నలిస్టులు అందరూ భారీ ఎత్తున హాజరుకావాలని,ఇబ్రహీంపట్నం జర్నలిస్ట్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు చెరుకూరి మహేందర్,చెరుకూరి రాజు మాట్లాడుతూ గత 25 సంవత్స రాల క్రితం టీజేఎఫ్( తెలంగాణ జర్నలిస్టు ఫోరం) గా ఏర్పడి,తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర తెలియజేస్తూ రెండు దఫాలుగా గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన ఏకైక జర్నలిస్టు యూనియన్ టీజేఎఫ్, తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం టి యు డబ్ల్యు జే(హెచ్-143) గా ఏర్పాటు అయింది.తెలంగాణ రాష్ట్రం సాధించిన టీజేఎఫ్,25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర,జిల్లా కార్యవర్గం ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిసమీపంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈనెల 31వ తేదీన హైదరా బాదులో జరగనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం సభను యూనియన్ జర్నలిస్టు సోదరులందరూ భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని



కోరారు.తెలంగాణ ఉద్యమం కోసమే కాదు,తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం,25 సంవత్సరాల పాటు జర్నలిస్టుల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం కృషి అభినం దనీయమని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు పి వెంకటేష్,పి క్రాంతి,సురమోని బాబు,చీమలకృష్ణ యాదవ్,ఆర్ సంతోష్,నరేందర్,మొ లుగు శ్రీనివాస్,యాదగిరి,బసవపురం దశరథ,మహేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ గోశాలలో గోవుల సంక్షేమంపై చర్యలు

వేములవాడ, మే, 29, తెలంగాణ పత్రిక: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి గోవులకు,కోడెలకు భక్తులు ఇచ్చిన వరి గడ్డిని ఆలయ అధికారులు,సిబ్బంది,సేవా సమితి సభ్యులు చేస్తున్న పనిని ఈవో వినోద్ పర్యవేక్షించి.తడిచిన వరిగడ్డిని ఆరబెట్టి సంరక్షించే ప్రయత్నం చేస్తున్నారు.అధిక మొత్తంలో వరిగడ్డి భారీ వర్షంతో తడిచిపోయింది. దీంతో గ్రాసాన్ని ఆరబెట్టి టార్పిన్ కవర్లతో కప్పి సంరక్షించే పనిలో నిమగ్నమయ్యారు.తిప్పాపురం గోశాలను సందర్శించి,గోశాలలో ఉ న్న వరి గడ్డి కట్టాలను పరిశీలించారు. గోశాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఈ అకాల వర్షాలతో కొంతమేరకు ఇబ్బంది విషయం వాస్తవమేనని, ప్రతిరోజు వేములవాడ రాజన్న ఆలయం సంబంధించిన రెండు గోశాలలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ.పచ్చిగడ్డి వేస్తూ వాటిని సంరక్షిస్తున్నారని ఈవో వినోద్ అన్నారు. గోశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత మరిన్ని సౌకర్యాలు కోడెలకు,గోవులకు అందుబాటులోకి వస్తాయన్నారు. గోశాలలో ఇబ్బందులు వర్షాభావం నేపథ్యంలో నీటిని తొలగించి బురద సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.అధిక సంఖ్యలో వలు సేవానమితి నమితి నభ్యులు,ఆలయ అధికారులు,సిబ్బందితో కలిసి ఈవో వినోద్ సైతం శ్రమదానం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. వెంట ఆలయ ఈఈ రాజేష్ ,ఏఈ



రామకృష్ణారావు ,గోశాల పర్యవేక్షకులు విజయ్, మరియు కూరగాయల శ్రీనివాస్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## భవిత కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక, నల్లగొండ మే 29: భవిత కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాలలో కల్పించాల్సిన మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూము, ఇతర అన్ని సౌకర్యాలు భవిత కేంద్రంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎంఈఓ తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి వహించి పూర్తిచేయాలని అన్నారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ వెంకన్న, ఆర్ఐ విజయ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# తొలిబడి అమ్మ వడి.. మలి బడి అంగన్వాడి బడి..

## ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం..

**అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్..**
**త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు..**
**చిన్న, చిరు ఉద్యోగస్తుల కష్టాలు కన్నీళ్లు తుడవటమే ప్రభుత్వ లక్ష్యం..**
**మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు 4000 రూపాయలు అందజేత..**
**చదువు ద్వారానే ఆడపిల్లల అభివృద్ధి సాధ్యం ...**
**ఇందిరమ్మ అమృతం ప్రారంభోత్సవ సభలో మంత్రి ధన సరి సీతక్క**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్, 29 మే( తెలంగాణ పత్రిక): తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ గారు రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు.

ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు మరియు పౌష్టికాహార లోపం తలెత్తుతుందన్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కిలు ఉంటాయని రోజుకు ఒక చిక్కి తిండటం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైం లో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి మరియు శక్తిని పెంపొంచే విధంగా ఈ చెక్కిలు ఉంటాయని మంత్రి తెలిపారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు.

అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో



పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారుచేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు అందించడానికి ఆమోదం తెలుపుతూ నిన్న సాయంత్రం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. చిన్న చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు మరియు రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న మరియు ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు 4 వేల రూపాయలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన 74 లక్షల 64 వేల రూపాయల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రెండు లక్షల రూపాయలు ఆమోదానికి కృషిచేసిన మంత్రి సీతక్కను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు అంగన్వాడీ టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, జిల్లా అధికారులు, అంగన్వాడి టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు బోనస్ - రైతులకు వరం

### - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 29 సన్నా లకు బోనస్ రైతులకు వరం అని ,గత ప్రభుత్వ కాలంలో సన్నలకూ బోనస్ ఏమాత్రం ఇవ్వలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మాత్రం సన్నలకు బోనస్ రూపంలో 1.72 కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు భారీ ఊరట కలిగించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రబి సీజన్ వడ్ల కొనుగోళ్ల వివరాలు గత మూడు సంవత్సరాలలో జరిగిన సేకరణలు మరియు చెల్లింపుల వివరాలు ఈ విధంగా వివరించారు:

2022–23: ధాన్యం సేకరణ: 78,824.660 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: 129 కోట్లు లబ్ధిదారులు: 12,913 మంది రైతులు
సన్నలకు బోనస్: జీరో
2023–24: ధాన్యం సేకరణ: 1,00,542.720 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: ?126 కోట్లు
లబ్ధిదారులు: 14,776 మంది రైతులు సన్నలకు బోనస్: జీరో
2024–25: ధాన్యం సేకరణ: 1,21,472.080 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: ?237 కోట్లు లబ్ధిదారులు: 19,166 మంది రైతులు
సన్నలకు అదనంగా బోనస్: ?1.72 కోట్లు


ఈ సంవత్సరం జిల్లాలో గత సంవత్సరాలతో పోలిస్తే అత్యధికంగా ధాన్యం సేకరించడమే కాకుండా, రైతులకు అధిక మొత్తంలో చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు.

ముఖ్యంగా సన్నలకు బోనస్ చెల్లించడం జిల్లా చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేస్తూ, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తుది చెల్లింపుల వేగవంతత, మెట్రిక్ టన్నుల ప్రామాణిక సేకరణ వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం దృఢంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు..

## సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి మే29 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారంజరిగిన విలేకరుల సమావేశంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500ఇళ్లు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హులైనప్రతి ఒక్కరికి నిరంతరంఇళ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, డబుల్ బెడ్‌రూమ్ఇళ్ల పేరుతోపేదల జీవితాలతో ఆడుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలోనాలుగు లక్షల 50వేల ఇళ్లు మంజూరు చేసి పేదలకు అందజేస్తున్నా మని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. చిన్న పొరపాటు కూడా జరగడానికి వీల్లేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు..



# బస్వాపూర్ గ్రామంలో బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

వెల్దుర్తి,మే29,(తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోబొడ్రాయి,గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.గురువారం నుండి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జూన్ మూడవ తేదీ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. మొదటి రోజు గణపతి పూజ, పుణ్యా వచనం, మంటప ఆరాధన,అగ్ని ప్రతిష్ట,హెూమం, దేవతామూర్తుల ఊరేగింపు, సాయంత్రం జిల్లా దివాసం, ప్రదోషకాల పూజ,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం మండప ఆరాధన, దేవత మూల మంత్రం ఆహ్వానం, విగ్రహాలకు విశేష పూజలు అభిషేకం, ధాన్య ,ఫల, పుష్ప ప్రదోషకాల పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపడతామని ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు



# నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుల పనిచేయాలి - ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి ,మే 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చుడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిరుపేదల సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా ప్రభుత్వం ఆలోచనలు ఉన్నాయని ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు గురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం లక్ష్యంతో ముందుకు వెళుతుందని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు ఎన్నికలకు మందు చెప్పినా ప్రతి మాట హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నాయకులు, కార్యకర్తలు పార్టీ సంక్షేమ పార్టీ గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని ఆయన సూచించారు పార్టీ కోసం కష్టపడితే పదవులు వాటంతాడవే వారిస్తాయని ఇది కాంగ్రెస్ లో నే జరుగుతుందని ఆయన అన్నారు పార్టీని నమ్ముకున్న వారికి ఎన్నడు అన్యాయం జరగదని ఆయన హామీ ఇచ్చారు నాయకులు అభివృద్ధిలో పోటీ పడాలని వర్గాలను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని ఆయన ఇతవు పలికారు జిల్లాలోని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ తీసుకున్న నిర్ణయాల కట్టుబడి సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా అందరూ ప్రభుత్వంతో సహకరించాలని ఆయన కోరారు జరగబోవు స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు ఫామ్ హౌస్ కు పంపించిన ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లోను గుండుచున్నానే ఇచ్చారని ఆయన అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలలోను అభ్యర్థులను పెట్టలేని పరిస్థితికి టిఆర్ఎస్ పార్టీ చేరిందని ఆయన అన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందరికీ అందే విధంగా అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జిల్లా ఇన్చార్జ్ అబ్జర్వేర్ లు. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూఅభివృద్ధి చేయడంలో పోటీపడాలే తప్ప అడ్డుకోవడంలో కాదు కామారెడ్డి అభివృద్ధికి ముందుండి కలిసి రావాలి తప్ప అడ్డుకోవడానికిముందు కాదు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిందిప్రజలు మనల్ని నాయకులుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చుడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు.ఈరోజు బీజేపీ రాష్టానికి చేసిందేమీ లేదు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదుపెహల్ గావ్ లో ఉగ్రవాదులు దాడిచేసి అమాయకులను పొట్టన పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఎలాంటి చర్యతీసుకున్నకేంద్రానికి అండగా ఉంటామని మా అధిష్ఠానం మద్దతు తెలిపిందని అన్నారుడొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేసాడని కాల్పులు విరమించి వెనక్కి తగ్గిమాసైనికుల ఆత్మ స్థైర్యని దెబ్బ తీశారు

1971 అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పరాయి దేశాలు మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దనిఎవరికి తలొగ్గకుండా యుద్ధం చేసి95వేల పాక్ సైనికులను బందీ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఇందిరా గాంధీ ది అన్నారుఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలిచిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలిమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూప్రపంచ దేశాల ముందు భారత్ పరువు తీసిన మోడీ అమెరికా ఆదేశించిందని మన ఆడబిడ్డల సింధూరాన్నీ తుడిచిన వారినీ ఆపరేషన్ సింధూర్ తో బుద్ధిచెప్పకుండా మధ్యలో నిలిపేశాడు ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలియంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలిచిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాముకార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాంఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాంఅందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలిఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలికార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం,భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము.కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది.ఒక్కొక నియోజకవర్గానికి 10 వేల ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారుమన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయిజై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళు తున్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలిపార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి.కావున మనలో మనం కలిసి ఉండాలిపాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది.ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాంక్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరి సాగులో తెలంగాణ నంబర్ వన్..

:కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 29:గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం సుందిళ్ల అన్నారం మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. భూభారతి వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపి లను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యం తీసుకొని వస్తామని అన్నారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు ఓ %ఽ% పి క్రింద పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇందుకు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు. 28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే , 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. నీరు అందుబాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. యాసంగి సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు. దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్ధవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు. సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. యాసంగి పంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లులో ప్రతిపాదనలు ఆమోదిస్తుందని అన్నారు. ఈ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను చర్చిస్తామని తెలిపారు. నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు, 1800 మంది లష్కర్లను నియమించామని అన్నారు. సాగునీటిపారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం,, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు. రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని , జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం



**అత్యంత పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు. -ఎప్పటికప్పుడు రైతులకు డబ్బుల చెల్లింపులు.. అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం.. అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవు.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సర్వతముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి..... వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా పకడ్బందీగా వ్యవహరించాలి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలి సమస్యల పరిష్కారానికి సూచనలు సలహాలు.. హాజరైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్**

చేసుకోవాలన్నారు. ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. భారతదేశంలో మొదటి సారిగా రాష్ట్రంలోనే 84% జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన పథకమని సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా వల్ల రేషన్ అక్రమాలు గణనీయంగా తగ్గిపోతాయని, ప్రజలకు 100% ఆహార భద్రత లభిస్తుందని అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం అమలు కావడంలేదని మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు అంశంలో జ్యుడీషియల్ కమిషన్ కు నాయకులు సహకరించాలని మంత్రి కోరారు.

జ్యుడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని అన్నారు. మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం క్రింద 51 కోట్లు విడుదల చేశామని అన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతుల నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. భూ భారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం, విస్తరణ, బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు.

## కరీంనగర్- జమ్మికుంట హైవే పై ఇసుక లారీల జాతర..

### కోర్కల్ - చల్లూరు వరకు నిలిచిన ఇసుక లారీలు.. భయాందోళనలో మండల ప్రజలు..

వీణవంక ప్రతినిధి,మే 29( తెలంగాణ పత్రిక) వీణవంక మండలంలో గురువారం ఉదయం కోర్కల్ నుండి చల్లూరు గ్రామాల మధ్య కరీంనగర్ హైవేపై ఇసుక లారీలు నిలిచి ఉండడంతో ఇసుక లారీల జాతరను తలపిస్తుంది.కోర్కల్, మల్లారెడ్డిపల్లి గ్రామాలలో మానేరు తీరాన ప్రభుత్వ ఇసుక రీచ్ లో ఏర్పాటు చేయగా, 200 పైగా లారీలు, కోర్కల్ ఇసుక క్వారీ చెందిన లారీలు కిష్టంపేట నుండి శ్రీరాముల పేట వరకు, మల్లారెడ్డిపల్లి ఇసుక క్వారీ లారీలు ఇలాబాద్ నుండి చల్లూరు గ్రామం వరకు కరీంనగర్ హైవే నిలిచి ఉండడంతో, రోడ్డుపై వెళ్లే వాహనదారులు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. లారీలు నిలిచి ఉండడంతో రోడ్డు మార్గం వెంట ఆర్టీసీ బస్ వెళ్లడానికి ఇబ్బంది నెలకొంది. లారీ డ్రైవర్ల అత్యుత్సాహం కారణంగా కొన్నిచోట్ల వాహనాలు ఆగడం జరుగుతుందని వాహనదారులు,ప్రయాణికులు వాపోతున్నారు. లారీ డ్రైవర్లు మాట్లాడుతూ... ఇసుక క్వారీలకు గత మూడు రోజులకు రావడం జరిగింది. మూడు రోజులు గడుస్తున్నా క్వారీ యజమానులు త్వరితగతిన లోడ్ చేయడం లేదని, దుర్భరమైన
పరిస్థితులు నెలకొన్నాయని, రెండు క్వారీలకే 300 పైగా లారీలు రావడం వల్లే ఇంత ఆలస్యం అవుతుందని లారీ డ్రైవర్లు వాపోతున్నారు. కోర్కల్ - చల్లూరు గ్రామాల మధ్య రాత్రి సమయంలో ప్రయాణిం



చాలంటే , ప్రమాదం అంచున ప్రయాణించినట్లేనని, ప్రయాణం భయానకంగా మారిందని, ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, ఇసుక లారీలను నియంత్రిస్తూ,వాహనదారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకొని ఇసుక రవాణా చేయాల్సిందిగా మండల వాసులు కోరుతున్నారు.

## ప్రార్థించే పేదల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవి:ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29 ప్రార్థించే పేదల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవి:ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.అనంతరం రాజశేఖర్ ని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సాయిబాబా ను సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆర్మ్మార్ మున్సిపాలిటీ పేర్కిట్ శ్రీరామ కాలనిలోని గంగా హాస్పిటల్ వద్ద శ్రీ నటరాజ నృత్య నికేతన్ కార్యాలయంలో ఆర్మూర్ బాధ్యులు బాశెట్టి మృణాళిని,మధు ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ ప్రోగ్రామ్ లో పాల్గొని రాజశేఖర్ మాట్లాడుతూ.. మన నిత్యజీవితంలో ఎన్నో గుళ్ళ,గోపురాలు దర్శించుకుంటాం,రోజు మన దేవుళ్ళను పూజిస్తుంటాం కానీ,ఎదుటి వారికి కనీసం మాట సహాయమో చేతల సాయం లేకుండా మనం ఎన్ని దేవుళ్ళకు రోజు మొక్కినా వృధానే అవుతుంది.అందుకే ప్రార్థించే పేదల కన్నా సాయం చేసే చేతులు మిన్నా అని,గొప్ప గొప్ప మహానుభావులు అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చి ఎందరో అనాథలకు,నిరుపేదలకు,ఆపన్నులకు,యాచకులకు,గరీభులకు,పిచ్చివాళ్ళు కు,రోడ్డుపై వదిలివేసిన వారికి ఇందూరు స్వచంధ సంస్థ ముందుకు వచ్చి వారికి రోజు అన్నం పెట్టి ఆదుకుంటున్నారు.ఇది చాలా కష్టమైన అద్భుతమైన కార్యక్రమం,నేను ఎంత కీర్తించినా తక్కువే,ఎందుకంటే రోజూ అన్నదానం చేయడం అంటే అదొక యజ్ఞం లాంటిది,ఆది కాకుండా



అనాథలకు,పిచ్చివాళ్ళకు ఆరోగ్య సమస్యలు వచ్చినా దవాఖానకు తీసుకువెళ్ళి చూపించడం,బట్టలు లేకుండా తిరిగే వారికి కొత్త బట్టలు ఇవ్వడమే కాకుండా,శుభ్రముగా గడ్డాలు,తల వెంట్రుకలు తీయడం చేస్తున్నారు.ఒక వేల ఎవరైనా అనాథలు రోడ్డు పై చనిపోయితె వారి స్వంత కొడుకుగా దహన సమసమస్కర%శీ% చేయడం మీ గొప్ప మనస్సుకు నా నమస్కారం ఇప్పటికీ 120 మందికి అనాథలకు దహన సంస్కారాలు చేయడం,అందులో హిందువులే కాకుండా క్రిస్టియన్లు,ముస్లిం లకు చేయడం,హిందువులకు సంబంధించి వారి స్వంత కుమారులుగా కర్మ కాండ పిండప్రదానం కాశి కి వెళ్ళి చేయడం మహా అద్భుతం, ఈ రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కు తన వంతుగా రాజశేఖర్ ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో అర్గుల్ సురేష్,రాం ప్రసాద్,కొండి రామచందర్,నడక్ ప్రమోద్,శ్రీరావ్ సత్యనారాయణ,ఇస్తాకొద్దీన్,దాసరి గోపి పాల్గొన్నారు.

## అభయహస్తం ఫౌండేషన్ ప్రతినిధి మధుకర్ కు ఘన సన్మానం... బోధన్ భవాని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



కోటగిరి తెలంగాణ పత్రిక మే 29. ఉమ్మడి కోటగిరి మండలంలో 2024-2025 సంవత్సరంలో మండలంలోని 16 గ్రామాలలో ఒకే సంవత్సరంలో 18 ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 2600 మంది పేద ప్రజలకు సంజీవని హాస్పిటల్ యాజమాన్యం ద్వారా డాక్టర్.ఇంతియాజ్ బేగం సహకారంతో పేద ప్రజలకు వైద్య పరీక్షలు, నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేసిన అభయహస్తం ఫౌండేషన్ ప్రతినిధి బర్ల మధుకర్ సేవలను గుర్తించి బోధన్ భవాని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బర్ల మధుకర్ కు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా లయన్స్ మాజీ




గవర్నర్ లక్ష్మి బసవేశ్వర రావు మాట్లాడుతూ...... గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారి అనారోగ్య సమస్యలు తెలుసుకొని సేవాలందించడం ఎంతో సంతోషకారమని గుర్తు చేస్తూ భవాని లయన్స్ క్లబ్ ప్రతినిధులు బర్ల మధుకర్ ను అభినందించారు.కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఫౌండర్, మాజి జిల్లా గవర్నర్.బసవేశ్వర రావు,మాజి జిల్లా గవర్నర్ లయన్ పి.లక్ష్మీ రిజియన్ చైర్మన్ లయన్ శ్రీధర్ మాజీ రిజియన్ చైర్మన్ లైయన్ శ్రీనివాస్ గౌడ్,అశోక్ ,కొయ్యడ శ్రీనివాస్,క్లబ్ అధ్యక్షులు రవీందర్ బాబు,సాయిబాబా గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

## రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,






ఖమ్మం/సత్తుపల్లి మే29 (తెలంగాణ పత్రిక) కలెక్టర్ కార్యాలయం లో ప్యాడీ,ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్,భూ భారతి పై అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి, మరియు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ లు ప్రభుత్వ ఉన్నత అధికారులు. ప్యాడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతు సోదరులు నుండి కొనుగోలు చేసిన ధాన్యం గురించి మరియు మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్ ల సమస్యలు గురించి ఈ సమావేశం లో చర్చించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తడిచిన ధాన్యంను పూర్తి గా ఆరబెట్టినా ధాన్యం ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు తెలియజేసారు,వర్షా కాల పంట సమీపిస్తున్న సందర్భంగా అధికారులు రైతులకు విత్తనాలు ఇతర సహాయం కొరకు జాగ్రత్త గా ఉండాలి అని రాష్ట్ర మంత్రులు తెలియజేసారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియ గురించి ఈ సమావేశం లో చర్చించారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, వారి ఎంపిక గురించి ఈ సమావేశం లో చర్చించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 2 వ తారీకు నుండి ప్రవేశపెట్టనున్న భూ భారతి గురించి అధికారులతో చర్చించటం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లను నిర్మించుకోవాలి

## రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి , మే 29 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ లో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్వంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ. లకే వంట గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం, రుణ మాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రతీ నెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూ ప్రభుత్వంపేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే కార్యక్రమంలో భాగంగామహిళలకు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దె చెల్లిస్తున్నారని, పెట్రోల్ బంక్ లను, సోలార్ పవర్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి 8 వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో పిల్లలు పక్కదారి పట్టకుండా భద్రంగా చూసుకోవాలని, గంజాయివంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూడాలని మహిళలకు తెలిపారు. బాన్సువాడ శాసన సభ్యులు , ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించామని, ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకో వాలని తెలిపారు. బీర్కూర్ మండలంలో 370, నసురుల్లాబాద్ మండలంలో 374 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకొని దశల వారీగా 5 లక్షలు పొందాలని తెలిపారు. నిరుపేద మహిళలకు ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ ముడిసరుకు మండల ధరల నియంత్రణ కమిటీలను వేయడం జరిగిందని, ఇసుక ఉచితంగా పొందవచ్చని కాని రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారుడు చెల్లించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రావడంతో పేద కుటుంబంలో సంతోషం వ్యక్తం

## ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మే29: గత పది సంవత్సరాల నుండి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోకొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ పథకం కింద తమకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సంతోషంగా ఉందని చండూరు మండలం ఉడతలపల్లికి చెందిన కుక్కల బొజ్జమ్మ ,ఓంకార్ లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో చెప్పారు. జిల్లా కలెక్టర్ గురువారం చండూరు మండలం, ఉడతల పల్లి గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుక్కల బొజ్జమ్మ,ఓంకార్లతో ముఖాముఖి మాట్లాడారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల ఎలా ఉందని? బేస్ మెంట్ బిల్లులు వచ్చాయా అని ప్రశ్నించగా ?తమకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషమని,ఇప్పటివరకు ఎలాంటి ఇల్లు లేకుండాఉన్నామని, ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, అంతేకాక బేస్మెంట్ బిల్లు కూడా వచ్చిందని తెలిపారు. ఇందుకు వారురాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఉడతలపల్లి గ్రామానికి65 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు11 బేస్మెంట్లు పూర్తయ్యాయి. అంతేకాకఇద్దరికీ బేస్మెంట్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కూడాపూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పీడిరాజ్ కుమార్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

# ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ మద్దతు తెలిపిన కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 29: ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్లో విజయం సాధించడం తో ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏం ఆర్ ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్, యూనియన్ జనరల్ సెక్రెటరీమల్లేశంలనుఏఐటీయూసీ నేతలు సన్మానించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్నికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు .కార్మికులకు అన్యాయం చేసే కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ఏఐటిసి ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటీయూసీలు కలిసి పనిచేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రెటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్, ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ మద్దతు తెలిపిన కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ విజయం సాధించడం తో ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు అన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏం ఆర్ ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేశంలనుఏఐటీయూసీ నేతలు సన్మానించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్నికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు .కార్మికులకు అన్యాయం చేసే కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు.

ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్ ఏఐటిసి ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటీయూసీ లు కలిసి పనిచేస్తాయన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రెటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్ ఎంఆర్ఎఫ్ నాయకులు నారాయణ, ముజీబ్, రాచయ్య స్వామి, ఆణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## ధాన్యం బస్తాల దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మే 29: జిల్లా కేంద్రానికి సమీపంలో గల అర్సపల్లి, ఖానాపూర్, సారంగాపూర్ ప్రాంతాలలోని రైస్ మిల్లులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అర్సపల్లిలోని రుద్రా రైస్ మిల్లును, ఖానాపూర్ లోని ఎల్.జీ ఆగ్రో ఇండస్ట్రీస్, వీరభద్ర రైస్ మిల్లు, సారంగాపూర్ లోని అనూ ఫుడ్స్ రైస్ మిల్లులను సందర్శించారు. ఆయా మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. ముందస్తుగానే రుతు పవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29: ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాలలో భాగంగా నేడు 8వ రోజు కార్యక్రమం లో భాగంగా హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ సఆధ్వర్యంలో లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణ పై వాని దుష్ప్రభావం గురించి ప్రయాణికుల కు అవగాహనా నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సాధార్భంగా డివిజనల్ వైద్యాధికారి దీప మాట్లాడుతూ ప్లాస్టిక్ బాగ్స్ వినియోగం పర్యావరణం పై ఎక్కువ దుష్ప్రభ్భావం చూపుతుంది అని ప్లాస్టిక్ బాగ్స్ భూమిలో కలసిపోవుటకు సుమారు 10 నుండి 500 సంవత్సరాల కాలంపడుతుందని, ప్లాస్టిక్ బాగ్స్ చిన్న చిన్న ముక్కలుగా చేసి పడ వేసిన కూడా జీవోదో కరణ చెందని స్వభావం వల్ల అది భూమిలో కలవదని అందువలన పర్యావరణ నికి ముప్పు ఎక్కువగా ఉంటుందని అదే విధంగా ప్లాస్టిక్ బాగ్స్ లో వినియోగించిన ఆహార పాదార్థా లనూ చెత్తకుండి లలో వేయుట వలన మూగ జీవాలు తిని అనారోగ్య పాలు అవుతున్నాయని కావున ప్లాస్టిక్ బాగ్స్ వినియోగం స్వచ్ఛందంగా ప్రతిఒక్కరు జ్యూట్ లేదా గుడ్డ సంచిలని వినియోగించాలని ప్రయాణికులను అభ్యర్థించారు. హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్ ఈ సందర్భంగా ప్రయాణికులకు గుడ్డ తో చేసిన చేతి సంచులను అవగాహనా నిమిత్తం పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ ఇంజనీర్ సత్యానారాయణ,రైల్వే రక్షక దళ ఉప ఇన్స్పెక్టర్ హరిబాబు, సిబంది, హౌస్ కీపింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడపిల్ల వివాహానికి పూస్తే,మట్టెలు అందజేత

## 108 మంది కి పుస్తే,మట్టెలు అందజేస్తామన్న అయిత బాలచంద్రం లలిత దంపతులు



కామారెడ్డి,మే 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు మద్దికుంట గ్రామానికి చెందిన తోట బిక్షపతి చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టే లను శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఒకరని అన్నారు,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం వారికి ఉన్న సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు 30 మందికి పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,శ్రావణి, స్వరూప లు పాల్గొనడం జరిగింది.

# ముంపు బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం



తుర్కపల్లి, మే 29 (తెలంగాణ పత్రిక) భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చోక్లా తండాలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కి సంబంధించిన జాబితా పై గ్రామ సభను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో కుటుంబానికి భార్యాభర్త కలిపి ఒక్క ప్యాకేజీ చొప్పున, 18 ఏళ్లు నిండిన అమ్మాయికి ఒక ప్యాకేజీ, 18 సంవత్సరాలు నిండిన అబ్బాయికి ఒక ప్యాకేజీని ఇవ్వనున్నట్లు ఒక్క ప్యాకేజీకి ?7 లక్షల 61 వేల రూపాయలతో పాటు ఒక ప్లాటును ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఇట్టి ప్లాట్లను యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామ శివారులోని లప్ప నాయక్ తండ సమీపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు .ముంపు బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, భూములకు, ఇండ్లకు, బోర్లకు, చెట్లకు అన్ని రకాలుగా గుర్తించి నష్టపరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ దేశ్యనాయక్, ఇరిగేషన్ డి ఈ అభిషేక్, మాజీ సర్పంచ్ సరితా రామోజీ నాయక్, నాయకులు రాజారాం నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# మురుగుకలువలు నోచుకోని దళిత వాడలు

## ఎన్నికల ముందు హామీలు ఐపోగానే ఊసే ఉండదు.. వర్షాకాలం విషపురుగులు.దోమలతో అనారోగ్యాలు..

చిగురుమామిడి,మే29 (తెలంగాణ పత్రిక):మండలం నవాబుపేట్ గ్రామంలోని దళిత వాడలు గత ముప్పై ఏండ్లుగా సరిగ్గా మురుగు కలువలు లేక జనాలు నానా అవస్థలు పడుతూ నిత్యం అనారోగ్యాలకు గురి అవుతున్నారు.నవాబ్ పేట గ్రామ పదవ వార్డు కాలనీ లో గత ముప్పై ఏళ్ల నుంచి మురికి కాలువ లేక ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు,ముఖ్యంగా,ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక,అది ప్రధాన రోడ్లపై చేరి,నిలిచి ఉంటు వర్షం నీరు కూడా కాలువల ద్వారా పారదు,ఫలితంగా రోడ్లపై నీరు నిలిచి ఉండటం,దుర్వాసన దోమలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా కాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపైనే నిలిచి ఉంటుంది,ఇది ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుంది.దుర్వాసన వస్తుంది,ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ముందస్తు వర్షాలతో కాలనీ లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి,మలేరియా ఇతర దోమ ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.నీరు నిలిచిపోవడం వల్ల రోడ్లు దెబ్బతింటాయి,కాలనీలో మురికి కాలువ లేకపోవటం వల్ల పదవ వార్డు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి.



# మాట తప్పని నైజాం మడమ తిప్పని పాదం హరిశన్న చింతా ప్రభాకర్



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 29
సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో మాజీ మంత్రి హరీష్ రావు పాటల సీడీ ఆవిష్కరణ... వచ్చే నెల 03 తేదీన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా కోహీర్ %ూాజూ% చైర్మన్ స్రవంతీ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పాటల సీడీని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు... హరీష్ రావు ,ప్రజలకు ఎల్లవేళలా ఎందుబాటులో ఉంటూ, ప్రజా గుండెలో నిలిచే నాయకుడు హరీష్ రావు పిలిస్తే పలికే నాయకుడు హరీష్ రావు ... హరీష్ రావు గారు అంటే కొండంత అండ.. హరీష్ రావు పాటల సీడీ ఆవిష్కరణ లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తాం ... పాటల సీడీ ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డి అభినందలు ... చింత ప్రభాకర్ కామెంట్స్... మాట తప్పని నైజాం మడమ తిప్పని వ్యక్తం హరీష్ రావు ... ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా తనదైన ముద్ర వేసుకుంటారు ... హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే శక్తి వంచన లేకుండా ... అప్పటి గవర్నర్ చేత కాళేశ్వర్ రావు అనే పేరు సంపాదించిన ఘనత హరీష్ రావు కి దక్కుతుంది ... నాయకులకు గాని, ప్రజలకు గాని ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్న అంటూ భరోసా కల్పించి గుండెకు హత్తుకునే నాయకుడు హరీష్ రావు కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ %చీ+ూా% అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ %జజజ% చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, %ఇజజదీ% వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్ , చింత గోపాల్ , మందుల వరలక్ష్మి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు , మాజీ కౌన్సిలర్లు ,జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ ,వెంకటేశం , సంజీవ రెడ్డి నర్సింలు, తదితరులు ఉన్నారు ...

# ఎల్లమ్మ తల్లి ఆలయంలో సామూహిక చండీహోమం

## ఈనెల 30న ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట... కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..

చిగురుమామిడి,మే29(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గురువారం ఉదయం నుండి అర్చకులు శ్రీ రామక శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 80మంది జంటలతో సామూహిక చండీ హోమము కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. సాయంత్రం దేవత మూర్తులకు పలు రకాల ప్రత్యేక పూజలను శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. ఈనెల 30న శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్ లు తెలిపారు. జూన్ 1న పోచమ్మ బోనాలు,జూన్2నజోగు తిరుగుట,3న ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వారం రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని భక్తులను గౌడ సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్,బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్, పైడిపల్లి రాములు, కొమ్మరేలక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న,తోడేటి శ్రీనివాస్, మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అమ్మమ్మ ఇంటికి వచ్చి.. అనంత లోకాలకు

కామారెడ్డి, మే 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) సెలవుల్లో అమ్మమ్మ వాళ్ల ఇంటికి వచ్చిన బాలుడు నీటి గుంటలో పడి మృత్యువాత పడ్డాడు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన సందీప్– శ్రీలత రెండో కుమారుడు యశ్వంత్ (4) రెండు రోజుల క్రితం అమ్మమ్మతో కలిసి వాళ్ళ గ్రామమైన కొత్తపల్లికి వచ్చారు. అయితే బుధవారం ఆడుకుంటూ వెళ్లిన యశ్వంత్ ఇంటివద్ద ఉన్న నీటి కుంటలో పడ్డాడు. స్థానికులు గమనించేసరికే యశ్వంత్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన కొత్తపల్లికి చేరుకుని విగతజీవిగా ఉన్న కొడుకుని చూసి కన్నీరుమున్నీంయ్యారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యుత్ ప్రమాదానికి గురైన ఏటిగడ్డ సంఘం గ్రామానికి చెందిన,ఆరవ తరగతి బాలుడు రసూల్



సదాశివపేట, మే 29, (తెలంగాణ పత్రిక) బుధవారం నాడు ఉదయం సుమారు 9:30 గంటలకు దూదేకుల రసూల్ తండ్రి దూదేకుల రఫీ, ఏటిగడ్డ సంఘం గ్రామం, సదాశివపేట మండలం సంగారెడ్డి జిల్లాకు చెందిన రసూల్ తోటి సోదరీ ,సోదరులతో కలిసి మేడ పైన ఆడుకుంటూ ,మేడ పైనుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగల కు చేయి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై విలవిలలాడుతున్న రసూల్ ను చూసిన తన అక్క హుస్సేన్ బి హుటాహుటిన డ్రిప్ ప్లాస్టిక్ పైపుతో విద్యుత్తు తీగను తొలగించింది, వెనువెంటనే సదాశివపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు, అక్కడినుండి వెల్నెస్ ఆసుపత్రి సంగారెడ్డిలో చికిత్స జరుగుతున్నది. ఆ చికిత్సలో భాగంగా నేడు రసూల్ యొక్క కుడి చేయిని తీసివేయడం జరిగినది, మా ఇంటి పైనుండి తీగలు వేలాడుతున్నాయని, అవి ప్రమాదకరంగా ఉన్నాయని, గతంలో విద్యుత్ అధికారులు తీగల తొలగింపు కోసం బాధితుడి తండ్రి రఫీ దగ్గర నుంచి 40,000 లంచం డిమాండ్ చేసిన విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వాటిని పక్కకు తొలగించి,
ఇక ముందు జరిగే పరిణామాలను అరికట్టి,
ముందు జాగ్రత్తగా చూసుకునే వాళ్ళమవుతామని గ్రామస్తులు కోరుతున్నారు, నిరుపేద కూలి కుటుంబం కు చెందిన రసూల్ వారి తల్లిదండ్రులు దాతల సహాయం కోరుచున్నారు,దాతలు సహకరించి వారికి సహాయం చేయాల్సిందిగా ప్రార్థిస్తున్నారు.



# ఎంపీ అర్వింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నుండే నవోదయ తరగతులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 29: నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, నేటి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులు ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత మరియు తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు. నిజామాబాద్ జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 1063 లో మరియు తాత్కాలిక వసతి కొరకు నాగారం శివారులోని ప్రభుత్వ డైట్ కళాశాల ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కలిగోట శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత మరియు తాత్కాలిక భవనాల్లో రోడ్లు, నీరు విద్యుత్ మరియు టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు.
ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ నిజాంసాగర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యాసంస్థ మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడంతో పాటు , తాత్కాలిక భవన మరమ్మత్తుల కొరకు తన యొక్క ఎంపీ నిధుల ద్వారా 20 లక్షలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు

# జీవితానికి భద్రత...టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్

## – రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.1.90 కోట్ల క్లెయిమ్

గజ్వేల్ ప్రతినిధి, మే 29 (తెలంగాణ పత్రిక): ఇటీవలే అంకం గారి సాయికుమార్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో అతని కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. సాయి కుమార్ గౌడ్ గత జనవరి 17, 2025న టాటా ఏఐఏ అడ్వైజర్ అయినటువంటి గజ్వేల్ కు చెందిన షేర్పల్లి ఆంజనేయులు ద్వారా వార్షిక ప్రీమియంగా 1,25,127 రూపాయలు చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. మార్చి 9, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.
ఆయన నామినీగా ఉన్న అంకంగారి ప్రసన్న ఏప్రిల్ 8న క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19, 2025న క్లెయిమ్ మొత్తం రూ. 1.90 కోట్లు వారి ఖాతాలోకి జమ చేసారు. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి 90 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి అంకం గారి ప్రసన్న అకౌంట్లో జమ చేయడం జరిగింది.




## కామారెడ్డి జిల్లాలో డీజీపీ పర్యటన



కామారెడ్డి, మే 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి రాష్ట్ర డీజీపీ జితేందర్ గురువారం కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించారు. జిల్లా పర్యటనకు డీజీపీకి ఎస్పీ రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో డీజీపీ మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పలు విషయాలపై చర్చించారు. వివిధ కేసుల విషయాలు, భద్రత అంశాలపై అధికారులతో సమీక్షిస్తున్నారు. డీజీపీ వెంట మల్టీ జోన్%–%1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. అంతకు ముందు నిజామాబాద్ సీపీ సాయిచైతన్య డీజీపీని మర్యాదపూర్వకంగా కలిశారు.

## తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో యోగా కార్యక్రమం



పొతంగల్ తెలంగాణ పత్రిక మే 29. పోతంగల్ మండల కేంద్రంలోని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో యోగ పై ఇన్స్ట్రక్టర్లు సతీష్ జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా యోగా ట్రైనర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ.... అంతర్జాతీయ యోగ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా పోతంగల్ మండల కేంద్ర తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో యోగ ఆసనాలు వాటి యొక్క ఉపయోగాలు నిత్యం యోగా చేయడం వల్ల కలిగే లాభాలు, యోగ జీవితంలో ఒక నిత్య అవసరం వివరించారు. యోగకు సమయం కేటాయించి ఆరోగ్యం కాపాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు. యోగ ప్రాణాయామాలు వాటి యొక్క ఉపయోగాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్స్ట్రక్టర్స్ డి.సతీష్ గౌడ్, జ్యోతి, ఆశ వర్కర్లు రమణి, శాంత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రోట్ వేటర్ లో పడి బాలుడు మృతి




దుబ్బాక ప్రతినిధి, మే29 (తెలంగాణ పత్రిక): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి జారిపడి బాలుడు మృతి చెందిన ఘటన గురువారం ఉదయం అల్వాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామ నివాసి అయిన బీడ కనకయ్య గ్రామ శివారులో కౌలుకు తీసుకున్న భూమినీ రోటవేటర్ తో, దున్నడానికి తన బంధువుల ట్రాక్టర్ తీసుకొని వెళ్తుండగా తన రెండవ కుమారుడు అయిన నికాస్ వయసు 5 సం. తాను ట్రాక్టర్ పై వస్తానని మారం చేయడంతో తల్లి అతనిని ట్రాక్టర్ పై కూర్చోబెట్టింది. కనకయ్య ట్రాక్టర్ తో భూమిని దున్నుతుండగా తండ్రి అజాగ్రత్తగా నడపడం వల్ల తన కొడుకు ట్రాక్టర్ పై నుండి జారి రోటవేటర్ కిందపడి ఇరుక్కుపోయి రక్త గాయాలతో, అక్కడికక్కడే మరణించాడనీ మృతుని తల్లి బీడ లావణ్య ఫిర్యాదు మేరకు మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

# ఫోటోగ్రాఫర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి, మే 29( తెలంగాణ పత్రిక) ఫోటోగ్రాఫర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడు ధ్యాన బోయిన రమేష్ అన్నారు .గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మేడిపల్లిలో చౌటుప్పల్ ,సంస్థాన్ నారాయణపూర్ మండలాలకు సంబంధించిన ఫోటోగ్రాఫర్లపై మద్యం సేవించి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షురాలు ఏశాల శారద, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల రమేష్,జిల్లా కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కసరబోయిన నాగరాజు, కళ్యాణ్ కొండల్,చందర్,దానబోయిన నర్సింహ,సిదెంకి మహేష్,రాగుల వెంకటేష్,సైదులు, వీరు నాయక్ తరితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జెడ్పి సీఈవో గౌతంరెడ్డి

మల్లాపూర్ మే 29 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులపై మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు పంచాయతీ రాజ్ మరియు వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి రాబోయే వర్షాకాలంలో రాబోయే వ్యాధుల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది అలాగే నీటి నిలువలను గుర్తించి వాటిలో దోమల ఉత్పత్తి జరగకుండా చూడాలని ప్రతిరోజు ఇంటింటి సర్వే చేయాలని గౌతమ్ రెడ్డి జెడ్పీ సీఈవో వివరించారు

# హుజూర్నగర్ కౌడిన్య ఫంక్షన్ హాల్ లో మాజీ కౌన్సిలర్ స్వర్గ్య యరగని గురువయ్య గౌడ్ సంతాప సభ

సూర్యాపేట జిల్లా బ్యూరో మే 29 (తెలంగాణ పత్రిక ): హుజూర్నగర్ కౌడిన్య ఫంక్షన్ హాల్ లో మాజీ కౌన్సిలర్ స్వర్గ్య యరగని గురువయ్య గౌడ్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతున్న రాష్ట్ర %×చీఖజ% ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువయ్య గారు సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేసే తన వార్డు పరిధిలోనే కాకుండా పట్టణ ప్రజల్లో కూడా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిని అలాంటి వ్యక్తి మన నుంచి దూరం కావడం బాధాకర విషయమని వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేసినారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి మేళ్లచెరువు ముక్కంటి వల్లపు దాస్ కృష్ణ గౌడ్ కుకడపు మహేష్ గౌడ్ వల్లపు దాస్ మహేష్ కందుల వెంకన్న గుండు సామెల్ కోళ్ల పూడి యోహాన్ వీరారెడ్డి కొత్తూరు క్రాంతి కుమార్ చిన్నం శ్రీనివాస్ బంటు సైదులు శ్రీనివాస్ రెడ్డి ఉర్దండు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

